129/12

టాకీ టెక్నిక్

చ ల న చి త్ర ని ర్మా ణ క ళ

వెల 8 అణాలు

1939

మచిలీపట్టణము

ప్రభాత్ ప్రెస్ వారిచే

ముద్రింపబడి

ప్రకటింపబడినది.

సర్వస్వామ్యములు

ప్రభాత్ ప్రెస్ వారివి

1 27/12

విజ్ఞప్తి

"ఈ పుస్తకాన్ని యెందుకు వ్రాయవలసివచ్చింది?" అనే ప్రశ్నకు
ందు సమాధానం చెప్తాను. ఈ పుస్తకాన్ని నాలుగు ఆశయాలతో
్రశాను.

1. చిత్రనిర్మాణ విజ్ఞానాన్ని తెలుగువాడికి అందచేయటానికి.
ద్వారా వాణ్ణి బెంగాలీవాడి బానిసత్వంలోనుంచి తొలగించటానికి.

2. చిత్రనిర్మాణ కార్యక్రమంలో వుండే సాధక బాధకాలన్నీ
్రహించి, నటకులు దర్శకులలో తటపటాయింపు లేకుండా, చేయీ చేయీ
ిపి పనిజేసి, తెలుగువాళ్ళ టాకీపరిశ్రమను విజయవంతం జేయాలని.

3. తెలుగు ప్రేక్షకలోకం చిత్రనిర్మాణవిజ్ఞానాన్ని పొంది, చిత్రా
చూచి ఆనందించటానికి, విమర్శించటానికి, మంచి అభిరుచి కలిగించు
ంటారనీ.

4 పెద్ద చిదంబర రహస్యంగా దీన్ని వుంచి యువకోత్సాహంతో
ిద్య నర్థించుతూ, ప్రతి డైరెక్టరును బ్రతిమిలాడి లేదనిపించుకుంటూ,
ుత్సాహపడుతూవున్న తెలుగు యువకుల సంతృప్తికొరకూ.

క ఎల్లావ్రాశాను ? అనేప్రశ్న రెండవది.—

దానికి జవాబు ఆమూలాగ్రం పుస్తకం జాగ్రతగా చదవటమే. పారి
ాషిక పదాలనుసంస్కృతంలోకిదింపిచంపుకుతినలేదు. వ్యవహారంలోవున్న
ంగ్లీషుముక్కల్ని అల్లాగే తెలుగులోవ్రాసి బాగా అర్థమయ్యేటట్టు విమ
్శగా వాటినిగురించి తెలుపుతూవ్రాశాను. అందువలన పుస్తకం అర్థం
కాదనే బాధలేదు.

పసిపిల్లబాలాదికీ తెలియాలని వ్యావహారిక భాషలో వ్రాశాను.

ఈ టెక్నిక్ పుస్తకాన్ని నిర్మాణం చెయ్యటానికి నావడిన
్రమను గ్రహించటానికి చదువరులకే వదిలేస్తున్నాను. పని పూర్తిఅయినది
అసలు ఇప్పుడు కష్టమనే అనిపించటంలేదు.

తె. సూరి.

విషయసూచిక

—: మొదటిభాగము :—

		పేజీ
1.	కథావస్తువు : కథాఘటన	1
2.	సినేరియో	9
3.	నటకుల స్వీకరణ	18
4.	షూటింగు	25

—: రెండవభాగము : —

5.	ఎడిటింగు	41
6.	ఫొటోగ్రఫీ	55
7.	సౌండురికార్డింగు	72
8.	ఆర్టుడైరెక్టరు : సెట్టింగులు	84
9.	ఫిలిం తమాషాలు	93
10.	నటన	106

అనుబంధము : నమూనా సినేరియో

వెంకటేశ ప్రాగల్భ్యం

ట్రిక్ టెక్నిక్

కథావస్తువు : కథాఘటన

(*Subject : Treatment.*)

కథావస్తువు :

మనం ఒక ఫిలిం తయారు చెయ్యాలనుకుంటాం. ఎల్లాంటి ఫిలిం తయారు చెయ్యాలి ? అని ముందుగా ఆలోచించుకుంటాం.

1. పురాణ చిత్రమా ?
2. చరిత్రాత్మక చిత్రమా ?
3. నేటి పరిస్థితులను తెలిపే ఒక సాంఘిక చిత్రమా ?
4. ప్రపంచంలో ఇటీవల జరిగిన ఒక విషయాన్ని తెలిపే వార్తాచిత్రమా ? (News Reels).
5. ప్రజలలో ఏ విషయాన్నైనా ప్రచారానికి తెచ్చే ప్రచార చిత్రమా ? (Propagandistic Picture.)

ఇంకా ఇవి కాకపోతే మరేది? ఈవిషయాన్ని ముందుగా తేల్చుకోవాలి. అప్పుడుగాని దానికి తగినయేర్పాట్లు చేసుకోలేం. కథావస్తువేదితీసుకున్నా, దానిలో కొంత నూతనత్వం, వ్యక్తిత్వం ఉండకపోతే, ఆచిత్రం నిరుపయోగం. ఇప్పటి మన తెలుగు ప్రొడ్యూసర్లు, అన్నీ ఒకటే రకంగా పురాణచిత్రాల్ని వ్యక్తిత్వం, లేకుండా తయారుచేసినా, డబ్బువస్తోందని బుజాలు ఎగురవేస్తున్నారు, మహా ఘనకార్యం చేసినట్టుగా.

"ఏదో తెలుగులో మాట్లాడే ఫిలిం" అని ప్రజలు చూస్తున్నారు. కాని, వాటిని చూచి ఇవతలికి వచ్చి తిట్టుకొని, ప్రేక్షకుడు ఉండడము లేదు. ముందు ముందు ప్రొడ్యూసర్లు గమనించుతారు—ప్రతి ఫిలిముకూ స్క్రిప్టు ఎంత అవసరమో. అప్పుడే ప్రజలకు సుఖం మిస్తున్నాయి తెలుగు చిత్రాలు

వస్తువు అయోమయంగా ఉండరాదు. ప్రతివిషయమూ విపులంగా తెలిసేటట్టుగా వుండాలి. ప్రజలు అర్థం చేసుకోటం లేదని వాళ్ళని నిందించటంలో అర్థంలేదు. కళ అంటే అయోమయత్వం కాదు. కథ ప్రేక్షకుల మనస్సులమీద మైనంమీద ముద్రలా బాగా హత్తుకునేటట్టుగా వుండాలి.

సరే ఏదైనా ఒక కథాచిత్రాన్ని తయారు చెయ్యాలనుకున్నా మనుకోండి. ఏ కథ తియ్యాలి అనే ప్రశ్న వస్తుంది. పురాణ ప్రసిద్ధమైన ఏదైనా పురాణగాథ ఎత్తుకోవచ్చు. ప్రజాబాహుళ్యంలో ప్రచారంలో వున్న ఏదైనా సాంఘిక కథను ఎత్తుకోవచ్చు. అలాంటప్పుడు ఆ రచయిత దగ్గిర ముందుగా కాపీరైటు పుచ్చుకోవాలి, లేకపోతే చాలా ఇబ్బందులు వస్తాయి. తరువాత చూద్దాంలే అనుకోడం తప్పు. దానివల్ల ప్రొడ్యూసర్లకు చాలా నష్టం వస్తుంది ఒకొక్కప్పుడు.

అసలు ఈ రెండు పద్ధతులూ అంత మంచివికావు—మనకు కావలసిన కథను ఫిలిం టెక్నిక్ బాగా తెలిసి, దానిలో వుండే కష్టసుఖాలూ, మంచిచెడ్డలూ తెలిసి కథారచనలో నిపుణుడైన కథకుడిచేత మనం తీయబోయే కథకు అనుగుణ్యంగా వుండేటట్టు కథను వ్రాయించడం శ్రేష్ఠమైన పద్ధతి. లేకపోతే చాలా అవకతవకలు అసందర్భాలూ, వస్తాయి. ఈ విషయాన్ని బొత్తుగా గమనించడంలేదు మన తెలుగు ప్రొడ్యూసర్లు.

కథ వ్రాసేముందు, మనం తీయబోయే ఫిలిం ఎన్నిరీల్సు తీయదలుచుకున్నామో కొంచెం మనసులోపెట్టుకు వ్రాయాలి. ఇలా చేస్తే కథా శిల్పంమీద అది శ్రద్ధగా పనిచేస్తుంది, నిజమే. అయినా షుమారుగానైనా చూపులోపెట్టుకొని వుండాలి. లేకపోతే ఆర్థికమైన చిక్కులు ఆ చిత్రానికి రావటానికి అవకాశం వుంటుంది.

షూటింగు మొదలుపెట్టేపూర్వమే ఫిలింలో మనం ప్రదర్శించాలిసిన సర్వవిషయాల్ని గురించీ విచారించుకోవలసివుంటుంది. నీవు తీయబోయే ఫిలిం యావత్తూ నీమనస్సులో వుండాలి. విపులంగా నీకాగితాల మీద కనుపించాలి. 'ఫ్లోరు'మీదకువెళ్ళి నుంచుని ఏమిచేద్దామూ? అనిఆలోచించటం మొదలుపెట్టామా ఇక ఆ ఫిలిం చూడక్కర లేకుండా పోతుంది.

ఫిలిం చెడిపోవడానికి రెండు ముఖ్యమైన కారణాలు—(1) ముందుగా సర్వమూ ఆలోచించుకుని వ్రాసుకుని వుండకపోవటము. (2) ఎడిటింగులో దానికి కావలసినంత కాలమునూ, ఆలోచననూ వినియోగపర్చక పోవటము.

ఫిలిం ఉత్పత్తికి మూడు మెట్లున్నాయి. [1] సినేరియో (2) షూటింగు (3) ఎడిటింగు. వీటిలో షూటింగు అంత ప్రధానమైన విషయం కాదంటాను. ఫిలింకు సగం జీవం సినేరియో జాగ్రత్తగా తయారు చేయటంలో వస్తుంది. మిగతా సగంలో రెండువంతులు ఎడిటింగులో వస్తుంది. ఆమిగిలిందికాస్తా షూటింగుమీద ఆధారపడి వుంటుంది. అంటే షూటింగును నిర్లక్ష్యం చేయమనికాదు నేననడం. తక్కినవి రెండూ ఇంతకంటే చాలా ప్రధానమైన విషయాలూ, వీటిని మనవాళ్ళునిర్లక్ష్యంగా

చూస్తున్నారంటాను. ఫీల్డుమీద నటకులు ఎంతో బాగా నటించారు అనుకున్న భాగాలు ఫిలింలో చూస్తే చాలా అసహజంగా వుంటాయి, ఒకొక్కప్పుడు.

కథావస్తువును ఏరుకునే విషయంలో మీ అభిరుచిమీదా, స్వ[illegible] మీదా, ఇంతకన్నా నేను దండయాత్రి చేయదల్చుకోవటంలేదు.

కథారచనలో మంచి కుదింపు (Tempo) వుండాలి.

కథాఘటన (Treatment) :

సరే కథ ఏదో ఎత్తుకున్నాం. ఇప్పుడిక చేయవలసినదేమిటి? కథారచయిత, డైరెక్టరు, సినేరియో వ్రాసేవాడు ముగ్గురూ కలిసి కూర్చుని కథాఘటన (Treatment)ను తయారుచెయ్యాలి.

ఈ కథాఘటనకు మూడు సంస్కారాలు జరగాలి:- (1) సీన్ విభజనా సంస్కారం [Division into sequences] (2) [illegible] సంస్కారం (Fluidity get-up) (3) సమాలోచనా సంస్కారం (Script-conference get-up) — అంటే మొదటిదాంట్లో [illegible]కెలు తయారవుతాయి, రెండోదాంట్లో రక్తమాంసాలూ, [illegible] వస్తాయి. మూడోసంస్కారంలో అలంకారాలు [illegible].

పది రీలుల ఫిలిం తీయాలంటే ఈమూడుసంస్కారాలూ పొందిన మనగ్రంథం షుమారు ఒక 120 పేజీలన్నా అవుతుంది

కథాఘటనంటే ఫిలిం పరిభాష (Film Technic)లో [illegible] సాధారణ భాషలో ఫిలిమంతా చూపటమన్నమాట. సినేరియో [illegible] లోగా ఫిలిం పరిభాషనువాడం.

అంకవిభజనా సంస్కారం (Division into Sequences) :

అంకాలంటే నాటకంలో వుండే అంకాలనుకోకండి. వీటిని మన నాటకాలలో వుండే రంగాలకు సరిపోల్చవచ్చునేమో, కొంచెం ఇంచుమించు. పారిభాషికంగా దీన్ని 'అంకం' అంటున్నాం. ఒక్కొక్క 'షాట్' ను ఒక్కొక్క రంగం అంటాం. 'షాట్' అంటే ఏమిటనేది తరువాత తెలుసుకుందాం.

ఇవి అధ్యాయాలనుకోకూడదు. ఇలాంటి అంకాలు ఎన్నో సంపుటి చేస్తేనేగాని ఒక అధ్యాయం కాదు. ఒక అధ్యాయాన్ని ఒకరీలుగా ఎంచుకోటం తేలిక పద్ధతి. ఒకొక రీలుకు రెండధ్యాయాలుకూడా ఉండవచ్చు.

మన కథావస్తువు యావత్తూ అంకాలలో ద్యోతమానమయ్యేటట్లు చెయ్యాలి మొదట. అంటే అంకాలక్రింద విభజించుకుని కథ వ్రాసుకు రావాలి, సామాన్యభాషలో. సాధారణంగా ఒకఅంకం ప్రారంభమయ్యేటప్పుడు మసక మసకగా కనుపించుతూ క్రమేణా దాని రూపాన్ని పొంది ద్యోతమానం అవుతుంది. ఇలా కనుపించటాన్ని 'ఫేడ్ ఇన్' (Fade-in) అంటారు. ఇలాగే అంకం చివర ద్యోతమానంగావున్న చిత్రం మసకమసకవేసి కనుపించకుండా పోతుంది, దీన్ని 'ఫేడ్ ఔట్' (Fade-out) అంటారు. సాధారణంగా కథాభాగంలో ఒక పరిచ్ఛిన్న కాలంలో జరిగిన కథను తెలియపరుస్తుంది ఒక్కొక్క అంకం. అంటే కాల పరిమాణం (Unity of time) దీనికి కొలతబద్ద అనవచ్చు.

ఒక 10 రీళ్ళకథను ఎన్ని అంకాలుగా విభజించవచ్చు? ఇదమిత్థం అని యీవిషయాన్ని నిర్ణయించటానికి వీల్లేదు. కాని యీ సంఖ్య ఎంత తక్కువగా వుంటే అంత మంచిది. షుమారు ఒక నలభై ఉండవచ్చు.

అంతకంటే ఎక్కువగా వుంటే కథ కప్పదాట్లుగా వుంటుంది. తక్కువ రీలులు వున్న చిత్రాన్ని తయారుచేస్తే ఎక్కువ అంకాలను చెయ్యవలసి వస్తుంది.

రష్యను ఫిలిములలో కళానేతలు ఒక్కొక్కరీలు ఒక్కొక్క అంకంగా తయారుచేస్తున్నారు. అంటే నాటకం మోస్తరుగా తయారవుతుంది. ఇది చాలా కష్టమైన పని. మనకు వున్న కళానైపుణ్యం చాలదు, అల్లాంటి ప్రయత్నానికి. దీనివల్ల కళాప్రకటనకు చాలా ఆటంకాలు వస్తాయి. ఈ పద్ధతి అంత మంచిదికాదేమో?

ఇల్లాంటి విభజనతో మన కథాఘటన (Treatment)కు ఎముకలు ఏర్పడతాయి.

సారళ్యతా సంస్కారం (Fluidity get-up) :

ఇలా తయారైన ఈ కథాఘటనను ముందు పెట్టుకుని కూర్చుంటారు—కథికుడు, సినేరియో వ్రాసేవారు, డైరెక్టరు. మళ్ళా చదువుతారు, మొదట్నుంచి చివరవరకూ. ఇందులో కొన్ని అంకాలు చప్పచప్పగా నిర్జీవంగావుంటాయి. వాటిని వీలుంటే కత్తిరించివేయడమో—అంటే కత్తెరతోగాదు—వీలులేకపోతే మళ్ళా జీవం వచ్చేటట్టు వ్రాయడమో చేస్తారు. ఒక్కొక్కచోట కొన్ని అంకాలు చిన్నచిన్నవి ఏర్పడి, చీకిరి బాకిరిగా వుండి, సారళ్యతను చంపి, కథను అయోమయంగా వుండేటట్టు చేస్తాయి. అల్లాంటివాటిని కొన్నిటిని కత్తిరించివేస్తారు. మరికొన్నిటిని, వీలుంటే ఒకదానితో ఒకటి కలిపి కొంచెం పెద్దఅంకాలుగా తయారుపెట్టి కథకుసారళ్యతను తెస్తారు.

ఇక్కడ చూడవలసింది ఇంకో విషయం వుంది. ఒక అంకానికీ దాని తరువాత అంకానికీ బాగా ఐక్యత కుదరదు. మనం ఒక అంకంలో నుంచి మరో అంకంలోకి దూకగూడదు — నెమ్మదిగా జారాలి. అలా జారామనికూడా తెలియగూడదు. వీలైనంతవరకు మొదటి అంకం రెండవ అంకాన్ని చూసేందుకు ప్రేక్షకుల హృదయాల్ని తయారుచేస్తూవుండాలి. అంటే ఈ అంకంచూస్తే తరువాతఅంకంలో ఈవస్తువు వస్తుందని ప్రేక్షకుడు ఊహించుకోగలిగేటట్టుగా వుండాలి. ఒకొకప్పుడు అల్లాంటిదాన్ని సంఘటించేటందుకు వీలుండకుండా వస్తుంది. ఈ అంకానికిన్నీ వచ్చే అంకానికిన్నీ చాలా వ్యత్యాసముంటుంది. వీటి రెంటికీ మధ్య పెద్ద అగాధం ఏర్పడుతుంది. అల్లాంటప్పుడు ఆ అగాధంమీద ఒక వంతెన వేయవలసివస్తుంది. దేంతోనీ ఒక 'టైటిలుతో' అంటే ఒక టైటిలు వేయవలసి వస్తుంది. దీన్ని 'వంతెన' (Bridging Title] అంటారు.

కాని దీనిమీద ఆధారపడివుండకూడదు. వీలైనంతవరకు అల్లాంటి 'టైటిల్సు' ఉపయోగించకుండా ప్రయత్నించాలి. అల్లాగని ఒక టైటిలుతో వెళ్ళిపోయే విషయానికి వేలకొద్ది అడుగుల ఫిలిం పాడుచేయగూడదు. ఈ వేసే టైటిలుకూడా వీలైనంత పొట్టిదిగా వుండాలి.

అలాంటి అగాధాన్ని దాటేటందుకు ఇంకా చాలా సాధనాలున్నాయి. ఈకథ చూడండి 'రామన్న బీదవాడు. అతను భోజనం చేస్తున్నాడు. అతని భార్య అతడు పట్టుకున్న మంచినీళ్ళగ్లాసులో మంచినీళ్ళు పోస్తోంది, ధారగా. ఇక్కడికి ఒక అంకం ఆఖరు. రెండో అంకంలో అదేవేళకు 'శర్మ' బోగంది పోస్తుంటే 'వీడు' తాగుతున్నాడు' ఈరెండూ అతకడం ఎలాగ? ఏమీ లేదు—మొదటి అంకం చివర గ్లాసునిండుతున్నట్టుగా

జ్ఞాపకం 'క్లోజప్' ఇవ్వాలి. అక్కడికి ఆపి, రెండో అంకంలో అలాగే జ్ఞాపకం క్లోజప్ ఇవ్వాలి నెమ్మదిగా. కెమేరాను వెనక్కు 'ట్రాకింగు' చేసి 'ఇంగ్లీషుటేప్' అని చీటీ అంటించివున్న సీసాలోనుంచి బోగంది బీరు పొయ్యటం, 'జర్మ' బోగందాని రెండో చేతిని బుజానవేసుకుని తాగి విసురుకొని దాని నడుముకు ఆనుకుని కుర్చీలో జారిగిలబడి వుండటం చూపించాలి.

సమాలోచనా సంస్కారం [Script conference get-up) :

ఈ రెండో సంస్కారం జరిగేటప్పటికి కథాఘటనకు కొంత రక్తమాంసాలూ, అవయవాలు ఏర్పడతాయి. ఇక దీనికి కావలసిన అలంకారాలు చెయ్యాలి, మూడో సంస్కారంలో.

ఇప్పుడు డైరెక్టరు కెమేరావనివాణ్ణి, రికార్డిస్టును, ప్రొడ్యూసరును, వీలుగావుంటే నాయకీ నాయక పాత్రధారుల్ని చేర్చి, దాన్ని వాళ్ళకు అంతా మొదటినుంచి చివరవరకు చదివి వినిపించాలి. వాళ్ళువాళ్ళు చెప్పిన విమర్శనలన్నీ వ్రాసుకోవాలి.

ఆ విమర్శనలనూ, కథాఘటననూ దగ్గరబెట్టుకొని, ఆ విమర్శనల మంచిచెడ్డల ఆలోచించుకోవాలి. డైరెక్టరు అందులో అవసరమైన పదార్థమేదైనా వుంటే పక్క మార్జినులో షరా. అని వ్రాసుకోవాలి. దీన్ని మళ్ళా కాపీచేయవలసిన పనిలేదు. ఇక కథారచయిత పని తీరిపోయింది. అతనితో పనిలేదు. ఇలా తయారైన కథాఘటనను డైరెక్టరు, సినేరియో వ్రాసే ఆయనకు ఇస్తాడు, సినేరియో తయారుపెట్టేటందుకు. అంటే ఫిలిం పరిభాషలో దీన్ని రంగాలు 'షాట్' లుగా విభజించి వ్రాసేటందుకు.

సినేరియో

అల్లా తయారుచేసుకున్న కథాసంఘటనను దగ్గరబెట్టుకుని దాన్ని బట్టి సినేరియో తయారుపెట్టుకోవాలి. కథాసంఘటనలో అంకవిభజన (Division into Sequences) జరుగుతుంది. సినేరియోలో రంగవిభజన (Division of each Sequence into various Shots) జరుగుతుంది. ఈ అంకాలూ, రంగాలూ, నాటకాల్లోవుండే రంగాలమాదిగనుకోకండి. నాటికీ వీటికీ చాలా వ్యత్యాసం వుంది. పారిభాషిక పదాలకోసం వాటిని తీసుకున్నాం. దీంట్లో అంకం ఇంచుమించు నాటకాలలో రంగానికి సరి సమానంగా వుంటుంది. అల్లాంటి అంకాన్ని చిన్నచిన్న రంగాలు (Shots) గా ఒద్దలు కొట్టివేస్తాం.

సినేరియో తయారుచేయటానికి కళావిజ్ఞానం చాలా అవసరం. సినేరియో రచయితకు కేవలం 'టెక్నిక్' నాలుగుముక్కలు తెలిస్తే చాలదు. కళావిజ్ఞానం అతనిలో అదివరకే అమరివుండాలి. సినేరియో వ్రాయసకానికి టెక్నిక్ విషయం మనం నేర్పవచ్చునుగాని, శిల్పిగా ఉత్తణ్ణి తయారుచేయడం మనవశంగాదు. జన్మతః అది అతనిలో కలగాలి. కవి, నాటకరచయిత, చిత్రకారుడు, వీళ్ళకువలెనే అతడు పుట్టవలసినవాడేగాని తయారుపెట్టితే తయారయేవాడుకాడు. అలా పుట్టినా ఫిలిం టెక్నిక్ పూర్తిగా అర్థంచేసుకోలేకపోయాడా అతడేమీ చేయలేడు.

కనుక ఈ క్రింద పొందుపరుస్తున్న పంక్తులూ, చెప్పిన సూత్రాల ప్రాక్టికల్ వ్యవహారం అనుకోవాలి. కొన్ని సూత్రాలతో కళానిర్మాణాన్ని బంధించటం అసహ్యమైనపని గనుక దానిని గురించి చెప్పటానికి పూనుకోవటం లేదు.

వెనుకటి ప్రకరణంలో 'కథాసంఘటన' అంటే ఏమి నిర్వచనం చెప్పాం? ఫిలిం పరిభాషలో కాకుండా సామాన్యభాషలో అంకాల విభజనను చేసి, ఫిలింలో చూపే యావత్తువిషయాన్ని చెప్పడం అన్నాం.

మరి సినేరియో అంటే నిర్వచనం ఏమిటి? సినేరియో అంటే పైన చెప్పిన అంకాల (Sequences] ను రంగాలు (Shots) గా విభజించి ఫిలిం పరిభాషలో కథను చెప్పటం.

రంగం (Shot) :

అంటే ఏమిటి? రంగం అంటే—ఒక దృశ్యాన్ని షూటింగ్ చేస్తూవుంటాం. కెమేరా కదపకుండా ఎంతవరకు 'షూట్' చేస్తామో ఆ భాగాన్ని ఒక 'షాట్' లేక రంగం అంటారు. కెమేరాను కదిపితే చాలు రెండో రంగం ప్రారంభమైనదన్నమాట. దృశ్యాన్నుంచి కెమేరాను దూరానికి జరిపినా, దగ్గరకు జరిపినా, లేదా మరోమూలనుంచి దృశ్యాన్ని షూట్ చేసినా రంగం మారిందన్నమాటే.

ఒక రీలులో (1000 అడుగులు) ఎన్ని రంగాలు వుండాలి? ఈ ప్రశ్నకు జవాబు చెప్పటానికి వీలులేదు. అది ఆ కథావస్తువును బట్టి కథను నడిపే విధానాన్నిబట్టి వుంటుంది. కాని ఒక ఉజ్జాయింపు లెక్క ఇస్తాను. షుమారు ఒక 100 రంగాలు వుండవచ్చును. ఇవి మీక

చాలాజా స్త్రీసంఖ్యగా కనుపించుతాయేమో? రీలుకు 700 లేక 800 రం గాలువున్న ఫిలిములుకూడా కనుపించుతాయి.

సినేరియో తయారు చేసేటందుకు ఈ పారిభాషిక పదాలను ముఖ్యంగా తెలుసుకోవాలి. కనుక వాటిని ముందుగా క్రింద పొందు పరచి, వాటి అర్థం తెలుసుకుందాం.

సెట్టింగు (Setting):

ఇది స్టూడియోలోపల షూటుచేసే అంకంలో, దృశ్యానికి వెనుక చేసే ఏర్పాటు. ఒక గదిలో ఇద్దరు మాట్లాడుతున్నా రనుకోండి. వాళ్ళ వెనుక గోడలూ, ఆ గదిలోవుండే సామానువగైరా అన్నమాట.

లొకేషన్ (Location) :

ఈ పదాన్ని స్టూడియో బయటతీసే అంకాలలో చూపే దృశ్యాలంకారాలకు ఉపయోగించుతారు. ఒక ఇద్దర్ని ఒక అరణ్యంలో చూపితే వాళ్ళవెనుక చూపించే చెట్లూ చేమా ఉన్నమాట.

1. పెద్దక్లోజప్ (Big Close-up) (పె. క్లో.) :

ఈ క్లోజప్ చాలాపెద్దది. మనిషిముఖానికి క్లోజప్ ఇచ్చామనుకోండి. పైన శిరాగ్రిందగ్గిర కత్తిరించుతాం, క్రిందవ్రక్కను సరిగా గడ్డంక్రిందే కత్తిరించివేస్తాం. ఈ మధ్యనున్నభాగాన్ని చూపించుతాం తెరమీద. అంటే తెర అంతాకూడా ఈముఖం ఒక్కటే పెద్దదిగా కనుపించుతుంది. దీన్ని పెద్ద క్లోజప్ (పె. క్లో.) అంటారు.

2. క్లోజప్ (Clos-up) (క్లో.) :

ఇందులో మనిషిని చూపించితే—భుజాలపైనుంచి నెత్తిమీద 4, అంగుళములవరకూ చూపించుతారు. వస్తుసముదాయానికివాడితే ఆవస్తువును మనం బాగా విమర్శగా చూడగలిగేటంత దగ్గరకుతెచ్చి విపులంగా చూపాలన్నమాట. దీన్ని క్లోజ్ షాట్ అంటంకూడావాడుక.

3. చిన్నక్లోజప్ (Medium Close - up) (చి. క్లో.) :

దీంట్లో మనిషి నడుందగ్గిరనుంచి శిరస్సుమీద 5, 6 అంగుళాల వరకూ చూపుతారు. రెండుపాత్రలకుకలిపి క్లోజప్ తీస్తే దీన్నే వాడుతారు.

4. క్లోజ్ మీడియమ్‌షాటు(Close-Medium Shot)(క్లో.మీ.షా)

దీంట్లో చులాగ్గా 3గురు మనుష్యులను చూపించవచ్చు— క్రింది పక్కను తొడలమీదుగా కత్తిరించి ఇద్దరు మనుష్యులను చాలాసేపు మాట్లాడించవలసివస్తే ఇది చాలా అనువుగా వుంటుంది,

5. మీడియమ్‌షాట్ (Medium Shot) (మీ. షా.)

దీన్ని మిడ్ షాట్ అనటంకూడాకద్దు. చిత్రం అడుగుభాగంలో మోకాళ్ళవరకూ కత్తిరించివేస్తే దీంట్లో చులాగ్గా నలుగురు నటుల్ని చూపించవచ్చు. మూడుపాత్రలు సంభాషించుకునే రంగానికి ఇది అనువుగా వుంటుంది.

6. మీడియమ్ లాంగ్ షాట్ (Medium Long Shot) : (మీ. లా. షా.)

దీంట్లో పాత్రను సంపూర్ణంగా చూపించాలి—నఖాగ్రంనుంచి కేశాగ్రంవరకూ. వ్యక్తికిముందు ఒక అడుగూ. నెత్తిమీద ఒక

అదుగూకూడా దీంట్లో వుంచాలి. దీంట్లో షుమారు 8 మందిని చూపించ వచ్చు.

7. లాంగ్ షాట్ (Long Shot) (లా. షా.)

దీంట్లో చాలామంది మనుష్యుల్ని లేదా ఒక గుంపును ద్యోతమా నంగా చూపించవచ్చు.

8. దూరపుషాటు (Distance Shot) (దూ. షా.) :

దూరంగా సైన్యాలూ, సైన్యాలూ కలబడి యుద్ధాలు చేయటం ఇల్లాంటివి ఇందులో చూపించుతారు. దూరంగా ఒక కొండమీద వున్న చిన్న గుడిసె చూపించాలంటే దీన్ని ఉపయోగించుతారు. దృశ్యాన్ని చాలా దూరంనుంచి షూటు చెయ్యటమన్నమాట.

[కెమేరాకున్నూ దృశ్యానికిన్నీ వున్న దూరం మన యిష్టంవచ్చిన ట్లుగా మార్చుకోటానికి అవకాశం వుందిగదా! అందుచేత ఈ పైన చెప్పిన 8 రకాల షాట్లే కాక ఇంకా చాలా రకాలు ఏర్పడటానికి అవకాశంవుంది. కాని కట్టుబాటులో తయారుపెట్టేటందుకు ఈ 8 రకములను లక్ష్యాలుగా ఒప్పుకున్నారు. సినేరియో వ్రాసేటప్పుడు ఈ షాట్లనే చూపులో వుంచుకుని ఆ పారిభాషిక పదాలనే వాడుతూ వ్రాయాలి. లేకపోతే ఒకళ్ళగొడవ ఒకళ్ళకు తెలియకుండా పోతుంది. అవసరపడితే షూట్ చేసేటప్పుడు కెమేరాను కొంచెం వెనక్కుగాని ముందుకుగాని జరుపుకోవచ్చును. కాని అలా చేస్తే ఒకొక్కప్పుడు చాలా అవకతవకలు వస్తాయి, జాగ్రత్తగా చేయలేకపోతే. అందుకని అల్లాంటిపనికి పూనుకోకుండా వుండటమే మంచిది]

ఫేడ్ ఇన్ (Fade - in) :

అయోమయంగావున్న దశలోనుంచి దృశ్యం, క్రమంగా దాని నిజస్వరూపాన్ని పొంది ద్యోతమానం కావటం—ఇది కెమెరాలో వున్న 'డయఫ్రం' ను నెమ్మదిగా తెరవటంవల్ల కలుగుతుంది. ఈ ఫేడ్ ఇన్ షుమారు మూడడుగుల ఫిలింలో తయారుపెట్టుకోవాలి. (అంటే 48 బొమ్మలలో నన్నమాట) (డయఫ్రం అంటే ఏమిటి ? ఫొటోగ్రఫీ అనే ప్రకరణంలో చూడండి) ఈ డయఫ్రం దృశ్యం దగ్గరనుంచి లెన్సు ద్వారా కెమెరాలోవున్న ఫిలిం మీదికి చేరుకునే కాంతి (Light) ని మధ్య అరికట్టి కొద్దికొద్దిగా ప్రసరించుతుంది.

ఫేడ్ ఔట్ (Fade-out) అదృశ్యమగుట:

ద్యోతమానంగావున్న దృశ్యం క్రమేణా కాంతిహీనమై, అయోమయమై, అదృశ్యమైపోవటం—డయఫ్రంను నెమ్మదిగా మూయటంతో ఈ 'ఫేడ్-ఔట్' ఏర్పడుతుంది.

ఒక దృశ్యాన్ని ఫేడ్ - ఔట్ చేసి, తర్వాత ఇంకో దృశ్యాన్ని ఫేడ్ - ఇన్ చేస్తే మధ్యకక్షలో కొంతకాలవిలంబనాన్ని తెలియపరుస్తుంది.

మిక్సు (Mix) :

ఇందులో దృశ్యం సాంతంకనపడకుండా(ఫేడ్—ఔట్)కాకుండా నెమ్మదిగా రెండో దృశ్యంగా మారుతుంది. అంటే ఈ రెండు దృశ్యాలూ ఆసంధిలో కలిసి కనుపించుతాయి.

దీన్ని తయారుచేయటం ఎలా? ముందు మొదటి రంగాన్ని 'ఫేడ్ ఔట్' చేస్తాం, కెమెరాపిడి (Handle) ని పుచ్చుకొని నెమ్మదిగా ముందుకుతిప్పుతూ. పూర్తిగా 'ఫేడ్ ఔట్'అయ్యేందుకు ఎన్ని చుట్లుతిప్పామో

లెక్క పెట్టుకోవాలి [షుమారు 6 చుట్లు తిప్పాలిసివస్తుంది — అంటే 5 అడుగులన్నమాట—48 బొమ్మలు] తరువాత కెమేరా లెన్సును మూసివేస్తాం. కెమేరా పిడనిపుచ్చుకొని అన్నిచుట్లూ వెనక్కి తిప్పేసి వెయ్యాలి. అప్పుడు ఈ రెండు దృశ్యాలూ దానిమీద కలిసి కనుపించు తాయి.

సూపర్ ఇమ్పోజు (Super-impose) (సూ. ఇ.)

ఇంచుమించు 'మిక్స్'కూ దీనికి ఆటే భేదంలేదు. ఉన్న భేదం అత్యల్పం. మిక్స్‌లో రెండు దృశ్యాలనూ కలిపి 3, 4, అడుగుల ఫిలిం మాత్రమే చూపించుతాం. అదీ ఒక దృశ్యాన్నుంచి రెండో దృశ్యానికి మార్పసంధిలో. సూపర్ ఇంపోజులో ఈద్వంద్వాన్ని మన యిష్టం వచ్చినంతసేపు, మనకు కావలసినంతసేపు చూపించుకుంటాం. తరువాత అందులో మనకు కావలసినదాన్ని మట్టుకు ఉంచేసి రెండోదాన్ని ఫేడ్ ఔట్ చేస్తాం. లేదా ఆరెండు దృశ్యాలనూ అలా చూపుతూనే అక్క డికి ఆపేసి తరువాత దృశ్యాన్ని ఎత్తుకుంటాం.

సూపర్ ఇంపోజ్ షూటింగులో చెయ్యటం మరిచిపోయినా ప్రింటింగు చేసేటప్పుడు చెయ్యవచ్చు. రెండు దృశ్యాలనూ ఒక దాని పైన ఇంకొకటి ప్రింటింగుచేస్తారు.

ఐరిస్ (Iris) :

ఈ సాధనాన్ని కెమేరాముందు తగిలించుతారు. దీంట్లో ముందు ఒక సన్నని రంధ్రంగుండా దృశ్యం కనుపించుతుంది. క్రమేణా

ఈ రంధ్రం పెద్దదిపెద్దదిగా విచ్చుకుని క్రమేణా దృశ్యమంతా కనుపించు తుంది (దీన్ని ఎక్కువగా ఉపయోగించకూడదు.) ఈ ఐరిస్‌ను కొంత వరకువిప్పి మధ్య ఆపి, ఆ ఏర్పడిన గుండ్రని సున్నాలో దృశ్యాన్ని చూపిం చితే దాన్ని స్పాటు ఐరిస్ [Spot Iris)అంటారు. సారంగధరఫిలింలో సారంగధరుణ్ణి చేతులూ కాళ్ళూ నరకబోయేముందు అతణ్ణి ఈ స్పాట్ ఐరిస్‌లో చూపించారు.

మాస్కు (Mask) :

ఇదీ ఇంచుమించు ఐరిస్ మోస్తరే కాని కొంచెం భేదంవుంది. ఐరిస్ సాధనానికి బదులుగా ఒక చట్రాన్ని (Frame)తయారు చేసుకొని దాన్ని కెమేరాముందు అమర్చుకుంటాం. ఈ చట్రంకూడా ఫిలింలో షూటుచేస్తాం. ఇది నెమ్మదిగా విచ్చుకుని వెనుకనున్న దృశ్యాన్ని కను పించేటట్టుచేస్తుంది. ఈ మాస్కులు ఒకొక్కప్పుడు ఫిలింకు చాలా అవసరం. కాని వాటి స్థానాలు గుర్తించకుండా మన తెలుగువాళ్ళు వాటిని ఎక్కడబడితే అక్కడ పిచ్చగా ఉపయోగించివేస్తున్నారు. దీని వల్ల కథ కప్పదాట్లుగా తయారవుతోంది. ఈ విషయాన్ని ఇదివరకు కొన్ని పత్రికలలో మందలించేవున్నాను. ఈ చట్రాలను అనేకరకాలుగా తయారు చేయవచ్చును.

ఈ మాస్కులనుకూడా మనవాళ్ళు ఐరిస్‌లనే పేరుతోనే వాడుతు న్నారు. వాడినా తప్పులేదు. టెక్నికల్‌గా రెంటి నమూనా ఒకటే గనుక. దీన్ని మాస్కు ఐరిస్ అంటే తగాదా తీరిపోతుంది.

పెనోరమా (Panorama) :

కెమేరాను దాని స్థానాన్నుంచి కదపకుండా కుడినుంచి ఎడమకు గాని, ఎడమనుంచి కుడికిగాని తిప్పి షూట్ చేస్తే దాన్ని పెనోరమా షాట్ అంటారు.

ట్రాకింగ్ (Tracking) :

కెమేరాను కెమేరాబండి (Truck) మీద వుంచి దృశ్యంనుంచి దూరంగా తీసుకు వెడుతూగాని, దృశ్యానికి దగ్గరకు తెస్తూగాని, దృశ్యం వెంబడే నడిపిస్తూగాని షూట్ చేస్తే దాన్ని ట్రాకింగ్ షాట్ అంటారు.

టిల్టింగ్ (Tilting) :

ఇంగ్లీషులో టిల్టింగ్ అంటే తల్లకిందు చేయటం అన్నమాట. కెమేరాను కదపకుండావుంచి దాన్ని పైనుంచి కిందికిగాని, కింది నుంచి పైకిగాని వంచుతూతీసే షాటును 'టిల్టింగ్ షాటు' అంటారు. ఈ పారిభాషికపదాలు అర్థంచేసుకున్నాం గనుక ఇక మనం ఒక నమూనా సినేరియోను తయారుచేద్దాం.

[అనుబంధం 1 : నమూనా సినేరియో]

గ౦

౩౦

నటకుల స్వీకరణ

ఇప్పటికే కథను ఏరుకున్నాం. దాన్నిబట్టి సామాన్య భాషలో కథాసంఘటనను తయారు చేసుకున్నాం. దీన్ని ఆధారంగా తీసుకొని ఫిలిమ్ పరిభాషలో "సినేరియో"ను తయారు పెట్టాం. ఇక ఈ సినేరియోలో చిత్రించుకున్న పాత్రలకు అనుగుణ్యంగా ఉండే నటీనటకుల్ని ఏరుకుంటాం.

ఈ నటకుల్ని స్వీకరించేటప్పుడు ఫిలిం పరీక్షణలన్నీ చేసుకోవాలి. వాళ్ళ నాట్యజ్ఞానమే కాకుండా, ఫొటోలో వాళ్ళకు యేర్పడే సౌందర్యమే కాకుండా ఇంకా చాలా విషయాల్ని మనస్సులో వుంచుకోవాలి. ఫిలిం దర్శనీయంగా ఉండాలంటే వివిధాకర్షణలుగల వివిధనటకులను ఏరుకోవాలి. ఆకర్షణ అంటే కేవలం తెలివితేటలతో మాత్రం కనబడే ముఖాలనుకోండి—ఆ పాత్రకు సరిపోయిన ముఖ లక్షణాలు కలిగివుండాలి. ఇక అందానికంటారా? మరీ "పుంసాయ మోహనరూపాయ" అనే లాంటి నటకుల్ని తేవటం మన వశంగాదు. వీలైనంతవరకు చూచుకోవాలి.

ఫోటోపరీక్షణ (Photo Test) :

సా: మి. లా. షా. లో ఒక షాటుతీసిచూడు. ఇందులో నటకుడి
గశ కం స్వాభావికంగా అతను నిలుచున్నపుడు, నడిచేటప్పుడు, ఎలా వుం

టుందో తెలుస్తుంది. కరచరణాద్యవయవాల్ని ఏ అవస్థలో ఉంచుకుంటాడో తెలుస్తుంది. ఇక్కడ భాషకొంచెం అయోమయంగా ఉండవచ్చు. వివులీకరించడానికి ఒక ఉదాహరణ ఇస్తాను. కొంతమంది వాళ్ళ శరీరాన్ని వాళ్ళు ఏదో బరువు మోసినట్టుగా మోస్తూవుంటారు. ఇది చాలా అస్వాభావికంగా కనబడుతుంది. అసహ్యంగాకూడా ఉంటుంది. ఇల్లాంటివాళ్ళని ఎప్పుడూ తీసుకోకు — అవసరమైతే హాస్యచిత్రాలలో తప్ప

కొంతమంది ఉత్తప్పుడు బాగానే ఉన్నా, నడిచేటప్పుడు కొన్ని అవలక్షణాలు కన్పించుతాయి. ఈఅవలక్షణాలు ప్రకృతిసిద్ధంగా ఉంటాయి వాళ్ళల్లో. వాటికి మనమేమీ చేయలేం. అలాంటివాళ్ళు మనకులాభంలేదు నగ్గయ్యగారు నడుస్తుంటే వెనుకనుంచి తీసిన షాటును మీరు గమనించారా? చాలా అందంగా వుంటుంది. వీరికి తెలుగు ఫిలిం పరిశ్రమలో ఇల్లాంటి అగ్రస్థానం ఇచ్చిన విషయం ఇది ఒకటి. ఆ నడకలో కొంత సౌందర్యంవుంది.

క్లోజప్ పరీక్షణ :

తరువాత 7, 8 రకాల క్లోజపులు తీసి చూచుకోవాలి—కావలిస్తే కాంతి ప్రసరణం (Lighting) మేకప్ (Make-up]అదీ మార్చుకుంటూ. 4,5 భావములలో అతని ముఖప్రదర్శనం ఎలావుంటుందో తీసి చూచుకోవచ్చు.

నటనా కౌశల పరీక్షణ :

ఇందులో నటినిగాని నటకుణ్ణిగాని ఒక రంగంలో కొంత భాగం అభినయించమని దాన్ని ఫిలింలో షూటుచేసి చూసుకుంటారు. ఇం

ఫిలింలో నటుకులవర్తా పూర్తిగా బయల్పడుతుంది. కాని ఇది చాలా ఖర్చు వ్యవహారం కూడాను—కనుక ఈ పరీక్షను సాధనంగా అంగీకరించటం అంత మంచిపని కాదు

దీనికి బదులు ఒక పని చేయవచ్చు. అలాంటి నటీ నటుకుల్ని ఒక రోజంతా వచ్చి అది రిహార్సలు వేయించి చూచుకుంటే చాలు తేలిపోతుంది. కాని ఫిలిం తీసి చూచుకుంటానికి పూనుకుంటే నిజంగా తాడుతెగే వ్యవహారమే.

కథకు కావలసిన పాత్రలను ఏరామనుకోండి నటకుల్ని చూపించగానే ఇతడు కథానాయకుడు, ఈమె నాయిక, ఇతడు విదూషకుడు ఇతడు 'విలన్' (Villain) అని మనం తెలుసుకునేటట్టుగా వుండాలి. కథాఘటన యావత్తూ చాలావరకు వీళ్ళని చూట్టంతోటే ద్యోతమానమవుతుంది.

ఒకే రకంగా పోలికలున్న ఇద్దరునటకులను గాని, నటుల్రవరాండ్రను గాని, ఫిలింలో ప్రదర్శించకూడదు. లాంగ్‌షాటులో షూటుచేస్తే ఎవరెవరో తెలియకుండాపోతుంది.

చిన్న పాత్రలను ఏరుకునేటప్పుడు డైరెక్టర్లు చాలా అశ్రద్ధ చేస్తారు. ఇది చాలా తెలివితక్కువపని వీళ్ళు పాడుచెయ్యడం ప్రారంభిస్తే చేసిన పనంతా వృథా అవుతుంది. జాగ్రత్తగా ఆ పాత్రకు సరిపోయిన వాళ్లనే ఏరుకోవాలి.

నటీనటకుల్ని ఏరుకునేటప్పుడు చాలా జాగ్రత్తగా వుండాలి. కొంతమంది ఊరికే చూడ్డానికి చాలా అందంగా వుంటారు. ఫొటో తీస్తే చాలా అసహ్యంగా కనుపించుతారు. కొంత మంది చూడ్డానికి

అసహ్యంగా కనుపించుతారు. ఫొటోలో చాలా అద్భుతంగా వుంటారు. ముఖంలో అందమైన జీవరేఖలు లేకపోతే వాళ్ళ ముఖం ఫొటోలో ఏమీ బాగుండదు. దీన్నే 'కట్' (Cut) వుండాలి అంటారు. పైన చెప్పిన వ్యత్యాసానికి కారణం ఈ జీవరేఖలు ఉండటం, ఉండకపోవడం.

రంగు మన్ని మోసం చేస్తుంది. ఒక నటి ఎర్రగా వుంటుందనుకోండి మనం ఇట్టే దగా పడిపోతాం. తీరా షూట్ చేసి చూసుకుంటే ఆ ముఖంలో జీవకళలే వుండవు. నల్లగా వున్నా ఫొటోలో చాలా అందంగా వుంటారు. రాంప్యారీని మీరెవ్వరైనా చూచారా? చాలా నల్లగావుండే మనుష్యులలో ఆమె ఒకర్తె. అయితేనేం ఆముఖంలోవున్న జీవకళలు వేరు.

విగ్రహాలు :

'అందమైనవాళ్ళు' అనే ముక్కకు మన తెలుగు డైరెక్టర్లు కొత్త నిర్వచనం చేస్తుకట్లున్నారు. పెద్ద లావు పాటివాళ్ళను లాక్కొస్తున్నారు. సౌందర్యం చకముల్లా వుండే వాళ్ళల్లోనే వుంటుందని వీళ్ళ అభిప్రాయం. లేకపోతే 'సంగీత అనసూయలో' ధృవుడు తల్లి వేసిన ఆ వ్యక్తికి ఆ పాత్ర నటి...నికి ఏమీ ఇతరహక్కులు కనుపించటంలేదు—లావుగా వుండటం ...గాంతు తులాభారంలో—రుక్మిణి, 'దశావతారాలలో'—హిరణ్యాక్ష ప... దీర్ఘవ్యపులు ఇత్యాదులు. ఇంకా చాలామంది వున్నారు. వీరంతా '...మా కు...టికెట్టుమీద ఫిలింభూమిమీదికి చొచ్చుకొనివచ్చినవారే.

గళధ్వని : ... సన్న

పుం. ...గాత్రములు సాధారణంగా గొళ్ళ గాత్రములుగా వుంటాయి. గొళ్ళ గాత్ర... ఎవరు ముఖ్యచిహ్నాలు ఏమిటి? శృతితక్కువగా వుంటుంది. కాని

బిగ్గరగా వినుపించుతుంది. గంభీరంగా వుంటుంది. ఈ గొంతుకలు
రికార్డింగుకు చాలా చాగుంటాయి (ఉ: సైగల్, సన్యాల్). పురుషులకు
కొంతమందికి, సాధారణంగా స్త్రీలందరికి పంచమస్థాయి గాత్రాలుం
టాయి. ఈగొంతుకువుండే ప్రత్యేకత—సన్న గాతంబురా తీగెలా వుం
డటం, చాలా పెద్ద శృతిలో వుండటం. ఈ గొంతులూ రికార్డింగుకు
బాగానేవుంటాయి. పంచమస్తాయి గాత్రాలైనా, గాళ గాత్రాలైనా
మెత్తగా సుఖంగా వినుపించాలి. కొంతమందికి పెద్దశృతిలో పాడేవాళ్ళకి
చాలా పెంకెగొంతులు వుంటాయి. వీళ్ళు పాడేటప్పుడు చాలా ప్రయ
త్నంచేసి పాడతారు. ఆధ్వని బొడ్డుదగ్గరనుంచి పిగుల్చుకు వస్తూవుం
టుంది. ముఖం కందగడ్డయిపోతుంది. కంఠంలోవుండే సర్వనాళాలూ
పైకి వెళ్ళుకువస్తాయి. వాళ్ళముఖం చూడలేం. ఇక ఆ కంఠస్వరం
కంచుగీసినట్టుగావుంటుంది. ఆధ్వని రికార్డుచేస్తే ఏమీ బాగుండదు,
శృతి కఠినంగా వుంటుంది. ఇల్లాంటి గొంతులు పనికి[illegible]

కొన్ని గొంతులలో జీరవుంటుంది. సహజమైన[illegible] గొంతుకే
కాక దాని ప్రక్కనే ఆగ్గనులా ఇంకోధ్వని [illegible] వుంటుంది.
ఈధ్వని రికార్డింగులో అర్థాన్నంగా తయారవుతుంచటంచాలా అల్లాంటి
గొంతులు పనికిరావు. [illegible]

కొందరికి జమిలి పీకెలుంటాయి. అం[illegible] సరి[illegible]ంతులోనే
రెండు ధ్వనులుంటాయి. ఈ గొంతులూ లాభ[illegible] కొందరిలో
ఇంకా నాలుగైదు గొంతుకలుగాకూడా విను[illegible] అల్లాంటి
వాళ్ళసంగతి ఇక చెప్పనే అక్కరలేదు. [illegible]ంటారు.
కీచుగొంతుకలు ససేమీవల్లగాదు. [illegible]

ఎంత మంచిగొంతైనా రికార్డింగులో అందంగా ఉండాలంటే దానికి ఒక్క సుగుణం వుండాలి. దీన్ని ఇంగ్లీషులో 'మెటలిక్ సౌండ్' (Metalic Sound) అంటారు శ్రీ॥శే॥కపిలవాయి రామనాథశాస్త్రిగారి గొంతు దీనికి మంచి నిదర్శనం. అల్లాంటి 'మెటలిక్ సౌండు' లేకపోతే ప్రేక్షకుల హృదయాలను ఆగొంతు ఏమీ వశపరచుకోలేదు. కొంత మంది చాలా బాగా పాడతారు. మంచి కళాజ్ఞానం వుంటుంది. కాని రక్తిగావుండదు. చప్పగావుంటుంది. దానికి కారణం ఈ 'మెటలిక్ సౌండు' లేకపోవటమే.

కొన్ని అపశ్రుతి గొంతులుంటాయి. ఏశ్రుతిలోనూ కలవవు. అదీ చూచుకోవాలి.

ఈ గొంతుకల మంచీ చెడ్డా చూసుకోటం సంగీతంపాడేపాత్రలకే కాదు. వచనంవున్న పాత్రలకు సహితం చూసుకోవాలి—రికార్డు చేస్తాంగనుక. నా అనుభవంలో 'మంచి సారళ్యమైన గొంతున్నవాళ్ళే వచనాన్ని చక్కగా చెప్పగలుగుతారు' అని గ్రహించాను.

సంగీతంపాడే పాత్రలకు మంచి సంగీత కళాజ్ఞానం వున్నవాళ్ళనే ఏరుకోవాలి. మంచి గొంతు ఒకటి వుందిగదా అనుకుంటే లాభంలేదు. 'మైక్' గొంతుయొక్క గాంభీర్యతకంటే కళనే ఎక్కువగా రికార్డు చేస్తుంది. దీన్ని మేమెలా కనుకున్నామో చెబుతాను.

మా కుర్రాళ్లు ఇద్దరున్నారు. అందులో ఒకతనిది పంచమస్థాయి గాత్రం. సన్నగా తాంబురా తీగలా వుంటుంది. రెండవవానిది గాఢ గాత్రం. ఇద్దరి గొంతులలోనూ 'మెటలిక్ సౌండు' వుంది. వీళ్ళిద్దరూ పాడితే ఎవరుబాగాపాడతారు అనే విషయం తేలేదికాదు. మాలో

ప్ర: 1. ఇతను బాగాపాడతాడంటే అతడు బాగా పాడతాడని దెబ్బలాడుకునేవాళ్ళం ఇది తేలడం ఎలా! ఇది ఇలా తేలదు. వీళ్ళది చెరో కీర్తన, చెరో పద్యం రికార్డుచేయించి చూద్దామనుకున్నాము. 'సరే' నంటే ఒప్పేనన్నారు. ఆ ఏర్పాటుచేశాం. ఇద్దరిదీ చెరో పాటా చెరోపద్యం రికార్డు చేయించాం.

రికార్డులో గాక గాత్రం వున్న కుర్రాడిది అద్భుతంగావుంది. మంచి సంగీతకళావిజ్ఞానాన్ని చూపెంచింది. రెండో అతనిది గొంతు మంచిగావున్నా కళావిజ్ఞానహీనంగావుంది. బాకాలు పట్టినట్టు, జేవురు పట్టిలలాగు కనుపించింది.

కనుక కేవలం గొంతు మంచిదైనమాత్రాన లాభంలేదు. పాటలూ పద్యాలూ పాడించాలంటే మంచి సంగీతజ్ఞానం వుండితీరాలి.

షూటింగ్

(Shooting)

ఇల్లా తయారు పెట్టుకొన్న సినేరియోను ముందుపెట్టుకొని షూటింగుకు ప్రారంభించుతాం. మనలో ఒక దుర్గుణం వుంటుంది. ముందుగా హడావిడిగా షూట్ చేస్తాం. తరువాత అనవసరంగా తొందరపడ్డామని సంతాప పడతాం. ప్రొడ్యూసరువచ్చి ఇదిగో సినేరియో ఇదిగో డబ్బు వచ్చే శుక్రవారానికి షూటింగు పూర్తి అయిపోవాలి, పని మొదలెట్టెయ్యండి అని తొందరపెట్టేస్తాడు, డైరక్టర్ని. డైరక్టరు కాళ్ళుతొక్కుకొని ఫిలిం నాశనం చేసివేస్తాడు. కనుక తొందర ఎంత మాత్రం కూడదు.

షూటింగు సమావేశము :

ఈ సమావేశానికి డైరెక్టరు, శబ్దగ్రాహకుడు, ఛాయాగ్రాహకుడు ఆర్టుడైరెక్టరు, కాంతిపరికరణాన్ని యావత్తూ నిర్వహించే ఎలెక్ట్రీషియను (Electrician), సినేరియో వ్రాసినవారు రావాలి.

వీళ్ళు కూర్చుని రేపు ఉదయం షూట్ చేయబోయే అంకానికి ఏమేమి పరికరాలు కావాలో అన్నీ ఆలోచించుకుంటారు. వీళ్ళంతా ఎవళ్ళకివాళ్ళు, వాళ్ళు చూసుకోవలసిన ఏర్పాట్లన్నీ తమ నోటుబుక్కులో వ్రాసుకుంటారు.

ఛాయాగ్రాహకుడు ఈ సమావేశంలో, గ్రౌండు ప్లాను, (Ground Plan) తయారు చేసుకుంటాడు. అంటే తన కెమెరాను ఆ అంకంలో ఎన్ని సార్లు దాని స్థలాన్ని మార్చాలో గుర్తులు పెట్టుకుంటాడు, ఆ ప్లానులో. ఒక ఉదహారణ ఇస్తే బాగా తెలుస్తుంది.



› ఈ గుర్తు కెమెరానుంచవలసిన స్థానాన్ని తెలుపుతుంది. ఈబొమ్మలో ఒక అంకాన్ని షూట్ చేయటానికి దాంట్లో తీయవలసిన షాట్లను తెలుపుతుంది. అందులో చూపిన అంకెలు షాటుల వరుస నెంబరును తెలియపర్చుతుంది.

1. (లా. మి. షా.) ఒకదాసి వంటయింటి తలుపు తెరచుకొని వచ్చి తువ్వాలతో బల్ల శుభ్రంచేసి, మళ్ళా వంటయింట్లోకి వెళ్ళిపోతుంది.

2. (లా. మి. షా) కిటికీదగ్గర ఒక చిన్నపిల్ల నిల్చుని బయటికి చూస్తూవుంటుంది.

3. (లా. మి. షా) దాసీ వంటయింట్లోనుంచి ఒక పళ్ళెంనిండా మాంసం తెచ్చి బల్లమీదపెట్టి వెళ్ళిపోతుంది.

4. (లా. మి. షా.) పిల్ల కిటికీలోనుంచి బయటికి చూస్తూ 'దాయి దాయి,' అంటూ ఎవర్నో పిలుస్తుంది.

5 (క్లో. మి. షా.) డ్రాయరుదగ్గిర కూర్చున్న తల్లి కిటికీవేపు చూసి 'వస్తున్నారా?, అంది.

6. (మి. లా. షా.) కిటికీదగ్గిరవున్నపిల్ల! నాన్న! నాన్న! అని నాన్నోయి! 'అంటూ కేకవేస్తుంది బయటికి.

7. (మి. లా. షా.)దాసీది వంటయింట్లోనుంచి రెండు పళ్ళాలు రొట్టెలూ, సారాసీసా కత్తులూ, అవీతెచ్చి బల్లమీద వుంచుతుంది. వాటిని సర్దుతూవుంటుంది.

8. (మి. లా. షా) తండ్రి తలుపుతీసుకు లోపలికివచ్చి సోఫాకు టోపీ తగిలించి, సోఫాలో కూర్చుంటాడు.

9. (మీ లా. షా) పిల్ల కిటికీ దగ్గరనుంచి సోఫా దగ్గర గెంతుకుంటూ, నాన్నా! నాన్నా! అంటూ వస్తూవుంటుంది.

10. (క్లో. మీ. షా.) డ్రాయరు దగ్గర కూర్చున్న స్త్రీ పుస్తక మూసేసి లేచి సోఫావైపు వస్తూవుంటుంది.

11. (మీ. లా. షా.) సోఫాలోపల కూర్చున్న తండ్రి భుజా మీద పడుకుని మారాం చేస్తూవుంటుంది పిల్ల. తల్లి ప్రవేశించి సోఫ దగ్గరకువచ్చి, భోజనానికి లేవండి, చాలా పొద్దుపోయింది, అంటుంది

12. (లా. షా.) బల్లదగ్గరవున్న మూడుకుర్చీలలోనూ తల్లి తండ్రి, పిల్లా, కూర్చుని భోజనం చేస్తూవుంటారు.

ఇప్పుడు చూసుకోండి. ఈ పన్నెండు షాటులు షూటుచేయుట నికి కెమెరాను పన్నెండుసార్లు మార్చాలి. కాని యీ గ్రిండు ప్లాను తయారుచేసుకుంటే అలామార్చవలసిన పనివుండదు. ఇప్పుడు చూశారా క్రింట్లో 5సార్లు మారిస్తే సరిపోయి, పనిచాలా తగ్గిపోతుంది. లేకపో వచ్చినంతపని చేయవలసివస్తుంది.

1, 3, 7, ఈ షాటులు ఒకేసారి షూటుచేస్తాం.

2, 4, 6, 9, ఒకసారే

5, 10, ఒకసారే

8, 11, ఒకసారే

12, ఒకసారి.

పని చాలా తేలికయిపోతుంది. గ్రౌండుప్లాను తయారుచేసుకోటం అంటే యిది.

రిహార్సలు (Rehearsal) :—సాధారణంగా రిహార్సలు వేయించ టంలో మనవాళ్ళు చేస్తున్నపని యిది. షూటింగు చేసేందుకు కెమెరానూ, మైకునూ సిద్ధంచేసి ఆషాటుకు కావలసిన నటీనటుల్ని రంగంలోకి ఎక్కి మంటారు ఇప్పుడు వాళ్ళు చెప్పవలసినముక్కలు చిన్న చిన్న కాగితపు ముక్కలమీద వ్రాసియిస్తారు. అవి వాళ్ళచేత చదివించి అక్కడే వాళ్ళ చేత రిహార్సలు వేయించుతారు, పద్యాలూ, కీర్తనలూ మట్టుకు ముందు గానే సాధనచేయించి ఉంచిపెడతారు.

ఈ పద్ధతి నాకంతనచ్చదు ముందుగా రిహార్సలు చేయించి చక్కగా తయారుపెట్టకోటమే నాకు నచ్చినపని. ఇల్లా చేయటానికి వేరే రిహార్సలు గది ఒకటి వుండాలి. దాంట్లో ఏషాటుకు. ఆషాటు బాగా రిహార్సలులో ముందుగానే నలగగొడుతూ వుండాలి మనం షూట్ చేయబోయే రంగం యొక్క కొలతలు జ్ఞాపకముంచుకొని ఆ కొలతలతో ఈగదిలో బిరి గీయాలి దాంట్లో ఆరంగంలో మనం చూపించదలుచుకున్న ఫర్నిచర్ వగైరా అన్నీ అమర్చాలి. ఆబిరిలో నటీనటుల్ని ప్రవేశపెట్టి రిహార్సలు వేయాలి. ఇది చాలా అవసరమైన విషయమే. మనవాళ్ళు దీన్ని అలక్ష్యం చేయడం నాకంత బాగాలేదు.

పద్యాలూ, కీర్తనలూ వగైరా బాగా సాధన చేయించాలి. చాలా ముందుగానే ఇలాతయారుచేసిన నటీనటుల్ని రంగంమీదికి ఎక్కించాలి. వాళ్ళను మళ్ళా అక్కడ తీయబోయే 'షాటు' రిహార్సలు చేయించాలి. ఈ రిహార్సలు వేయించటంలో ఒక తమాషావుంది. స్టాప్ వాచ్ దగ్గర

పెట్టుకో. మొట్ట మొదటిసారి రిహార్సలు వేస్తే ఆ షాట్ 40 సెకండ్లు పట్టిం దనుకో. మళ్ళీ రిహార్సలు వేస్తే 38 సెకండ్లే పడుతుంది. అంటే ఏమిటి నటీనటకులు అభినయించడంలో కొంత కాలాన్ని వ్యర్థం చేస్తూవుంటారు. అలా మళ్ళీ రెండు రిహార్సలులు వేయించిచూడు. అప్పుడు అంతకంటే తక్కువకాలంలో ఆ షాటు తీయటానికి వీల్లేకుండా వస్తుంది. అప్పుడు ఇక ఆ షాట్ తీసుకోవచ్చు.

షూటింగు ప్రారంభించని పూర్వమే 'నెగటివ్ ఫిలిములు కెమెరా లోనూ, రికార్డింగ్ మెషిన్‌లోనూ సిద్ధంచేసి వుంచుకోవాలి. రంగానికి కావలసిన కాంతిప్రసరణం యావత్తూ సిద్ధంచేయాలి. మైకులుసిద్ధంచేసి వుంచాలి. అవసరపడితే మైక్రోఫోనులను బూమ్ (Boom) మీద వ్రేలాడ గట్టి సిద్ధంగావుంచాలి. (బూమ్-'సౌండ్ రికార్డింగు' ప్రకరణంచూడు)

రిహార్సలు పూర్తి అయిందని తెలుసుకోటంతోనే డైరెక్టరు 'ఇక షాటుచేస్తాను- సిద్ధంగా వుండండి' అని చెబుతాడు. అప్పుడు రికార్డింగు మెషీనుకు, కెమెరాకూ ఒకేసారి విద్యుచ్ఛక్తిని వదులుతారు. అసిస్టెంటు డైరెక్టరు వచ్చి క్లాప్ (Clap) కొడతాడు ఆ క్లాపు క్రింద వ్రేలాడుతూ ఆరంగం సంఖ్య ఒక అట్టమీదవ్రాసి వుంటుంది. ఈ క్లాపు యావత్తూ ఫిలిములోపడాలి. దాని ధ్వనిని శబ్దయంత్రంగ్రహిం చాలి. అప్పుడు నటీనటకులు ఆరంగాన్ని అభినయించడానికి ప్రారంభించు తారు. రంగం పూర్తికావటంతోటే డైరెక్టరు సంజ్ఞచేస్తాడు. మళ్ళీ అసి స్టెంటు డైరెక్టరువచ్చి క్లాప్‌కొడతాడు, యథాప్రకారమే. అప్పుడు రెండు మిషనులకు ఇచ్చిన కరెంటు ఆపివేస్తారు. ఇది ఒక షాట్ అన్నమాట.

ఈ మోస్తరుగానే ఫిలిం యావత్తు షూట్ చేసుకురావాలి.

కొన్ని యిబ్బందులు :

నాటకంగా చేసేదగ్గర నటీనటుల్నిగాని, ఇతరులనుగాని బాధాభూతిని కొట్టనియ్యకూడదు. నటీనటులను ఆనందంగానుక్కూ రసంలో నిమగ్నులయ్యేట్లు చెయ్యాలి.

(1) నటీనటులు సంభాషణలు రంగంమీద సుస్పష్టంగానూ, స్వాభావికంగానూ, వుండాలి. ఇది చాలా చిక్కైన వ్యవహారమే. స్వాభావికంగా మాట్లాడాలంటే స్పష్టంగా వుండదు. నాటకరంగానికిన్నీ, ఫిలిం రంగానికిన్నీ, ఇక్కడే కంచిన్న భేదం వుంది. నాటకరంగంమీద అదో రకమైన ఉచ్చారణ యిష్టం. అక్కడే మన లక్ష్యాలు రెండు.

(1) ప్రేక్షకులకు బాగా వినిపించటం, (2) ఆరసం దానిలో కొన్పించటం. స్వాభావికోచ్చారణకు అంతగా అవకాశంలేదు.

మైక్ ముందు మాట్లాడేటప్పుడు మటుకు స్వాభావికోచ్చారణ చాలా అవసరం. అలా చేయకపోతే, రికార్డుచేసినధ్వనులన్నీ తప్పతాగిన వాళ్ళ మాటల్లాగు చాలా ఫండాలుగా తయారవుతాయి. స్వాభావికంగా వుండటమే కాకుండా స్పష్టంగా వుండాలి. చిన్న కొన్ని సూత్రాలతో బంధించి చెప్పడానికి వీల్లేదు. ఇక్కడే అనుభవం చాలా అవసరం.

(2) మైక్‌తో ఇంకా చాలా చిక్కులున్నాయి. స్వాభావికంగా మాట్లాడవలసివచ్చినప్పుడు సరిగా ఆమాట వచ్చేటప్పటికి ముఖం పక్కకుతిప్పి మాట్లాడవలసి వస్తుందనుకోండి అప్పుడు ఆధ్వనిని మైకు లాక్కోదు. 'ఏమండోయ్! వినిపించటంలేదు' అంటాడు, సౌండుఇంజనీయర్. ఇది మనం మైక్ చెడిపోవటంవల్ల ననుకుంటాను. దాన్ని తీసివేసి

దానిస్థానే మరో మైకును వుంచుతాం. మళ్ళా యథాప్రకారమే జరుగుతుంది. ఇలా 5, 6 మైకులు మారుస్తాం కార్యంవుండదు. అసలు కీలకం ఎక్కడుందో తెలుసుకునేవరకూ.

(3) తెలివిగల రికార్డిస్టువుంటే ఈబాధలన్నిటినీ చులాగ్గా తప్పించేస్తాడు. మైకు సంపూర్ణంగా మన చెప్పుచేతలలో మెలిగేలోగా చాలా చిక్కులు పెడుతుంది.

(4) మైకూ, దాన్ని వేలాడదీసివున్న 'బూమ్' వీటి రెంటినీడలూ ఫిలిములో పడకుండా చూడటం ఇంకోచిక్కువ్యవహారం.

(5) 'ఫిలిం దగా' — ఒక లాంగ్ షాట్ లో ఇద్దరు మనుష్యులు మాట్లాడుకుంటున్నట్లు చూపుతాం. మళ్ళావాళ్ళని దగ్గర షాట్ లో చూపుతాం వెంటనే. లాంగ్ షాట్ లో వాళ్ళిద్దరూ కొంచెం దూరంలో వుండి మాట్లాడుతారు. దగ్గరగా తెచ్చేటప్పుడు వాళ్ళనిద్దరినీ బాగా దగ్గరకు చేసివేస్తాం, సరిగా ఆ షాట్ లో ఇమిడేటట్లు చెయ్యడానికి దీన్ని 'దగా' అంటారు. ఇలా చేసినప్పుడు ఆరంగంలో చూపే సామానులు వగైరాను కూడా దగ్గరగా జరపాలిసివస్తుంది.

(6) కెమేరా కోణాన్ని మార్చటం:—రెండు షాట్ లు ఒకే స్థానాన్నుంచి షూటుచేయవచ్చుననుకోండి. ఆ భాగంలో కథ చప్పగావున్నప్పుడు, కొద్దిగా కెమేరాను మార్చి మరోమూలనుంచి షూటుచేస్తే కొంత నూతనత్వం దాంట్లో ఉత్పత్తిఅవుతుంది.

(7) రిహార్సలు వేసేటప్పుడు రంగంమీద ఎక్కడనుంచి ఎక్కడకు నడవాలో ముందుగా గీతలుగీసి వుంచుకోటం మంచిది. వాళ్ళు ఎన్ని అడుగులు నడవాలో లెక్కపెట్టుకొని, రెండుసార్లు అలా నడిచి చూసుకొని ఆగీతలు చెరిపివెయ్యవచ్చు. దీనివల్ల నటీనటులు నేలవంక చూసుకో అక్కర్లేకుండా సహజంగా నటించవచ్చు.

(8) ట్రాకింగు షాట్ :— ట్రాకింగ్ షాట్‌ను కచ్చితంగా చెయ్యాలంటే చాలా యాతనపడాలి. కాని ఇది చాలా అందంగా వుంటుంది. ఒక్కొక్కప్పుడు, ఈషాట్ తీయకపోతే, ఆస్థానే రసహీనమైనవి ఏవైనా పది షాటులు తీయవలసివస్తుంది. అవి ఖండాలంగా తయారవుతాయి. కనుక కళానిర్మాణంకోసం ఇంత యమయాతనా పడాలిసివస్తుంది. పడ్డవల్ల ప్రయోజనం వుంటుంది. అది ఆరీలుకు ఒక భూషణంగా తయారవుతుంది. ఇక దీనికివున్న యాతనలేమిటి?

రీహార్సలు ఉత్కృష్టంగావుంది అనుకునేవరకు సాధించాలి. రంగం రసహీనంగా ఎక్కడవున్నా మళ్ళా దాన్ని సంస్కరించటానికి వీలులేదు. ఎడిటింగులో సంస్కారం చెయ్యటానికి అంతగా ఈషాటుకు అవకాశం లేదుగనుక మంచో చెడ్డో నీవుచేసింది చేసినట్టుగా నిలిచిపోతుంది. కనుక జాగ్రత్తగా రిహార్సలు వేసుకోవాలి. ఇందులో నటీనటులకంటె ఛాయాగ్రాహకుడు ఎక్కువ రీహార్సలు వేసుకోవాలి. కెమెరాఫోకస్ మార్చుకోవలసిరావచ్చు, టిల్టుచేయవలసిరావచ్చు. తననీడను, కెమెరానీడను, బూమ్‌నీడను, మైక్రోఫోన్‌నీడను, నటీనటులనీడలను, ఫిలింలోపడకుండా చూచుకోవాలి.

ఈషాట్ తీసేటప్పుడు కెమెరాను రబ్బరుటైరులువేసిన చక్రాలుగల ట్రాలీమీద వుంచాలి. ఈట్రాలీని అటూఇటూ తోసేటప్పుడు దడదడా కదలిక రాకుండా చెయ్యాలి. స్టూడియోలో తీసేటప్పుడు ఫరవాలేదుగాని, నూడియోబయటతీసేటప్పుడు జాగ్రత్తగావుండాలి. గతుకుడు

నేలవుంటే వీల్లేదు. ముందుగా నేలను చదునన్నా చెయ్యాలి. లేదా బల్ల చెక్కలైనా పరచాలి.

ఈ ట్రాలీచక్రాలు యేమాత్రం ధ్వని చెయ్యగూడదు. లేకపోతే అదికూడా ఫిలింలో రికార్డవుతుంది.

(9) ప్రవేశనిష్క్రమణాలు:- రంగంమీద పాత్రలు ఎటుప్రవేశించాలో, ఎటు నిష్క్రమించాలో జాగ్రత్తగా చూచుకొంటూ వుండాలి. లేకపోతే కథ అర్థం కాకుండా అగమ్యగోచరమై పోతుంది. ఒకొక్కప్పుడు.

(10) షూటింగు చేసేటప్పుడు ఎడిటింగ్ మాట గుర్తుండాలి. లాంగ్ షాటులు, ఒకేషాట్ చాలాకాలాన్ని తీసుకునేవీ, తీసేటప్పుడు, కావలసినదానికంటే కొంచెం ఎక్కువ అడుగుల ఫిలిం తీసుకోవాలి. అల్లా చేస్తే ఎడిటరు మధ్యమధ్య కొంత కత్తిరించి ఇతర రంగాల్లో షాటులు అక్కడక్కడ వెయ్యటమో, క్లోజవులు, చూపించడమో, ఇన్సర్టులు చూపించటమోచేసి దానిలోకి నూతన శోభల్ని తేవటానికి అవకాశం వుంటుంది. అల్లా ఎడిట్ చెయ్యటానికి అవకాశాన్ని ఇస్తే ఏరంగమూ విసుకు జనించనివ్వదు. షూటింగు చేసేటప్పుడు ఎడిటింగు మాట కొంచెం జ్ఞప్తివుంచుకోవాలి.

(11) కెమెరా వీలైనంత చేరువలో వుండాలి:— కెమెరాను దృశ్యానికి వీలైనంత చేరువలో వుంచాలి. మంచి చిత్రాన్ని తయారు చేయటానికి ఇది ఒక ముఖ్యసూత్రం. కెమెరావాడు డైరెక్టరును మోసం

చేసేదిక్కడే. అతగాడికి దూరంగావుంటే పని తేలిక-నటీనటులన్నీ ఆఫిలిం ఫ్రేములోకి తేలికగా ఇముడ్చుకొనగలుగుతాడు, అట్టే యాతనపడకుండా. అందుకని దూరంగా వుంచటానికి యత్నించుతాడు. డైరెక్టరు మరీ పిచ్చివాడనితోస్తే 'ఇక్కడనుంచే తీయాలండి' అంటాడు. కొంత గడసరి అని తెలుసుకుంటూడా వాడికి ఈక్రిందచెప్పిన టోంపా కొడతాడు-3 అంగుళాల లెన్సువేసి 'రండి కెమిరా దృశ్యాన్ని చూడండి' అంటాడు. డైరెక్టరు చూచుకుంటాడు. 'బాగానేవుంది' అనుకుంటాడు. అతడు కాస్త వెనక్కు తిరగ్గానే మళ్ళీ 2 అంగుళాల లెన్సు వేసేస్తాడు. షూటింగు చేస్తాడు. తీరా షాటులు ఎడిటింగులో చూచుకుంటే నిస్తేజంగావుంటాయి. కనుక దృశ్యానికి కెమిరాను నీవైనంతచేరువను వుంచేటందుకు ప్రయత్నించుతూ వుండాలి. లా. షా. లుగా తీసుకోటం చాలా. తేలికేగాని పాత్రలు సన్నిహితంగా వున్నచోట్ల లా. షా. లు చాలా అసహ్యంగా వుంటాయి.

(12) అంకారంభం:— అంకారంభంలో లాంగ్ షాట్ తీయాలంటూరు చాలామంది డైరెక్టర్లు. ఇది చేసికంటే మనం కథలో ఎక్కడున్నామో ప్రదేశమెక్కడిదో విపులంగా తెలిసేటట్టుగా చెయ్యటానికి అనివారి వాదన. ఈభావాన్ని సవిమర్శకంగా చూస్తే కొన్ని యిబ్బందులు పొడకడతై. (i) ప్రతి అంకానికి ముందుగా లాంగ్ షాట్ తీయాలంటే మనకు వీలుకలుగదు. (ii) ఒకవేళ అలా చేయగలిగినా ఆదృశ్యంలో చూపబోయే వివిధభాగాలూ చూపటానికి అవకాశం వుండదు. (iii) ఒకవేళ అవకాశాన్ని కల్పించుకున్నా ఆషాట్ నిస్తేజంగావుంటుంది. ఇట్టేదాన్ని మరచిపోతాం. కనుక తప్పకుండా అంకారంభంలో (In the beginn-

ing of every Sequence) లా షా. వుండాలనే భావం అంత ప్రశస్తమైనదిగా తోచదు, పైగా-కథను నడపటంలోనే క్రమక్రమంగా దృశ్యాన్నంతా విపులీకరించడంలోనే చాలా అందంవస్తుంది. కథకు బిగువు రసైక్యతా సిద్ధించుతుంది. కాదుకూడదు అల్లాంటిషాటు వుండాలి, అనుకుంటే లా. షా. కంటే ట్రాకింగుషాటు తీస్తే అందంగావుంటుంది.

(13) ఇన్సర్టు:— ఒకమనిషి ఒకవుత్తరం చదువుతూన్నట్టూ, చదివి చివరకుదాన్ని చింపినట్టు చూపించాలనుకోండి, ఈవుత్తరాన్ని ఇ[illegible]గా చేస్తాం. అంటే దృశ్యం అంతాఆవుత్తరమే చూపించుతాం. అల్లాంటప్పుడు చాలాజాగ్రత్తగా తీయాలి. ఇది అంత తేలికైనపనికాదు ప్రేక్షకులుచదువటానికి వీలయేటట్టు దాన్ని 'షూటు' చెయ్యాలి. సరియైన కెమేరా ఫోకస్‌లోవుంచాలి, ద్యోతమానంగా. ఆకాయితాన్ని పట్టుకున్న చేతులను ఎంతో స్వాభావికంగా చూపించాలి. వాటిని చక్కగావుండేటట్టు చెయ్యాలి. తరువాత గబగబా కాయితాన్ని చింపేటప్పుడు, ఆచలనంలో ఆచేతులు దృశ్యంయొక్క ఆవరణల (Frame) లో నుంచి బయటకి పోకుండాచెయ్యాలి. ఈషాటును ఆవ్యక్తి భుజాలమీదుగా కెమేరానుండైనా తీయాలి, లేదా కెమేరాను తలక్రిందుచేసి పైనుండైనా తీయాలి.

(14) క్లోజపులు:— క్లోజపులు తీసేటప్పుడు నటీనటకులు కొత్తవాళ్ళైతే కొంచెం యాతనబెడతారు. దృశ్యంయొక్క ఆవరణలో సరిగా వుండరు. ఇటూ అటూ కదిలి ఆ ఆవరణలోనుంచి బయటికి పోతారు. మళ్ళా తిరిగి ఇంకోసారి షూటు చెయ్యాలిసివస్తుంది. కొంత అనుభవం వున్న నటీనటకులైతే అంత ఇబ్బందిపెట్టరు. వాళ్ళకు అనుభవమైవుంటుంది.

ఇచ్చేకాదు, కాంతిపరిసరాలన్నీ కూడా వాళ్ళు అనుభవం చేసుకోగలరు: 'ఇక్కడ ముక్కుమీద కాంతిచాలటంలేదు, ఇక్కడ బుగ్గమీద ఎక్కువ కాంతి పడుతోంది' అని వాళ్ళు తెలుసుకోగలరు.

క్లోజప్పులలో సంచలనాన్ని నటీనటులు అనుభవం చేసుకోవాలి. ఒక నలుచదరంగా వుండే విగ్రహంముందు నిల్చోవాలి. కుడివైపునుంచి ఎడంవైపుకూ ఎడంనుంచి కుడివైపుకూ చూస్తూంటూ తలను అటూ ఇటూ తిప్పాలి. తరువాత తలతోపాటు శరీరాన్నికూడా తిప్పిచూసుకోవాలి. ఆతరువాత అప్రదక్షిణంగా తిరిగియథాస్థానానికివచ్చి చూసుకోవాలి. ఒక్కముఖాన్ని క్లోజప్ తీయాలంటే నటకులు తమపాదాల్ని ఎంత స్వాధీనంలో వుంచుకోవాలో ఇందులో తెలుస్తుంది.

(15) డైరెక్టరు నటీనటులు :

నటీనటులకు రంగాన్ని బాగాఅర్థంచేసి వాళ్ళను అందులో చూపించవలసిన అభినయాన్ని సమగ్రంగా విపులంగా అర్థం చేయలేకపోతే అతనికి డైరెక్టరనేపేరు నేతిబీరకాయలాంటిది. నిజంగా డైరెక్టరు సినేరియోలో బాగా జాగ్రత్తపడ్డవుంటే సినేరియో అంతా అతని మేధస్సులో ద్యోతమానంగా అద్దంలో కట్టినట్లుగావుంటే, అతను అంతగా యాతన పడనక్కరలేదు. నటీనటుల్ని యాతన పెట్టనక్కరలేదు.

సెట్టు తయారుచేసిన్న, కెమేరాను దానిస్థానంలో వుంచి, నటీనటుల్ని రంగంమీదికి ఎక్కించి రిహార్సలు చేసేటప్పటికి కొంత యిబ్బందివస్తుంది. కెమేరాలోంచి చూస్తే సరిగా తనమనస్సులో వున్న ప్రతిమకు కించిత్తుమార్పుగావున్నట్టు తోస్తుంది, ప్రతిస్పష్టంగా లేదనిపిస్తుంది. డైరెక్టరుకు దీంతోగుండె దమ్ములేని డైరెక్టరైతే, మతిపోతుంది. ఆలాంటప్పుడు డైరెక్టరు మన

మనస్సు చాలా స్థాయీభావంలో వుంచుకోవాలి. కంగారు పడకూడదు. ఇట్లాంటప్పుడు సీనేరియోకు వీలైనంత ప్రతిసృష్టిగా తయారు చెయ్యాలి, ఆషాట్‌ను. ముక్కకి ముక్కగా లేదని కంగారుపడ్డ లాభంలేదు

ఇట్లాంటప్పుడే డైరెక్టర్లు ఫిలిములు తగలవేస్తారు. కంగారుపడిసినేరియోను పూర్తిగావిడిచేసి పునఃసృష్టి చెయ్యటానికి ప్రయత్నించుతారు. ఇట్లాంటప్పుడు రసైక్యతను చెడగొట్టుకుంటారు. ఎడిటింగు చెయ్యాలిసి వచ్చేటప్పటికి ఆషాట్ చాలా అసందర్భంగా తయారవుతుంది.

ఆరంగంలోఏమివుండాలో డైరెక్టరుకు తెలిసివుండాలి. కచ్చితంగా, దాన్ని తన శక్తికొలదీ ఆషాట్‌లో ద్యోతమానమయ్యేటట్టు చెయ్యాలి.

డైరెక్టరు రంగంమీద ఎంతో శాంతంగావుండాలి, నటీనటులు మడ్డిబుర్రలుగావుండి చంపుకు తింటున్నాసరే కోపం అనేది ఎప్పుడూ రాకూడదు. ఓర్పు చాలా అవసరం. కోపంగనుకవచ్చిందో అంతా అవకతవక చేసివేసుకుంటాడు. తిట్టి, దురుసుగా మాట్లాడి నటీనటుల మనస్సులను నొప్పించకూడదు. దానివల్లచాలా చెడువుంది. డైరెక్టరు నిజంగాప్రపంచ జ్ఞానం వున్నవాడైతే నటీనటుల్ని ఎప్పుడూనొప్పించడు. వాళ్ళు తమ వ్యక్తిత్వాన్ని బొత్తుగా చంపేసుకున్నారా ఫిలిం నీరసమైపోతుంది. గౌరవంగానూ, దయగానూ వాళ్ళతో మాటలాడుతూవుండాలి. ఫిలిం తయారైనతరువాత ఈనటకుడు ఇలాపాడుచేశాడేమిటండీ? అంటే, డైరెక్టరు 'అతగాడు దానిభావాన్ని సరిగా గ్రహించలేదు.' అని చులాగ్గా తప్పుకుంటాడు. ఇది వట్టి తెలివితక్కువ జవాబు. అంతడబ్బు ఇస్తున్నది ఆభావాన్ని నటకుడు గ్రహించేటట్టుగా చేసేటందుకే. అది చేయలేకపోతే ఇంకా డైరెక్షనేమిటి?

స్క్రిప్టును పూర్తిగా నుంచుని పాడికాబుర్లు చెప్పటం కాకుండా ఆ భావాన్ని బాగా తను అభినయించి చూపగలిగివుండాలి.

ఏ పత్రికలోనుంచో ముక్క చదివి వినిపించి 'అభినయించండి' అనటాన్ని పూర్తిగా మాన్పించకూడదు.

ఏ నటీనటులుగాని — ఎంతో అనుభవం గలవారైనా సరే — ఇతరులుగాని డైరెక్టరు వ్యక్తిత్వాన్ని దెబ్బతీసే ప్రయత్నం చేసి, తాము స్వతంత్రించటానికిగాని, ఇతరులను డైరెక్టు చేయటానికిగాని ఎప్పుడూ ప్రయత్నించకూడదు. మన తెలుగువాళ్ళలో అనవసరంగా ఈ తెలివితక్కువ ఒకటి కనిపించుతుంది. దీనివల్ల తటపటాయింపు తప్పకుండా బయలుదేరుతుంది. దాంతో అంతా అవకతవక.

వేషధారణం చేసుకున్న తరువాత నటీనటుల్ని రంగం మీదికి తీసుకొస్తాం. అప్పుడు వాళ్ళను తెగ చాదస్తంగా రిహార్సలు చేయించి చంపుకు తినడం చాలా తెలివితక్కువపని. నటీనటులకు దీంతో విసుగెత్తుతుంది. అక్కడనుంచి మందకొడిగా వుండి రంగాన్ని చప్పబడేస్తారు.

వేషధారణం చేసుకున్న తరువాత నటుణ్ణి గంటలతరబడి కనిపెట్టుకుని కూర్చోపెట్టటం చెయ్యకూడదు. వీలైనంత త్వరలో షూటింగ్ చేసి వెయ్యాలి.

(16) షూటింగు మధ్యగా ఆపితే :

ఒక అంశాన్ని షూట్ చేస్తున్నామనుకోండి. కొంతవరకు అయిన తరువాత పని ఆపివేయవలసివస్తుంది. అప్పుడు నటీనటులు వున్న స్థానాన్ని సున్నంతో నేలమీద గీతలుగీసుకోవాలి. ఈ గీతల్ని మళ్ళా షూటింగ్

షూటింగు :

మొదలెట్టేవరకూ జరగనీయకూడదు అలా చేయకపోతే ఏంజరుగుతుంది? కొంచెం స్థానంమారి వేనటకుడుగాని నిలుచున్నాడా ఆనటకుడు ఫిలింలో ఒక్కదూకు దూకినట్టుగా వుంటుంది. ఇది చాలా పెద్దరంగాల్ని షాట్ జేసేటప్పుడు వచ్చేచిక్కు.

[illegible] [illegible]

ఎడిటింగ్

షూటింగు పూర్తికావటంతోటే ఎడిటింగు మొదలు పెడతాం. ఎడిటింగు ఫిలిముకు వెన్నెముక. ఫిలింకు కావలసిన జీవం సగం ఎడిటింగుమీద ఆధారపడివుంటుందని మొట్ట మొదటి ప్రకరణంలోనే చెప్పివున్నాను. ఇంతవరకూ ఎంత జాగ్రత్తగా తయారుపెట్టినా ఎడిటరు దాన్ని ఇట్టే నాశనం చేయగలడు. ఇంతవరకు కొంత కొంత పాడుచేసుకుంటూ వచ్చినా ఎడిటరుదాన్ని కొంతవరకు బాగుచేయగలడు. ఎడిటింగు అనే మాటకంటె నిర్మాణము (Creation) అంటం సమంజసం.

ప్రపంచం అంతా 'మాంటేగ్' (Montage) సూత్రాన్నే అనుసరించుతోంది ఎడిటింగులో. 'మాంటేగ్' అంటే జర్మనుభాషలో కుప్పగా చేయటం, లేకపోతే కూర్చటం అని అర్థం. అంటె ప్రేక్షకుల హృదయాల్ని పుణికి పుచ్చుకోగల జీవకణాల సన్నిటిని ప్రోగుచెయ్యటం — సంపుటీకరించటం. అందుచేత ఎడిటింగును నిర్మాణము అన్నా తప్పులేదు.

రష్యనులు ఎడిటింగుకు చాలప్రాధాన్యం ఇస్తారు. ఫిలిం ఉత్పత్తి చేయటంలో ఈ సంస్కారం చాలా ముఖ్య

మొదటంటానికి సందేహంలేదు. కాని ఇదివుందిగదా అని తక్కినదాన్నంతా దగ్ధం చేసుకుంటూ రావటానికి వీల్లేదు. ఇంతవరకు మనం తయారుపెట్టిన ఫిలిం ముక్కలలోనుంచే గదా మనకు పనికివచ్చే ముక్కలను ఏరుకోవాలిసింది! అసలు పనికివచ్చేముక్కే లేకుండా అన్నీ దగ్ధం చేసుకుంటూవస్తే మనం ఎడిట్ చేయటానికేముంది?

టాకీషూటింగు రెండుమిషనులమీద జరుగుతుంది. ఒకటి శబ్దగ్రాహిణి; రెండవది ఛాయాగ్రాహిణి. ఈ రెండుయంత్రాల మీదా రెండు నెగటీవు ఫిలిములుఅమర్చి వాటిమీద దృశ్యాన్ని, ధ్వనులను షూటింగుచేస్తారు. ఛాయాగ్రాహిణి దృశ్యాన్ని తీసుకుంటుంది. శబ్దగ్రాహిణి ధ్వనులను తీసుకుంటుంది. శబ్దాన్నిగ్రహించిన నెగటీవును సౌండు ట్రాక్ (Sound Track) అంటారు. రెండవదాన్ని అభినయం [Action] అంటారు. ఫిలింయావత్తూ ఎడిటింగు పూర్తైనా, కాపీలుతీయటానికి పూనుకునే టంతవరకూ ఈ రెండుముక్కలనూకలిపి ఒక్కఫిలిముగా ప్రింటుచెయ్యరు సాధారణంగా. ఇక మనం ఎడిటింగు తతంగాన్నికొంచం పరిశీలించుదాం.

ఎడిటింగ్ గదిలో సాధారణంగావుండే మెషినులు, సామానులు:—

1. హెడ్‌ఫోన్ మూవ్యాలా
(Head - Phone - Moviola)

2. డిస్కు వైండరులు
3. ఫిలింముక్కలు వేలాడవేసే రాకులు (Racks)
4. బిన్‌లు [Bins]
5. కత్తెరలు
6. రంగుపెనసళ్ళు
7. కంటిన్యూయిటీనోట్సు
8. కథాసంఘటన
9. సినేరియో
10. షూటింగుచేసేటప్పుడు ఎడిటరు తీసుకున్ననోట్సు
11. డైరెక్టరు ఇచ్చిన అభిప్రాయాలు
12. శబ్దగ్రాహకుడు, ఛాయాగ్రాహకుడు ఇచ్చిన అభిప్రాయాలు
13. రెండమగులబద్ద
14. క్లిప్పులు
15. రబ్బరుతాళ్లు
16. ఫిలిం నంబరింగుమిషను
17. డెస్కులైట్లు
18. ఫిలిం సిమెంటు
19. కటింగుబెంచి
20. గుండుసూదులు

ఇంకా చిల్లరసామానులుకూడా కొన్ని అవసరం కావచ్చును.

ఎడిటరుకు ఒక అసిస్టెంటు వుండాలి. నెగెటివులు సర్దుకొనేటందుకూ, విప్పేటందుకు, మళ్ళా చుట్టుతూ వుంచేటందుకూ, ఆఫిలిములతో యాతనపడలేక చికాకుపడి ఎడిటరు డైరెక్టరునూ, శబ్దగ్రాహకుణ్ణీ, ఛాయాగ్రాహకుణ్ణీ, నటీనటుల్నీ బూతులుతిడుతూవుంటే అవన్నీ వినేటందుకూ. అసిస్టెంటు వీటిని తనలోతను జీర్ణం చేసుకోవాలిగాని, మళ్ళా బయటికి జారవేయకూడదు.

తెల్లవారేటప్పటికి క్రితంరోజు షూటింగు చేసిన నెగెటివులు యధావత్తూ లేబరేటరీలో డెవలప్ చేసి పంపుతారు ఎడిటింగురూములోకి. హెడ్‌ఫోను మూవియోలామీద వేసి నెగెటివును చూసుకుంటూ వింటారు. తరువాత సింక్రొనైజేషన్ చేస్తారు.

సింక్రొనైజేషన్.

సింక్రొనైజేషన్ అంటే యేమిటి? ఈ ఇంగ్లీషుమాటకు ఒకదానితో ఒకటి సరిపోవునట్లు చేయుట అని అర్థం. ఇక్కడలా సరిపోవలసినవి ఏమిటి? సౌండుట్రాక్ — అభినయం తీసిన నెగెటివు. అంటే కెమేరా నెగెటివు— సౌండు నెగెటివు. ప్రతి ఒక్క కెమేరా నెగెటివుకూ దానికి సంబంధించిన సౌండు నెగెటివు వుంటుందిగదా. వీటిని ఒకదానితో ఒకటి సరిపోయేటట్లు చేస్తారు.

ప్రతిపాటుకూ ముందు 'క్లాప్' కొడతామని చెప్పి వున్నాం. క్లాప్పుకొట్టడం అంటే యేమిటి.

షుమారు అడుగు పొడవు వుండే రెండు కొయ్యముక్కలు తీసుకోండి. ఇవి నాలుగుపలకలుగా వుండాలి. ఒక వేపున బందు వేసి ఈ రెండు ముక్కలనూ ఒకదానితో ఒకటి తాపటం చెయ్యండి. ఇల్లా తయారుపెట్టినదాన్ని క్లాప్(Clap) అంటారు. అప్పుడు ఈ రెండుకొయ్యముక్కలనూ చెరొక చేత్తో పట్టుకొని దడాలున ఒకదానికి ఒకటివేసికొడితే శబ్ద మవుతుంది. దీన్ని క్లాప్ కొట్టడం అంటారు. ప్రతిపాటుకూ ముందు క్లాప్పుకొడతారు. ఈ క్లాపుకూడా ఫిలింలోపడుతుంది. ఆ కలసినప్పుడయ్యే ధ్వనిని శబ్దగ్రాహిణి లాక్కుంటుంది. ఈ రెండుగుర్తులు పాటుయొక్క ఆరంభాన్ని చెబుతాయి.

సింక్రొనైజు చెయ్యటానికి ఈ ఆరంభచిహ్నాలే ఆధారం.

యాక్షనుఫిలిమూ, దానికి సంబంధించిన సౌండుఫిలిము తీసుకొని వాటిమీదవున్న ఈ అరంభచిహ్నాల్ని ఒకదానితో ఒకటి కలుపుతారు. ఈ రెండు గుర్తులూ సరిసమానంగా ఎప్పుడు ఏర్పాటుచేస్తారో తక్కినదంతా సరిసమానంగానే వుంటుంది — కెమేరా, రికార్డింగు మెషనూ, ఒకే వేగంతో నడుపుతారుగనుక. ఇలా సింక్రొనైజుచేసిన ఫిలిములను, సినిమాచక్రాల(Spools)కు చుడతారు, వైండరుమీద. అప్పుడు సింక్రొనైజుచేశాం ఈపాటు అంటారు.

ఫిలిం నంబరింగు మిషనువుంటుంది. అంటేవరుసగా అంకెలు వేసే మిషను అన్నమాట. దీనితో సింక్రొనైజు చేసిన ఈరెండుఫిలింముక్కలకూ అడుగడుగుకూ నంబరింగుచేస్తారు. దీనివల్లనాలా ఉపయోగాలున్నాయి. ఏఅడుగుకు ఆఅడుగు సింక్రొనైజు అయ్యేస్థానాన్ని తెలుపుతుంది. ఎడిటింగుకు చాలాసులభముగావుంటుంది. అలాసింక్రొనైజుజేసుకుని షాటు తరువాత షాటు ఫిలిం చక్రాలకు చుట్టివేసుకుంటూరు. వీటిని 'మూవియోలా' మీదవేసి చూసుకుని, ఇందులో పనికివచ్చే షాటులేవో తీసిపారవేయవలసినవేవో వ్రాసుకుంటూరు. తీసివేసిన షాటులన్నీ చుట్టలుచుట్టి, రబ్బరుతాళ్ళతో కట్టాలి. ఏషాటునంబరు ఆచుట్టమీదఅంటించి ఒక పెట్టెలోజాగ్రత్త చేయాలి. ఆపెట్టెమీద ఫిలిం పేరున్నూ, తీసివేసినషాటులు అనిన్నీవ్రాసి అవతలవుంచాలి. వీటిని పాడుచేయకూడదు. వీటితో అవసరంవస్తుంది. ఒకవేళమీరు పనికివస్తుందనుకున్న షాటుసరిగా కథలో ఇమడకపోతుందనుకోండి, మీరుపనికి వస్తుందనుకున్న షాటులో మొదటిభాగముకంటె తీసివేసిన దాంట్లో మొదటిభాగం బాగావుంటుందనుకోండి, కథ ఇంకా కొంచెం పొడిగించవలసి వస్తుందనుకోండి,క్లోజపులు అవిఇచ్చి— అలాంటప్పుడల్లా మళ్ళావీటిని ఉపయోగించు కోవచ్చును. ఇంకా అవకాశంవుంటే ఒకపుస్తకం తీసుకొని అందులో ఎక్కడ, ఏషాటు, ఎందుచేత బాగులేదో వ్రాసుకోండి.

ఇక పనికివస్తాయన్న పాటులను ఏమిచెయ్యాలంటే నంబరింగు పూర్తియైన తరువాత వీటి చివర్లు, మొదళ్ళూ అంత్యారంభ చిహ్నాలతో సహా కత్తిరించివేసుకుని సింక్రొనైజరుమీద చుట్టుకోవాలి. సింక్రొనైజరంటే మరేమీ లేదు. సాధారణమైన వైండరుమీద ఒక చక్రానికి ఫిలిం చుట్టడానికి వీలుంటుంది. దీనికి జమిలు చక్రాలుంటాయి. రెండు చక్రాలమీదా ఒకదానిమీద యాక్షన్ ఫిలిమూ, రెండోదానిమీద సౌండుట్రాకు చుడతారు.

ఇలా చివళ్ళూ మొదళ్ళూ, క్లాపుమార్కులతోసహా కత్తిరించివేసి, ఒక పాటుకు ఇంకొకపాటు అంటించి తీసుకొని సింక్రొనైజరుకువున్న జమిలుచక్రాలమీద చుట్టివేస్తారు.

కత్తిరింపు :

ఇక ఒకొక్క అంకాన్నే [Sequence) మూవ్యులా మీద మళ్ళా చూసుకోవాలి. మూవ్యూలా ఇంచుమించు ప్రొజెక్టరుచేసే పనిచేస్తుంది. కాని కించిత్తు భేదంవుంది. ప్రొజక్టరు ఫిలింలోనుంచి బొమ్మను బయలుదేరదీసి పెద్దదిగా ఇంకొక తెరమీద పడేటట్టు చేస్తుంది. ఇది అలా కాకుండా భూతఅద్దంద్వారా ఫిలింలోవున్న బొమ్మనే పెద్దదిగా కనపించేటట్టు చేస్తుంది.

అలాచూసుకుని, సినేరియో, కథాసంఘటన, డైరెక్టరు అభిప్రాయాలూ, కెమెరామాను అభిప్రాయాలు, సౌండు రికార్డిస్టు అభిప్రాయాలూ ముందుబెట్టుకుని ఎడిటింగ్ ప్రారంభించాలి.

ఎడిటింగుచేసేటప్పుడు ఎడిటింగుబెంచి ఉపయోగించటం మంచిది. ఎడిటింగుబెంచికి ఒకవైండరుఅమర్చి వుంటుంది. దానికింద ఒకఅద్దంవుంటుంది. దానిఅడుగున ఒకఎలెక్ట్రిక్ దీపంవుంటుంది. దీనిసహాయంతో ఫిలింబాగా స్పష్టమానంగా కనుపించుతుంది.

ఎడిటింగు చేసేటప్పుడు ఫిలిం ఎలా కత్తిరించాలి? ఫిలిం వరసని బొమ్మలుగా వుంటుందిగదా! ఒకొక్క బొమ్మకు ఇరుపైపులా నాలుగేసి బెజ్జాలువుంటాయి. రెండవ బెజ్జానికీ మూడవబెజ్జానికీమధ్య కత్తిరించాలి. సౌండుమీదా అంతే. మళ్లా అంటించేటప్పుడు రెండేసిబెజ్జాలు అతుకులో పడిపోతవి. అంటే ప్రతిఅంటింపులోనూ నాలుగు బెజ్జాలు తగ్గిపోతాయి అన్నమాట. అంటే ఒకబొమ్మతగ్గిపోతుందన్న మాట. దీనివల్లబొమ్మమీదకి అతుకురాకుండా వుంటుంది. సింక్రొనైజింగు చెడిపోకుండావుంటుంది.

డబ్బింగు (Dubbing):— అంటే కొత్తశబ్దములను మళ్ళా రికార్డుచేసి పాతసౌండ్ట్రాకుకు కలపటమన్నమాట.

ఇలా కలపటానికి రెండుకారణాలు. (1) పాటులుతీసేటప్పుడు అన్నీ ఒకేసాంద్రత (Density)లో తయారుకావు. యాక్షన్ ఫిలింకుమటుకు ప్రింటింగులో ఆసాంతం ఒకేసాంద్రత వచ్చేటట్లు చెయ్యవచ్చు. కాని సౌండ్‌ట్రాకుకుమటుకు అలావీల్లేదు. మనకు కావలసిన ట్రాకును మనకు కావలసిన సాంద్రతతో తిరిగి మళ్ళా రికార్డుచేసుకోవాలి. ఆక్రొత్తట్రాకును మళ్ళా యాంక్షన్ పిలింతో సింక్రొనైజుచేసుకోవాలి.

(ii) సౌండుట్రాకుమీద క్రొత్తధ్వనులను చేర్చవలసివుంటుంది. ఫిలిం షూటింగుచేసేటప్పుడు సహాయధ్వనులూ, వగైరా ఏమీతీయరు. వాటినన్నింటినీ తరువాత అంటించవలసిందే. ఒకొక్కప్పుడు నాలుగేసిసౌండుట్రాకులనుకూడా చేర్చవలసిరావచ్చు.

ఎడిటింగు :

ఎడిటింగుకూడా ఒక కళగనుక దాన్ని కొన్నికుంచి తాళైన సూత్రాలతో బంధించటానికివీలులేదు. ఇదమిద్ధం, ఇలా కత్తిరించాలి అని యెవరూ చెప్పటానికి వీలులేదు. ఇది కేవలం అనుభవంమీదా, కళావిజ్ఞానంమీదా ఆధారపడివున్న విషయం. ఎడిటరు శిల్పి, అతడు యెలా తయారుచేయాలంటే ఆఫిలిం అలా తయారవుతుంది.

ఎడిటింగు చేసేటప్పుడు ఎడిటరు ముఖ్యంగా మనస్సులో ఉంచుకోవలసిన సంగతులను కొన్నిటిని క్రింద పొందుపరుస్తాను.

1. కథాభాగం ఎక్కడ ఏవిధంగా జరుగుతోందో జాగ్రత్తగా ఫిలింలో కనిపించేటట్లు చెయ్యాలి. డైరెక్టరు లాంగుషాటుగాని, ట్రాకింగ్ షాటుగాని తీసి ఆ సెట్టునంతా ప్రత్యక్షమానం చేస్తాడు. ఒకొక్కప్పుడు అలా చూపించకపోతే కథ అయోమయం కావటానికి ఆస్కారం వుంటుంది. ఆ విషయం తెలుసుకోకుండా కథాభాగానికి ఇదేమీ సహాయం చేయటం లేదు అని గుడ్డిగా కత్తిరించితే దాని అందం చెడుతుంది.

2. వేలకు వేలు ఖర్చు పెట్టి వాటిని ప్రేక్షకులకు చూపించాలనే ఉద్దేశ్యంతో తయారు పెట్టిన సెట్టు సీనులను అయినకాడికి చేతికి వచ్చినట్లు కత్తిరించివేస్తే వేలకు వేలు వృథా చేసిన వాడవౌతావు.

3. ఒక షాటును కత్తిరించేటప్పుడు నీవు ఏమి చేయబోతున్నావో ముందుగా సావధానంగా ఆలోచించుకొని సరియైన నిర్ధారణకు వచ్చిన తరువాత మరీ కత్తిర తీసుకో.

4. డైలాగు ఉన్నా, యాక్షనూ సింక్రనైజు కాకుండా నడుస్తుంటే - షాండుటాక్రకు కత్తిరించి దాన్ని సింక్రనైజు చెయ్యటానికి ఎంత అవసరమో అంత పొడుగు ఖాళీ ఫిలిము అంటించు.

5. సౌండును కత్తిరించేటప్పుడు సరిగ్గా మాటలయిన వెంటనే కత్తిరించుకోవాలి. ఎందుచేతనంటే శబ్దం పూర్తిగా వచ్చి వేసినతరువాతకూడా, కొద్దిగా ఫ్రేములు కిరి అభినయాన్ని చిత్రించుతూ వుంటాయి. వాటినికూడా కత్తిరించి వేసుకుని కుదింపును తేవచ్చు కథకు. కానిమాట్లాడినతరువాతకూడ ఆపాత్ర ముఖచిహ్నాలను ప్రదర్శించాలనుకున్న చోట్లమటుకు అలాకత్తిరించకు.

6. డైలాగును కత్తిరించుతామనుకోండి. ఆడైలాగుకు వెంటనే మళ్ళా డైలాగు అంటించకూడదు. కొన్ని ఫ్రేములు నిశ్శబ్దములను వేయాలి. వేయకపోతే సింక్రనైజేషను లో అవకతవకవస్తుంది; అదీగాక ఒకదాంతో ఒకటి అంత త్వరగా చేరిస్తే ప్రేక్షకహృదయం ఫిలింతో అలా పరుగులుతీయలేదు. యాక్షనుపిక్చరు కొద్దిగా ఫ్రేములునడిచిన తరువాత సౌండ్ ప్రారంభించాలి.

7. పాత్రలకు క్లోజప్పులు వేయవలసివచ్చినచోట దృక్కోణం యెటునుంచి యెటువేయవలసి వుంటుందో సరిగా చూడండి. క్లోజప్పును ఇటువైపునుంచి అటువైపుకు తీస్తే అంటించితే దానికి ఒక అద్భుతమైన శక్తివస్తుంది ఒక్కొప్పుడు. మరొకప్పుడు తప్పుడుతడకై, యాక్షనేమిటోకూడా అర్థంకాకుండాపోయి మూలచ్ఛేదం జరుగుతుంది.

8. స్టంటుహాస్యను చూపిస్తున్నామనుకోండి. అం దులో వొకడి శరీరంలో యేభాగం ఆ స్టంటులో ప్రాధాన్య తను వహించుతుందో అది దృశ్యంలోనుంచి అంటే ఫిలిం ... బయటికిపోతే యేమిచేయాలి? అప్పుడు ఆ ... యేబల్లకో తగిలినట్టుగా కృత్రిమశబ్దాన్ని ... చాలాబాగావుంటుంది. ఇది ఒకరూలు కాదు, ...

9. ... భాగావుండి చెప్పినవిషయాన్నే మళ్ళీ ... గావుంటే దాన్ని కత్తిరించి ముక్తసరిగా పర్యా ... చేమో చూడు- వీలువుంటే.

10. కథకు 'కుదింపును' తేవాలి. కాని ప్రభావ ము ... అయోమయంగా అర్థంచేసుకోవాలిసిందిగా వుంచకు.

11. ... లు, సూపర్ ఇంపోజులు, మిక్సులు, ... క్రొత్తవి చొప్పించవలసి వచ్చినపుడు వెనసలుతో ... దుకు మూడు ఒకపనిచేస్తే మంచిది.

(i) ... లు (ii) ఫేడ్ఇన్ (iii) ఫేడ్ఔట్ (iv)సూపర్ ... (v) మిక్సు అని ఈ అయిదురకాలూ చిన్న చిన్న ... అచ్చువేయించి వుంచుకో, చాలాఫిలి ... పోయేటట్టు. ఇవి పరిశుభ్రంగా వుంటాయి. ... ంది.

12. ఎడిటరుకు చాలా స్థాయీభావం వుండాలి. కంగారుపడటం ఎప్పుడు ప్రారంభించుతాడో ఇక అన్నీ అవకతవకలే చేస్తాడు. అతడా ఫిలుమును నాశనం చేశాడన్న మాటే.

సరే ఇలా కత్తిరింపు పూర్తి అయిన తరువాత మళ్ళా ముక్కలన్నింటినీ ఒకదాని తరువాత ఒకటి అంటించుకుని సింక్రొనైజింగు వైండరుమీద రెండు చక్రాలకు రెండు నెగెటివ్‌లూ చుట్టుకోవాలి.

డైరెక్టరును పిలుచుకువచ్చి ఈ తయారైన ఫిలిమును ఇద్దరూ కలసి మూవ్యోలామీద మళ్ళా చూసుకోవాలి. ఇంకా యేమైనా మార్పులు చేయవలసివుంటే వాటిని వ్రాసుకొని, ఆసవరణలు చెయ్యాలి.

ఇప్పుడు ఈ రెండుఫిలిములనూ లేబరేటరీకి పంపుతారు. అక్కడ వీటి రెంటినీ ఒకదానిమీదకలిపి అచ్చువేస్తారు. దానినుంచి తరువాత కాపీలు ప్రింటుచేసుకుంటారు.

ఈ సౌండుట్రాకూ, నెగెటివ్ ఫిలిము కలిపి ప్రింటింగు చేసేటప్పుడు సౌండుట్రాకుకున్నందు షుమారు 19 2/3 ఫ్రేములు ముందుగా ఫిలిముఅంటించి సరిసెట్టింగు చేయవలసివుంటుంది. దీనికి కారణమేమిటి? ప్రొజెక్టరులో బొమ్మ కనుపించేచోటికి

[illegible] సుమారు 16 2/3 ఫ్రేములవారంగా ధ్వనిని [illegible] కాలం ఉంటుంది.

[illegible]:— సైలెంటు చిత్రాలకుగాని "టాకీ"కి [illegible] ఒక పరిపాటి అయిపోయింది. ఇదివరకటి [illegible] వచ్చిన కొత్తల్లో ఎడిటు చేయటానికి [illegible] తెలియక తెరముఖాలు వేశారుగాని ఇప్పుడు ఆ పె [illegible] అభివృద్ధిలోకి తెచ్చారు. ఎడిటింగు ఫిలిముకు [illegible] అది మళ్ళా ఇంకోతూరి చెబుతున్నాను.

ఫొ టో గ్ర ఫి

ఫొటోగ్రఫీ అంతా కాంతికిరణాలు కొన్ని రసాయనిక పదార్థముల (Chemical compounds) మీద కలిగించే రసాయనిక పరిణామంమీద, అంటే మార్పుమీద ఆధారపడి వుంది. అల్లాంటి మార్పువచ్చినప్పుడు ఆరసాయనికపదార్థానికి పూర్తియైన మార్పువచ్చి కొత్తపదార్థంగా ఏర్పాటవుతుంది. దానికికొత్తగుణాలువస్తాయి. ఉపమానంగాఏదైనా రజితసంబంధియైనక్షారాన్ని తీసుకోండి. దానిమీద కాంతికిరణాన్ని ప్రసరించుతాం. తరువాత ఆపదార్థాన్ని ఏదైనా 'డెవలపర్' (Developer)తో కడిగి దాన్ని పునః లోహస్థితికి తేగలం. అంటే రజితస్థితికి తేగలమ్. కాని అల్లా కాంతి ప్రసరణాన్ని ఇవ్వకుండా 'ఆడెవలపర్' నుఉపయోగించినమాత్రాన అల్లాంటి మార్పురాదు. అలాగా, కాంతిప్రసరణంవల్ల అల్లాంటి పదార్థాణువులలో కలిగే మార్పే ఛాయాగ్రహణానికంతా ముఖ్యాధారం. ఛాయాగ్రహణాన్ని మనం తెలుసుకోవాలంటే కాంతికిరణాలనుగురించి మున్ముందు బాగా తెలుసుకోవాలి.

వ క్రీ క ర ణ ము :

సాధారణంగా కిరణం ఋజుమార్గగామి. అంటేతిన్నగా ఒకనిలువుగీతలానే ప్రసరించుతుంది. తలుపులూ, కిటికీలూ

అన్నీ మూసివేశామనుకోండి. ఒక కిటికీతలుపుకు ఒక సన్నని రంధ్రం వున్నదనుకోండి. ఆ రంధ్రం నించికాంతి ఒక నిలువుగీతలా, లోపలపడుతుంది, యెదురుగుండావున్న గోడదాకా. తరువాత గోడమీద ఒక చుక్కగా కనుపించుతుంది. ఆచుక్కకున్నూ కిటికీ రంధ్రానికిన్నీ మధ్యేమార్గాన ఒక ముక్కోణపు గాజుదిమ్మను (glass Prism) పెట్టి ఆ కిరణానికి అడ్డు తగిలామనుకోండి, ఏంజరుగుతుంది? ఋజుమార్గగామియైన ఆకిరణాన్ని వంచి పారవేస్తుంది, ఆదిమ్మ. ఎదురుగావున్న గోడమీద పడవలసిన కాంతి పక్కనున్న గోడమీదపడుతుంది. ఇలాగా వంపుతిప్పటాన్నే వక్రీకరణం అంటాం.

పృ థః క ర ణ ం :

అలా వంపు తిప్పటమేకాకుండా ఆకిరణాన్ని పృదకః రించుతుంది. తెల్లనిచుక్కలాపడవలసిన కిరణం. విసనకర్రలాగువిడి దాంట్లో 7 రంగులుకాన్పించుతాయి, ఇంద్రధనస్సులాగు. ఆరంగులువరుసగా ఎరుపూ, నారింజపండురంగు పసుపుపచ్చా, ఆకుపచ్చా, ఆకాశవర్ణం, నీలిరంగూ, వైలెటురంగూ, ఇవిఏర్పడతాయి. ఇలా ఏర్పడేట్టు చేయటాన్నే పృథఃకరణం అంటారు.

ఇలా పృథక్కరణం జరిగినప్పుడు ఎర్ర కాంతికి ముందూ, వైలెటుతరువాత మరికొన్ని కాంతులు ఏర్పడతాయి. వాటిని మనం కంటితో చూడలేము. కానివాటిలో ఉష్ణమాపకాన్ని (Thermometer) ఉంచితే పాదరసం పైకెక్కుతుంది. అదేవిధంగా ఛాయాగ్రాహిణికూడా అట్లాంటి కాంతులకు మార్పును సూచించుతుంది.

కాంతి:—ఈవిషయాన్ని యింకా బాగా అర్థంచేసుకోవాలంటే కాంతి (Light) నిగురించి మనం కొంత తెలుసుకోవాలి. కాంతికూడా సాధారణంగా ఏదైనా పదార్థం మండేటప్పుడు ఉత్పత్తిఅయ్యే ఒకశక్తి (energy). ఈకిరణాలు తరంగాలుగా ప్రసరించుతాయి. ఒక చెరువులో రాళ్ళు విసురుతామనుకోండి. ఆబెడ్డపడేచోట తరంగాలుపుట్టి చెరువంతా వ్యాపించుతాయి. ఆలానే కాంతి శక్తి పుట్టేచోటు నుంచి దాన్ని ఆటికట్టేవరకూ తరంగాలుగా ప్రసరించుతుంది.

ఈకాంతితరంగాలు సెకండుకు 186,300 మైళ్ళవేగంతో ప్రయాణంచేస్తాయి. ఇది ఆకాంతియొక్క రంగునుబట్టికూడా మారుతూవుంటుంది. హార్మోనియం వాయించేటప్పుడు పుట్టేధ్వని తరంగాలనడక శృతులనుబట్టి మారినట్లు.

వివిధాలైన పదార్థాలునుండివచ్చేటప్పుడు వివిధరంగులలో కాంతులు బయలుదేరుతాయి. అవి వివిధాలైన రంగులు కలిగివుంటాయి.

ప్రశ్న: ఇదంతా ఎందుకు చెప్పవలసి వస్తుందంటే తెల్లగా కనుపించే కాంతి చాలావర్ణాల కూడిక అని తెలియచెప్పటానికి.

ఒక అట్టచక్రం తీసుకోండి. దానిమీద ఏడురంగులూ ఒకదానితరువాత ఒకటి ఉండేటట్లు గీయండి. మధ్యగా దబ్బనం గుచ్చి గిర్రున చక్రాన్ని తిప్పండి. ఆరంగులన్నీ కనుపించకుండాపోయి ఒక తెల్లరంగే కనుపించుతుంది.

తెల్లరంగుమీద ఏరంగుకిరణాన్ని వేసినా దాన్ని పరిసరించలేదు. కాని తక్కినరంగులమీద అలాకాదు. నీలవర్ణంమీద వేస్తేఒకనీలవర్ణాన్నే పరిసరించగలదు. తక్కిన రంగులనన్నింటినీ మింగివేస్తుంది. అలా పునఃపరిసరణం మనకళ్ళమీదికి జరిగినప్పుడే ఆరంగును మనం చూడగలం. మనం ఏవస్తువును చూడాలన్నా కాంతి ఎంత ఆధారమో తెలుసుకున్నాం; అదిగాక కాంతిలో వేడి, రసాయనికపరిణామ శక్తి వున్నాయని తెలుసుకున్నాం.

విసనకర్రలా ఆరంగులు పడ్డప్పుడు వేడినిచ్చేశక్తి ఎర్రరంగు ప్రాంతాలలో వుంటుంది. దృశ్యాన్ని కలిగించే శక్తి పసుపురంగు ప్రాంతాలలో వుంటుంది. రసాయనిక పరిణామాన్ని కలిగించేశక్తి వైలెటురంగు ప్రాంతాలలో వుంటుంది.

సూర్యుడు మనకు ఇచ్చే కాంతిలో ఈమూడుగుణాలు వుంటాయి. ఛాయాగ్రహణానికి కావలసిన సర్వగుణాలూ సూర్యరశ్మిలో వున్నాయి. సూర్యరశ్మి మనకు అందు బాటులో లేనప్పుడు ఉపయోగించడానికి ఈ గుణాలు గల తేజాన్ని మనం కృత్రిమంగా తయారుపెట్టుకుంటాం.

లెన్సులు :

పైనచెప్పినదాన్నుంచి మనమీ క్రింది విషయాలను తెలుసుకున్నాం.

i. కాంతి కొన్ని పదార్థాలమీద రసాయనిక పరిణామాన్ని తెస్తుందనీ,

ii. వివిధపదార్థాలవల్ల బయలుదేరేకాంతి వివిధ సాంద్రతలను కలిగివుంటుందనీ,

iii. అలాంటికాంతి ఆపదార్థం దగ్గరనుంచి బయలు దేరి అగణితాలైన మార్గాలలో ప్రసరించుతుందనీ.

ఇప్పుడు ఛాయాగ్రహణానికి మనకు కావలసినదేమిటి? అలా వివిధమార్గాలుగా ప్రసరించే కిరణసముదయాన్ని మన స్వాధీనం చేసుకొని వాటిని ఒక్కచోటికి కేంద్రీకరించాలి. అప్పుడే మనకు ప్రతిమ ఏర్పడుతుంది.

అలా కేంద్రీకరించటానికి మనకు సాధనంయేమివుంది. దీనికి వక్రీకరణమే సాధనం. అలా పదార్థంవద్దనుంచి బయలుదేరే కిరణసముదాయాన్ని వంచి పారేసి అన్ని ఒకేస్థా

దాన్ని కలుసుకునేటట్టుచేస్తాం, పైనచెప్పిన దిమ్మలతో. (ఉదా. వక్రీకరణం.) పదార్థం దగ్గరనుంచి దిమ్మమీదపడే కిరణాలను పతనకిరణాలందాం. వంపుతిరిగి దిమ్మనుంచి బయటికివచ్చే కిరణాలను వక్రీకృతాలందాం.

పతనకిరణం ఎంత ఏటవాలుగా దిమ్మమీదపడుతుందో వక్రీకృతంకూడా వంపుతిరిగినతరువాత అంత ఏటవాలుగా దిమ్మలోనుంచి బయటికివస్తుంది.

రెండు ముక్కోణపుగాజుదిమ్మలు ఒకటేకొలతలుగలవి తీసుకొని, వాటిఅడుగుభాగాలు రెండూ ఒకదానితో ఒకటి చేర్చి బల్లమీదపెట్టుంచు. దానిముందు ఒక క్రొవ్వువత్తి వెలిగించిపెట్టు. ఆదీపకళిక ప్రతిబింబాన్ని దిమ్మల వెనుకవైపున ఒక కాగితముమీదపట్టు, బాగాద్యోతమానమైనప్రతిమ ఏర్పడుతుంది. దిమ్మకున్నూ ప్రతిమకున్నూ వున్నదూరాన్ని కొలు. అంటే ఆవస్తువుదగ్గరనుంచి బయలుదేరి దిమ్మలమీద పడేకిరణాలన్నీ వక్రీకరణాన్నిపొంది ఆప్రతిమ పడేస్థానాన్ని కలుస్తాయన్నమాట.

మళ్ళా ఆ దీపకళికను దిమ్మలకు కొంచెం చేరువులోకి జరిపి మళ్ళా ప్రతిమను పట్టిచూడు. ఈతడవ ప్రతిమ దిమ్మలవద్దనుంచి మరింత దూరంపోతుంది. అంటే దిమ్మలకు

ప్రతిమకూ వున్న దూరం పెరుగుతుంది. ఇలా దిమ్మకు వస్తువును ఎంత చేరువలోకి తెస్తుంటే ఆదూరం అంత పెరుగుతూ వుంటుంది.

ఈ దిమ్మలకు మారుగా కాన్వెక్సులెన్సు (Convex lens) ఉపయోగించవచ్చు. కాన్వెక్సులెన్సు అంటే అది అనేకదిమ్మల సంపుటీకరణం అనుకోండి. అది దిమ్మలు చేసేపనే చేస్తుంది. కాన్వెక్సులెన్సు అంటే యెద్దుకన్ను ఆకృతిగల లెన్సు. భూతద్దంమోస్తరు. ఈ ప్రతిమకున్నూ లెన్సుకున్నూ మధ్యవుండే దూరాన్నే ఫోకస్ (Focus) అంటారు. వస్తువును లెన్సుకు ఎంత చేరువకు చేరుస్తూవుంటే ఈఫోకస్ అంత పెరుగుతుంది. ఎంతదూరం తీసుకుపోతే అంత తగ్గుతూ వుంటుంది.

లెన్సుముందు వస్తువును ఎదురుగుండా పెట్టకుండా పైమూలగా పెడితే ప్రతిమకూడా లెన్సువెనుక పైమూలగా వస్తుంది. అందుచేతనే ఫొటోప్లేటుమీందబొమ్మ కుడిపక్క ఎడంగానూ ఎడం కుడిగానూ మార్పుజెంది తలక్రిందుగా వస్తుంది.

క్రొమాటిక్ అబరేషన్ (Chromatic aberration):-

వివిధవర్ణాలుగల కిరణాలు వివిధాలైన వక్రీకరణాన్ని పొందుతాయన్నాం, పైన. అందుచేత వివిధవర్ణాలుగల

తెల్లని కాంతి లెన్సుముందు పట్టాలంటే చాలా చిక్కు వస్తుంది. ఎన్ని రంగులువుంటే అన్ని ప్రతిమలూ తలో చోట ఏర్పడతాయి. ఏవీ జోతమానంగా వుండవు. ఈచిక్కును వర్ణవ్యాపనము అంటారు. ఇంగ్లీషులో 'క్రొమాటిక్ అబరేషన్' (Chromatic aberration) అంటారు.

ఆధునాతన సాంప్రదాయంలో ఫోటోగ్రఫీలో ఈ బాధను తొలిగించారు. లెన్సును ఒకేరకమైనదాన్ని కాకుండా రెండు మూడు రకాల లెన్సులను ఒకదానితో ఒకటి చేర్చి అంటించి, అలా అంటించిన లెన్సును 'యాక్రొమాటిక్ లెన్సు' (Achromatic) అంటారు.

స్ఫెరికల్ అబరేషన్ (Spherical Aberration):—

లెన్సు చివరలు సన్నగానూ మధ్య లావుగానూ వుంటాయి. అందుచేత చివరమీదపడే కిరణాల వక్రీకరణానికి, మధ్యగాపడే కిరణాల వక్రీకరణానికి కొంత భేదం వుంటుంది. అందుచేత రెండు-చోట్ల ఆవస్తువు ప్రతిమలు ఏర్పడతాయి. దీనినే స్ఫెరికల్ అబరేషన్ అంటారు (Spherical aberration). లెన్సు మధ్యభాగంమీద కొంతభాగం మీదే కిరణాలు పడేట్టుగాచేసి ఈబాధను నివారించారు. అలా కొంత భాగంమీద కిరణాల్ని పడేటట్టు చేసే సాధనాన్ని 'డయాఫ్రం' (Diaphram) అంటారు. ఈ డయాఫ్రం మరొక పనికూడా చేస్తుంది. దాన్ని క్రింద చెబుతాం.

ఒక దృశ్యంలో అనేకవస్తువులను చూపించుతాం. దాంట్లో ఒకకుర్చీ ముందువుంటుంది. ఒకబల్ల వెనుకవుంటుంది. రెండునూ లెన్సుకు ఒకేదూరంలో వుండవు. సరిగా ఫోకస్‌లో వున్నది బాగా ద్యోతమానంగా వుంటుంది. రెండవది ఎలాగైనా కొంత మసక మసకవేస్తుంది. ఈబాధను పూర్తిగా నివారణచేయుటంసాధ్యంకాదు. కాని డయఫ్రం సాధనంతో చాలావరకు నివారణ చేశారు. లెన్సుమధ్య కొంతభాగంమీదే కిరణాన్ని పడేటట్లు చేస్తే, పతనకిరణం అంత ఏటవాలుగాపడదు. వక్రీకృత కిరణం అంత యేటవాలుగానూ లెన్సులోనుంచి బయటికిరాదు. అందుచేత దృశ్యంలోవున్న వస్తువులన్నిటిదగ్గరనుంచి బయలుదేరే కిరణాలు అణుమాత్రం భేదంతో కొంచెం హెచ్చు తగ్గుగా ఒకే ఫోకస్‌వద్ద ప్రతిమలను వుంచుతాయి.

ఇలాకిరణపతనాన్ని కుంచితంచేయటంతో ఒక్క చిక్కుమటుకువచ్చింది. వస్తువునుంచివచ్చే కాంతిని అలా అరికట్టుకోటంతో ఎక్కువకాలం 'ఎక్సుపోజు' చెయ్యాలిసి వస్తోంది. ఈడయఫ్రంనుగురించి మున్ముందుఇంకా విపులంగాచెప్తుతాము.

కిరణాలన్నీ సమానాంతరంగా (Parallel) ప్రసరించుతున్నా నెగటీవుమీద కొంతదగ్గర తేలిపోతుంది. ఇలా తేల

టాన్ని ఎస్టిగ్ మాటిజమ్ (Astigmatism) అంటారు. అల్లాంటి వ్యత్యాసాన్ని రాకుండా చేసిన లెన్సును ఎనాస్టిగ్ మాటిక్ (Anastigmatic) లెన్సు అంటారు.

ఫోకస్ (Focus):—

లెన్సుమీద సమాంతరంగా పడేకిరణాలు లెన్సు వెనుక ఎక్కడకలుస్తాయో ఆస్థానికిన్నీ లెన్సుగర్భానికిన్నీ మధ్యవుండే దూరాన్ని ఫోకసుఅంటారు. అంటే ప్రతిమకున్నూ లెన్సుకున్నూవుండే దూరమన్నమాట. అంటే నెగిటీవుకున్నూ లెన్సుకున్నూవుండే దూరమన్నమాట.

డయఫ్రం మధ్యవుండే రంధ్రాన్ని అపెర్చ్యూర్ (Aperture) అంటారు. దీనిపరిమాణాన్ని ఫోకసుతో పోల్చి చెబుతూవుంటారు. f 8 అంటే ఈరంధ్రంయొక్క వ్యాసం (Diameter) ఫోకస్‌లో 8 వ వంతన్నమాట (1/8) f 4 అంటే 4 వ వంతు 1/4— ఇలా.

షరా:— లెన్సులోగుండా సూర్యునివంక చూస్తే కళ్ళు తగులబడి పోతవి.

ఈ రకరకాల బాధలనూ తొలగించేటందుకు రకరకాల లెన్సులూ ఉపయోగించాలి. అందుచేత కెమెరాలో ఉపయోగించే లెన్సు అనేకలెన్సుముక్కలు చేర్చి చేస్తారు. అవి రెండు సెట్టులుగా విడదీసివుంటాయి. ఆ రెండు సెట్టులకూ మధ్యగా డయఫ్రంను అమర్చుతారు.

ఈడయఫ్రెం ఈ రెండు సెట్టులను మధ్యవిడదీస్తుంది. ఈ డయఫ్రెంను ఇత్తడితోగాని మరియే యితర లోహంతో గాని చేస్తారు.

లెన్సుయొక్క ఫోకస్‌తో ఈడయఫ్రెం మారుతుంది. దీంతో ఫోకస్ స్పీడుకూడా మారుతుంది. ఎందుచేతనంటే డయఫ్రెం బెజ్జం చిన్నదైనకొద్దీ కిరణాలు ఎక్కువగాలోపల ప్రవేశించనీయకుండా తగ్గిస్తూవుంటుంది. దాంతో ఫిలిముకు రావలసినంత కాంతిరాదు.

సాధారణంగా f 3.5. f 6.5. ఫోకస్‌వున్న లెన్సుల వాడతారు. అవసరపడితే f 2, f 1.5 కూడా వాడుతారు. f 3.5 ఫోకస్‌వుంటేదానికి f 3.5, f 4. f 5.6, f 8, f 11. f 16 ఈ వ్యాసాలున్న డయఫ్రెం బెజ్జాలువస్తాయి. f 6.5. ఫోకస్ వుంటే— f 6.5, f 8, f 11, f 16 వ్యాసాలున్న డయఫ్రెం బెజ్జాలువస్తాయి. ఇందులో చూడండి. f 3.5 ఫోకస్‌కు f 6.5 కంటే మూడు పెద్దబెజ్జాలువస్తాయి f 3.5, f 4, f 5.6. f 3.5 లెన్సుతో కొంచెం మబ్బుమబ్బు పడుతూన్నాకూడా ఫిలిం తీయవచ్చు.

సాధారణంగా ఈ f 3.5 లెన్సునే వాడుతారు. కాని దూరపుపాటులు, లా. షా. లు తీసేటప్పుడు f 6.5 వాడు తారు. ఇరుకు సందులలో అక్కడా ఫిలిం తీయవలసివచ్చి నప్పుడు f 1.5 వరకూ కూడా వాడతారు.

కెమెరా :

ఈనాడు ఉపయోగింప బడుతూవున్న ఫిలిం కెమెరా సర్వతోముఖమైంది. దీన్ని ఇలాంటి ఉత్కృష్టదశకు తెచ్చింది ఏళ్ళతరబడి సైంటిస్టులు పడ్డశ్రమ. నిజంగా అది ప్రపంచంలో వుండే వింతలలో ఒకటని చెప్పవలసిందే.

ఆర్థిక వ్యవస్థగా ఫిలింకళ ఎప్పుడుమారిందో, అప్పుడు కెమెరాను చాలా అభివృద్ధి చెయ్యవలసివచ్చింది. అందంగానూ, తొందరగానూ, కూడా ఫిలిం తీయటానికి కెమెరాను అమారా చెయ్యాలిసి వచ్చింది. ఫిలిం పరిశ్రమలో ఇప్పుడు అనేక రకాల కెమెరాలు ఉపయోగించుతున్నారు. ఒక్కొక్క కంపెనీ తయారుపెట్టిన కెమెరా ఒక్కొక్క మాదిరిగా వుంటుంది. చేతలో ఒకదానికీ మరోదానికీ చాలా మార్పు కనుపించుతుంది. కాని వీటి అన్నింటికి ముఖ్య సూత్రం (Principal) ఒక్కటే.

సాధారణంగా ఈక్రింది కెమెరాలు వాడుకలోవున్నాయి. (i) బెల్‌హోవెల్ (ii) సిన్‌క్రో (iii) డార్లింగు (iv) డెబ్రి (v) మాయ్ (vi) పాథీ (vii) విన్‌టెన్ (viii) విలియం సన్

సాధారణమైన ఫొటోకెమెరాకూ ఫిలిం కెమెరాకూ వున్నముఖ్యభేదంఏమిటంటే త్వరత్వరగా ఒకదానివెంట ఒకటి

గాఫొటోలు తీయడానికి దీనికి ఏదైనా పవరుగాను యాంత్రిక సాధనాన్ని గాని ఉపయోగించుతారు. ఫిలిం కెమెరాలో సాధారణమైనదాన్ని ఏఫోటోకు ఆఫోటో ఒక్కొక్కసారి తీసుకుంటారు.

ఈకెమెరాలోకెమల్లేనే దాల్లోకూడా, కిరణాలు లెన్సులోగుండా లోపల ప్రవేశించి లోపలవున్న ఫిలింమీద కేంద్రీకృతమవుతాయి. దీల్లో ప్లేట్లు, పిలిము ఉపయోగించుతారు. దాంట్లో ఫిలిం ఉపయోగించుతారు. ఫిలింఅంటే సెల్యులాయిడుముక్క. దానిమీద ఎమల్షన్ పూసిఉంటుంది. ఎమల్షన్ ఏరసాయనిక పదార్థాలదైనా కానియ్యండి. (సిల్వరునైట్రేటు] ముందుపూసి దానిమీద గిలటైన్ పూసి తయారుచేయవచ్చు. లేదా మరోపదార్థాన్ని దేన్నయినా ఉపయోగించవచ్చు. కిరణసంయోగంతో ఆపదార్థానికి రసాయనికమైన ఆమార్పు వచ్చేదైతేసరి.] ఇలా తయారయ్యేబొమ్మ నిడివి షుమారు 1 అంగుళంఉంటుంది. ఎత్తు 3/4 అంగుళము లువుంటుంది. (కచ్చితంగా 0. 925×0. 7) ఈప్రతిమను సాధారణంగా 12 అడుగులు వెడల్పు 9 అడుగులు ఎత్తూ గలతెరమీద ప్రొజక్టు చేస్తాం. అంటే బొమ్మ 20, 736 రెట్లు పెరిగి కనుపించుతుందన్నమాట. బొమ్మవెడల్పు 144 రెట్లు పెరిగి కనిపించుతుంది.

ఫొటోగ్రఫి :

కెమేరాలో లోహనిర్మితమైన 'మాస్క్' ఒకటి ఉంటుంది. ఇది దరవాజాలా తెరుచుకోటానికి మళ్ళా మూసుకోటానికి వీలుంటుంది. తెరుచుకున్నప్పుడు దీనికొలతలు సరిగా వచ్చేప్రతిమ కొలతలనే కలిగి వుంటుంది. అంటే 0.925" వెడల్పు 0.7" ఎత్తుఅన్నమాట. 'ఈమాస్క్'ముందే లెన్సుల అమర్చిఉన్న దిమ్మవుంటుంది. దీన్ని ముందుకు వెనక్కూ జరుపుకోటానికి వీలుంటుంది. ఫోకసునుబట్టి. ఈమాస్కుకు వెనకనే నెగటీవు ఫిలిం అమర్చివుంటుంది. అది పైనుంచి క్రిందికి నడుస్తూఉంటుంది.

ఇది 1.375 అంగుళాలు (35 మిల్లీమీటర్లు) వెడల్పు వుంటుంది. ఈ ఫిలిం క్రిందికి నడవటమెలాగంటే— కొంచెం ముక్క దిగుతుంది. ఆగుతుంది మళ్ళా కొంతముక్క దిగుతుంది. మళ్ళా ఆగుతుంది. మళ్ళాకొంచెముక్క దిగుతుంది ఇలా. ఇది ఇలా నడుస్తావుంటుంది. ఇక దీనిముందు. అంటే మాస్కుముందు ఒక 'పట్టర్' గిరగిరా తిరుగుతూ వుంటుంది. దానిలో బెజ్జాలుకోసివుంటాయి. ఇది ఇలా తిరుగుతూ ఫిలిం ఆగినప్పుడుమటుకు కాంతిని లోపలకురానిస్తూ దిగేటప్పుడు కాంతిని యావత్తూ అరికడుతూవుంటుంది. ఫిలిం ఆగినప్పుడే కాంతి లోపలకురావటం ప్రతిమపడటం జరుగుతుంది. ఫిలిం నడక ఇంచుమించు బట్టలుకుట్టే మిషన్ నడకలా వుంటుంది.

షట్టరు తెరుచుకునివుండి కిరణాలను లోపలికి రానిచ్చే కాలం సెకండులో 50 వ వంతు వుంటుంది. ఇంత అల్ప కాలంలో అంత తేజోవంతమైన ప్రతిమ పడాలంటే లెన్సు ఎంత ఉత్కృష్టమైందిగా వుండాలో ఊహించవచ్చును.

ఈ నెగెటీవు తేజోనిరోధకమైన పై పెట్టెలోనుంచి తేజోనిరోధకమైన క్రిందిపెట్టెలోకి వస్తూవుంటుంది. ఈ పెట్టెలుకొన్ని కెమేరాలకు లోపలే అమర్చివుంటాయి. కొన్నింటికి బయట (పైన ఒకటీ, క్రింద నొకటీ) అమర్చివుంటాయి. క్రిందిపెట్టె నిండిపోగానే తీసి దాన్ని లేబరేటరీకి పంపుతారు.

ఫిలింలో సెకండుకు 24 ప్రతిమలు పడతాయి. ఈ 24 బొమ్మలు ఒక అడుగున్నర ఫిలిమును ఆక్రమించుతాయి. ఈ 24 బొమ్మలు పడటానికి పవరు ఉపయోగించకుండా వుంటే కెమేరాకువున్న పిడిని 2½ సార్లు తిప్పాలి. ఒక్కచుట్టు పిడి పుచ్చుకుతిప్పితే 8 బొమ్మలు పడతాయి.

ఫోకస్ ఇండెక్సు :

రంగం సరిగ్గా ఫోకస్‌లోవున్నదాలేదా అని చూచుకుంటారు. దానికి మన కెమేరాలోకి మల్లేనే మసక అద్దం వేసి చూడవచ్చు (Ground glass). ఇలా దీన్ని ఉపయోగించి చూడాలంటే మాస్కు వెనకనుంచి ఫిలిమును తీసివేసి దీన్ని ఎక్కించి చూడాలి. ఇది చాలా కాలయాపనపని.

దీనికి మీరు అసలు నెగెటివ్‌నే ఉపయోగించవచ్చు, నెగటీవ్‌మీద ప్రూఫ్ ఎమల్షను అంత తేజోనిరోధకం కాదు గనుక. ఈ ఇండెక్సును గమనించటానికి భూతద్దాన్ని కూడా ఉపయోగించటం మంచిది. అప్పుడు మనకు కావలసినంత తేజోవంతంగా ఫిలిం వస్తోందో రావటంలేదో తెలుస్తుంది, ప్రతిమను అది బాగా పెంచి చూపుతుందిగనుక.

స్పాట్ ఐరిస్ (Spot Iris) :

డయాఫ్రం సాధనాన్ని నెమ్మదిగా తెరవటం మూయటంతో ఫేడిన్, ఫేడ్ఔటులువస్తాయని చెప్పిఉన్నాం. దీనితో కలిపిఅమర్చి ఒకసాధనం వుంటుంది. దాన్ని స్పాట్ ఐరిస్ సాధనంఅంటారు. అది మనం ఏదైనా ఒకవస్తువునుగాని ఒక నటకుడి ముఖంవర్గాను గాని ద్యోతమానంగా చూపించాలంటే దీనికి 'స్పాట్ ఐరిస్' ఉపయోగించుతారు. దానికి ఒక లివర్ వుంటుంది. అది నొక్కగానే డయాఫ్రం చిన్నసున్నాగా ముడుచుకుపోయి మధ్యగా కొద్దిఖాళీవుండి, దాంట్లో ఆప్రతిమ పడేటట్టు చేస్తుంది. ఇక్కడ గమనించవలసిన విషయముమరొకటికూడావుంది. డయాఫ్రం బెజ్జాన్ని ఇలా సన్నం చేయటంతో ప్రతిమ మరింతద్యోతమానంగా వస్తుందని.

ఫ్రేమ్ ఐరిస్ (Frame Iris) :

ప్రతిమను మన ఇష్టంవచ్చిన ఫ్రేములో తెరవటానికి గాని మూసివేయటానికి గాని వీటిని ఉపయోగించుతాం. వీటిని మనకు కావలసిన విధంగా ఫ్రేములు తయారుచేసుకో వచ్చు. ఈఫ్రేములను కెమేరాలోపలగాని, అలాంటి ఏర్పాటు ఆకెమేరాకు లేకపోతే కెమేరాముందుగాని ఏర్పాటుచేసుకోవచ్చు. ఈఫ్రేములు అనేకరకాలు కొనుక్కోటానికి దొరుకుతాయి.

మాస్కులు (Masks) :

వీటిని ముసుకులనికూడా అనవచ్చు. వీటితో ఫిలింలో కొంతభాగాన్ని ముందు షూటింగుచేసి తరువాత తక్కినభాగాన్ని షూట్ చేయవచ్చు. ఒకేమనిషి రెండుపాత్రలు ఒకే రంగంలో నటించేటప్పుడు ఇంకా ఇతర ట్రిక్కుసీనులలోనూ ఉపయోగించుతారు.

ఫిలిం ఎదురునడక [Reversal of the film) :

ఫిలిం కెమేరాలో సాధారణంగా పైనుంచి క్రిందికి నడుస్తుంది. దీని క్రిందినుంచి పైకి నడిపించటానికి ఒకసాధనం వుంటుంది కెమేరాలో. దీన్ని రివర్సల్ బటన్ అంటారు. దీన్ని నొక్కితేసరి. దీని ఉపయోగం ట్రిక్కుసీనుల ప్రకరణంలో చెబుతాం.

సౌండు రికార్డింగు

సౌండు రికార్డింగును గురించి ప్రత్యేకంగా వ్రాయాలంటే దాన్ని గురించి ప్రత్యేకం ఒక పెద్దగ్రంథం తయారు చేయాలిసివస్తుంది. ఇక్కడ దానికి సంబంధించిన ముఖ్య సూత్రాన్ని మటుకు చెప్పి, చక్కని రికార్డింగు వచ్చేటందుకు చేయవలసిన తతంగాన్ని మటుకు చెప్పి వదిలేస్తాం. ఇది మొత్తంమీద టెక్నిక్ అంతటితో సంబంధం కలిగివుంటుంది గనుక.

మొట్టమొదట సౌండు పిలిములు తీయటానికి ఫోనో గ్రాఫు ఉపయోగించి తంటాలుపడుదామని చూచారు. అది యేమీ సాగలేదు. ఫోనుకూ, పిలింకూ, సింక్రనైజేషన్ కుదరక తలప్రాణం తోకకువచ్చింది. ప్రొజక్షన్ చేసేటప్పుడు మధ్యమధ్య పిలిం తెగినా చేసినా ధ్వనిత్రోవ ధ్వనిదీ, నటన త్రోవ నటనదీ అయి అవకతవకయిపోయేది.

ఇక ఇది లాభం లేదని వదిలేశారు. నటనతోసహా ధ్వనికూడా ఫిలింమీదనే రికార్డుచెయ్యాలి. అని సైంటిస్టులు తలలు బద్దలుకొట్టుకొని ఇటీవలనే కనుక్కున్నారు. ఇప్పుడు

ఈ సౌండుఫిలిములు దేశమంతా వ్యాపించి నిశ్శబ్ద చిత్రాల్ని ఇంచుమించు పీకనులిపివేసినాయి.

వీరిపద్ధతిలో ఈధ్వనినే ఫిలింమీద ఫొటోతీస్తున్నారు. ధ్వనిని ఫొటో తీయటమెలా? ఫిలింమీద ఒక కాంతి కిరణాన్ని (a beam of light) ఫొటో దీస్తూవుంటారు. ఇలా తీస్తూవున్నప్పుడు మైక్రోఫోనులోనుంచివచ్చే శబ్దతరంగాలు ఈకిరణాన్ని కాంతిలోనూ, సాంద్రతలోనూ, పరిమాణం లోనూ, పెంపుజేయటం తగ్గించటం జరుగుతుంది. ఆమార్పులు ఒక సన్నని గీతగా ఫిలింలో ఫొటో పడతాయి.

ప్రొజక్షనులో ఈగీతమీద అమిత తేజోవంతమైన ఒక కాంతిని ప్రసరించుతారు. ఆ కాంతి సౌండుట్రాకుమీద పడి దానిముందువున్న ఫొటోసెల్ మీద పడుతుంది. ఆఫొటోసెల్ ఆ ఛాయను ఆకర్షించి, ధ్వనితరంగంగామార్చి దానితో కలిపివున్న ఆమ్ప్లిఫైయర్ లోకి పంపుతుంది.

అక్కడ వివిధమయిన ధ్వనులుగా విభజింపబడి మళ్ళావాటి నిజస్వరూపాన్నిపొంది తెరవెనుక అమర్చివున్న ఫోనులోకిపోయి లౌడ్ స్పీకర్ (loud speaker) ద్వారా వినిపించుతాయి. నిజంగా ఇది యొక చిత్రమనే చెప్పాలి. సర్వాంకషమయిన మానవప్రతిభ ఇందులో ద్యోతమానంగా కనుపించుతుంది.

[illegible] ం :—

[illegible] చేసుకుంటే రెండు సౌకర్యాలువస్తాయి. [illegible], ఇంకా యితర శీతోష్ణస్థితులు అనవ [illegible] కొని మనకు కావలసిన విధంగా [illegible] ఫోటోగ్రాఫును నిర్దుష్టంగా తయా [illegible] ఇతర లైటింగుసాధనాలు ఉపయోగించి [illegible] ప్రతిమకు లైటింగు తేవచ్చు. (2)షిలి [illegible] ఇతర ధ్వనులను అరికట్టివేయవచ్చు. ఇది [illegible] సహాయధ్వనులను మార్దవంగా [illegible] ధ్వనితో వినుపించేటట్టు చేయవచ్చు. [illegible] మంచి గుజిలీపట్టణాల్లో వుంటు [illegible] అవసరం ఎంతైనావుంటుంది. [illegible] గమనించినట్టుగాలేదు. లేకపోతే [illegible] లుకాతలు ఎందుకు వినుపించుతాయి.

[illegible] ఒకదానివెనుక ఒకటి రెండుగోడలను [illegible]. [illegible] బయటివైపున వుండేగోడ సాధా [illegible] కట్టబడి సిమెంటు చేసివుంటుంది. [illegible], [illegible], [illegible]మాసోనైటు మొదలైన [illegible] నిర్మాణంచేసివుంటుంది. [illegible] 1 1/2 అడుగుల ఖాళీస్థలం వుం

టుంది. ఈ రెండుగోడలూ రెండు ప్రత్యేకమైన సిమెంటు దిమ్మలమీద ఒకదానివెనుక ఒకటి నిర్మాణంచేసివుంటాయి. ఈస్టేజికి అడుగునా (అంటే నటించేచోటు) పైనా (అంటే పైకప్పు) ఇలానే జమురుగోడలతో నిర్మాణంచేసివుంటుంది. ఇలానే గోడలమధ్య ఖాళీవుంటుంది.

ఇలా నిర్మాణంచేసిన గోడలూ, కప్పూ చక్కని ధ్వని నిరోధకములుగా పనిచేస్తాయి. ఎట్లాంటి ధ్వనులనైనా అరికట్టగలవు. ఒకేగోడను నిర్మాణం చేసినట్టయితే అది పైనుంచి యొచ్చే ధ్వనులను (అంటే బస్సూ అవీ పోతూంటే కలిగే శబ్దంలాంటివాటిని) అరికట్టలేదు. గోడలమధ్యవున్న ఖాళీ ఇన్సులేటరుగా పనిచేసి ఇలాంటి ధ్వనులను సహితం ఆపుచేస్తుంది. వచ్చే శబ్దతరంగాలను సరాసరి పైకిపోనీకుండా మధ్య తనలో కలిపివేసుకొని ఆపుచేసివేస్తుంది.

భూమికూడా శబ్దతరంగాలను విరివిగా జారవేస్తుంది. అందులో గాలిధ్వానాలకు ఇంకా విరివిగా ప్రసరణను కలుగజేస్తుంది. రైలు చూపుమేరదూరంలో లేకపోయినా, నిలుచునివుంటే దానిధ్వని వినుపించకపోయినా, వంగి పట్టాల మీద తలనానించి వింటే ధ్వని వినుపించుతుంది, ఒక్కొక్క ప్పుడు, బండిచేరువలోవుంటే. అంటే యేమిటి ? శబ్దాన్ని విరివిగా ప్రసరించేశక్తి భూమికి యెక్కువగా వున్నదన్న

మాట. ఈ కారణంచేత మనం చుట్టూ జములుగోడలతో బిగించుకున్నా, యింకా కొన్ని ధ్వనులను భూమి బయట నుంచి జేరవేసుకువచ్చి రంగంమీద పారవెయ్యటానికి అవ కాశంవుంది. దీన్ని నివారించేటందుకు యిలా చేస్తారు. అడుగున భూమివుందికదా దానిపైన 1½ అడుగులఎత్తుగా ఇసుక పోసివేస్తారు. దానిమీద మళ్ళా చపటా చేస్తారు. ఈ చప టాకు ప్రక్కను నిర్మాణంచేసిన ధ్వని నిరోధకాలైన గోడ లతో కలిపివేస్తారు. అడుగుభూమికి దానికి మధ్యను ఇసుక పోసి విడదీసివేస్తారు.

ధ్వని రంగాన్ని యిల్లా పెట్టెలాగాచేసి బయటిధ్వను లను లోపలికీ, లోపలిధ్వనులను బయటికి పోకుండా చేసిన ప్పుడు ఒకచిక్కు వస్తుంది. దానిలోపల నిల్చుని ఒకమాట మాట్లాడితే నాలుగుగోడలూ ఈధ్వనిని అరికట్టి ప్రతిధ్వనిని పుట్టించుతాయి. అంతా గల్లంతు గల్లంతుగా తయారవు తాయి. ఈ బాధను నివారించటానికి ఒక ఉపాయంవుంది. రాతినార, ఊలు, ప్రత్తి, ఇలాంటివస్తువులను ధ్వనిని మ్రింగి పారవేసేవాటిని దోమతెరలమీద అంటించి చుట్టూ గోడ లకు, పైనకప్పుకూ, వ్రేలాడదీయాలి. క్రింద భూమిమీద పరవాలి. ఇంకా అవసరంగాతోస్తే బరువుపాటిగుడ్డ తెర లనుగూడా లోపలిగోడలకు దిగవేయవచ్చును.

ఇలాంటి ధ్వనిరంగాన్ని నిర్మించుకోవడం మనదేశంలో యింకా బాగా అలవాటుకాలేదు. మనవాళ్ళ పద్ధతిని చూస్తే అలాంటి శ్రద్ధతీసుకోవటానికి వాళ్ళకు శ్రీమంతతే లేనట్టుగా తోస్తుంది. అది నిజంగా మన దురదృష్టంక్రిందే లెక్క. మన ఘోష మనదీ వాళ్ళగొడవ వాళ్ళకున్నది.

హాలీవుడ్‌లో ఇలా తయారుపెట్టిన సౌండురంగాలు షుమారు 100 అడుగుల వెడల్పూ 300 అడుగుల పొడవూ—50 అడుగుల ఎత్తూ వుంటాయి. ఈ కొలతలు సాధారణంగా అందరూ కట్టేవి. ఇంకా పెద్దవికూడా కనుపిస్తాయట. హాలీవుడ్‌లో 450 అడుగుల పొడవూ 150 అడుగుల వెడల్పూ గలవికూడా వున్నాయట. కొన్ని స్టూడియోలలో సౌండుస్టేజికి నాలుగువైపులాకూడా మూసివేసే వుంటుంది ఒక పెట్టెలాగు. గోడలకు కిటికీలూ వగైరా యేమీ వుండవు. రెండు తలుపులుమట్టుకు వుంటాయి. యివి చాలా లావుగానూ బరువుగానూ, పెద్దవిగానూ వుంటాయి. ఈ తలుపులు మూసివేస్తే యినపపెట్టెమూతలాగా సరిగా టంచన్‌గా సరిపోతవి, గాలి దూరటానికి సందు లేకుండా. ఈ తలుపులు చాలా పెద్దవిగావుండాలి: మరి సెట్టింగును తయారుచేసి స్టేజిలోకి తెచ్చి అమర్చుకోవాలిగా. ఈ తలుపులు మూసివేసి షూటింగుచేసేటప్పుడు యెర్ర

[illegible] :

[illegible]ంత్రాలతో గాలిని స్టేజిలోకి, స్టేజిలోనుంచి బయటికిపోయే [illegible]చేస్తాం. లోపలున్న వాళ్ళకి ఊపిరి ఆడటానికి.

[illegible] సెట్టులు :

[illegible]డపు స్టేజికి లోపలిగోడకు రాతినార మొదలైన [illegible]హకములైన వస్తువులతో ఆచ్ఛాదన చేసివుండటం [illegible] ప్రతిధ్వనులు ఏమాత్రమూ లేకుండా వుంటాయి. ఈ [illegible]త అసహజంగావుంటుంది. మనం సాధారణంగా [illegible]డు సూక్ష్మంగా ప్రతిధ్వనులు ఉత్పత్తిఅవుతూ [illegible] కాని అవి తిన్నగా అవగతం చేసుకోలేనంత [illegible]ంటాయి. ఈసూక్ష్మములైన ప్రతిధ్వనులను [illegible] అరికట్టివేస్తే ఆధ్వనులు మనకు కొంత అసహ[illegible]ంటాయి. అట్లాంటిధ్వనులను నిర్జీవధ్వనులు ([illegible] sounds) అంటారు. అలా సజీవములైన ధ్వనులు [illegible]కావాలంటే వలసినంతవరకు ప్రతిధ్వనులతో సహా [illegible] చేయాలి.

[illegible]డపు స్టేజి ఇట్లాంటి సున్నితాలైన ధ్వనులనుకూడా [illegible]తక వాటిలో అమర్చే సెట్టులు కొంచెమో [illegible] ప్రతిధ్వనినిచ్చే పదార్థాలతో అమర్చివుండాలి. [illegible] సెట్టులు కొయ్యా మొదలైన గట్టిపదార్థాలతో

చెయ్యాలి. కాని ఈవచ్చే ప్రతిధ్వనులుమాత్రం సున్నితంగా వుండాలి. మాట్లాడే మనిషిమాటనుకూడా మ్రింగి పారవేసేవిగా వుండకూడదు. ఒక్క చెవిమాత్రం వుంటే మనం శబ్దాన్ని ఎలా గ్రహించగలుగుతామో మైక్రోఫోను కూడా అదేమాదిరిగా పనిచేస్తుంది. రెండుచెవులతో పని చేస్తే మనం ప్రతిధ్వనులనూ, ధ్వనులనూ, విభజన చేసుకుని ప్రత్యేకం ప్రత్యేకంగా గ్రహించగలుగుతాం. కాని మైకు ఒంటి చెవి దేగనుక ధ్వనిసంతా కలగాపులగంగా రికార్డు చేస్తుంది, అందుచేత ఈధ్వనులు వీలైనంత సున్నితంగా వుండాలి. ఇలాంటి సున్నితంగావున్న ప్రతిధ్వనులు లేకుండా రికార్డుచేస్తే ధ్వనులు నిర్జీవంగా వుంటాయని చెప్పాం. ఫోటోగ్రాఫులో తగిన సాంద్రతలేకుండా తీస్తే ఎంత వెలా తెలా పోతుందో, ఈధ్వనులుకూడా అంత నిర్జీవంగా కనుపించుతాయి. ఫోటోగ్రాఫు సాంద్రతను మనం ప్రింటింగులో మార్చుకో వచ్చు. కాని ధ్వనికి అలాకాదు. దీన్ని రికార్డింగుకు ముందే సెట్టును జాగ్రత్తగా తయారుపెట్టుకుని, మైక్రోఫోనును జాగ్రత్తగా ఎక్కడవుంచాలో అక్కడ ఏర్పాటుచేసుకుని అందాన్ని తెచ్చేటందుకు మనం ప్రయత్నించాలి.

మైక్రోఫోను ఏర్పాటు :

మనం ఒక పెద్దగదిలో వున్నామనుకోండి. ఒక మనిషి మనకు చేరువలో నిల్చుని మాట్లాడుతున్నాడు. అప్పుడు అతనిధ్వని మనకు బిగ్గరగా వినుపించుతుంది. అతని మాటతో యితర ప్రతిధ్వనులు ఏమీ వినుపించవు. సరే, ఆ గదిలో యింకోమూలకుపోయి మనకు చాలాదూరంగా పోయి మాట్లాడితే అప్పుడెలావుంటుంది ? ఆధ్వని ఇందాకటి వలె బిగ్గరగా వినుపించదు. ఇదిగాక ఆ ధ్వనిలోకూడా కొంత మార్పువుంటుంది. ఇప్పుడు ఆధ్వనితోకూడా యితర ప్రతిధ్వనులు కొన్ని వినుపించుతాయి.

ఇలా లేకపోతే అసహజంగా వినుపించుతుంది ధ్వని. అందుచేత నటుడు కెమేరాకు ఎంతదగ్గరగావుంటాడో మైక్రోఫోను అతని నోటికి అంత చేరువకు వచ్చేటట్టు చేయాలి. దూరంగా వెళ్ళేకొద్దీ మైక్రోఫోనును కొంచెం దూరదూరంగా జరుపుతూవుండాలి. ఈవిషయాన్ని పరిశీలన చెయ్యకుండా ఫిలిముతీస్తే చాలా అవకతవకలువస్తాయి.

సంభాషణలు రికార్డుచెయ్యటానికి ఒక్క మైక్రోఫోనే ఉపయోగించటం మంచిది, ఆరంభకులు. ఆరితేరినవాళ్ళు నాలుగైదింటిని ఉపయోగించుకో గలుగుతారు. ప్రాథమిక

దశలోవున్నవాళ్ళు అలాంటి ప్రయత్నం చెయ్యటం అంత మంచిదికాదు.

బూమ్ :

ఇక 'బూమ్' అంటే ఏమిటో సూక్ష్మంగా చెబుతాం. ఒక పొడుగు వాసం బొంగుకాని, తేలికగావుండే ఇనుక కొయ్యగాని తీసుకుని దాన్ని ఒక 'ట్రిపడ్' (Tripod) మీద ఎక్కించి, దాన్నికిందికి పైకీ, పక్కకూ, ఎటుబడితే అటు తిప్పటానికి మధ్య ఒక 'లివర్' ను ఏర్పాటుచేస్తారు. దీన్ని 'బూమ్' (Boom) అంటారు. ఆగడకుచివర మైక్రోఫోను వేళ్లాడతీస్తారు. నటుడు ఏవైపుకు నడుస్తూవుంటే ఆవైపు ఈబూమ్మీద మైకును తిప్పుతూ అతనుమాట్లాడే ధ్వనులను రికార్డుచేస్తారు. మైక్రోఫోనుకున్నూ, నటునకున్నూ మధ్య వుండవలసిన దూరాన్నిమటుకు జాగ్రత్తగా చూసుకుంటూ వుండాలి. ఈ బూమ్మీద వరసని అయిదారు మైక్రోఫోనులు అమర్చటానికికూడా వీలుంటుంది. షూటింగ్‌లో దీన్ని జాగ్రత్తగా సమర్థించటానికి ముస్సుందు చాలాసార్లు రిహార్సలు వేసి చూసుకోవాలి.

వాయిద్యాలను రికార్డుచేసేటప్పుడు ఆర్కెస్ట్రాకు ముందు ఒక మూడు మైకులను ఆర్కెస్ట్రా పొడుగునా ఏర్పాటుచెయ్యటం మంచిది. ఈమైకులకూ ఆర్కెస్ట్రాకు మధ్య

మందపాటి గుడ్డతెరదింపితే ధ్వనులు సున్నితంగా రికార్డు అవుతాయి. శబ్దగ్రాహకములగు ఇతర పదార్థాలనుకూడా మధ్యపరచవచ్చు.

రికార్డింగు ఏర్పాటు :

మైక్రోఫోనులోనుంచి ధ్వనితరంగాలు వాల్యూము ఎడ్జస్టరులోకి వెడతాయి. అక్కడ ఈధ్వనితరంగాలను కావలసినవిధంగా మార్పుచేస్తారు. దీనిలోనుంచి మళ్ళీ రికార్డింగు మెషినులోకి వెడతాయి. అక్కడ ఈధ్వనితరంగాలు ఆ మెషినులో ఏర్పాటుచేసివున్న ఒక సన్నని దీపకళిక (Glow lamp) లోకి ప్రసరించి ఆదీపానికి సంచలనం కలిగించుతాయి. ఆ దీపంముందు తిరుగుతూవుండే ఫిలింమీద ఆదీపకళికకు కలిగే మార్పులు ఫొటోతీయబడతాయి. ఈ మార్పులు సౌండు నెగెటీవుమీద 0.0 25 మి. మీ. వెడల్పుగల సన్నని గీతలా ఏర్పడతాయి. దీనిని శబ్దరేఖ (Sound Track) అంటారు.

శబ్దరేఖలు :

ఈ శబ్దరేఖలు రెండువిధాలు. ఒకటి సన్నని అడ్డ గీతలుగావుంటుంది. దీన్ని అసమసాంద్రతాగ్రహణము(Variable density recording)అంటారు. రెండవది వంకరటింకరగా

వు[illegible]. దీన్ని అసమవిస్తీర్ణ తాగ్రహణము (Variable area recording) అంటారు. ఇందు మొదటివిధంగా రికార్డు చేయటానికి పైనచెప్పిన దీపకళికను ఉపయోగించుతారు. రెండవవిధముగా రికార్డు చేయటానికి దానిస్థానే 'ఆసిలోగ్రాఫ్' అను మరియొక సాధనం ఉపయోగించుతారు.

సౌండు ట్రక్కు :

స్టూడియో బయట షూటింగుచేయవలసివచ్చినప్పుడు [illegible] రికార్డింగు యంత్రమును మోటారుపైనుంచి తీసికొనిపోతారు. దీన్ని ట్రక్కు (Sound truck) అంటారు.

ఆర్టుడైరెక్టరు — సెట్టింగులు

ఫిలిములు జాగ్రత్తగా తయారుచేయాలనుకునే కొన్ని స్టూడియోలలో ఒక ఆర్టుడైరక్టరునూ, అతనిచేతికింద పని చేయటానికి ఇంకా కొంతమంది పనివాళ్ళనూ యేర్పాటు చేస్తారు. ఇతడు సెట్టింగులు వగైరానూ, దుస్తులనూ, ఇంకా కావలసిన సాధనసామగ్రిని యేర్పాటుచేస్తాడు. మన వాళ్ళు చేస్తున్నట్టుగా కుర్చీలు వగైరా కాఫీహోటళ్ళలోనూ, డ్రెస్సులు వగైరా డ్రెస్సు అద్దెకిచ్చేవాడిదగ్గిరా అద్దెకు తేరు. తీయబోయేఫిలిం యెలాంటిదో దాన్లో చూపించవలసిన నాగరికత ఎలాంటిదో కొంచెం అర్థంచేసుకుని అలాంటి వస్తుసముదాయాన్ని, దుస్తులనూ నిర్మాణంచేస్తారు.

ఆర్టుడైరెక్టరుకు అనేకరకాల విజ్ఞానంవుండాలి. నిర్మాణం చేయవలసిన సెట్టును ముందుగా కాగితంమీద అతను గీసి చూపించవలసి వుంటుంది. తయారుచేయవలసిన దుస్తులు వగైరాల నమూనాలను ముందు కాగితంమీద చిత్రించగలవాడుగావుండాలి. యేకాలంలో, యేదేశంలో, యేరకం మనుష్యులు యెలాంటిదుస్తులు ధరించేవాళ్ళో, ఎలాంటివస్తువులు వాడేవారో వారినాగరికత యెలాంటిదో వాళ్ళ శిల్పా

మలు యెలాంటివో అప్పుడే రక్టరుకు కరతలామలకంగా తెలిసి వుండాలి.

సెట్టు నిర్మాణం :

సెట్టునిర్మాణం చాలావరకు దానిలో షూటు చేయబోయే సీక్వెన్సులమీద ఆధారపడివుంటుంది. ఇంకా ఇతరంగా స్టూడియో బయటతీసే షాటులమీదకూడా ఆధారపడివుంటుంది. ఒకనటకుడు ఒకద్వారంగుండా ఒక పెద్దయింట్లోకి ప్రవేశించుతున్నట్లుగా చూపుతామనుకోండి; అలాంటప్పుడు అలాంటి ద్వారాన్ని ఒకదాన్ని ఈసెట్టులో నిర్మాణం చేయవలసివుంటుంది. అక్కడ ఆయింటి కిటికీని దేన్నైనా షూట్ చేస్తే ఆనమూనా కిటికీనే ఒకదాన్ని దీనిలో నిర్మాణంచేయవలసివస్తుంది. అందుచేత సెట్టుకు కాగితంమీద నమూనా వ్రాయటానికి ప్రారంభించేముందే స్టూడియో బయట తీయబోయే సీక్వెన్సులు వాటితాలూకసమస్తవిషయాలూ ఆనిర్మాతముందువుండాలి. ఇవిగాక ఆసెట్టుకు పెట్టుబడికిరిందవున్న డబ్బునుబట్టి ఆసెట్టు తయారవుతుంది.

సెట్టు ఆట్టే చిక్కులతోకూడుకొన్నది కాకపోతే భూమిమీద దానికొలతలు స్టూడియోవడ్రింగికి ఇస్తే చేసి

వేస్తారు. అది కొంచెం చిక్కుచిక్కుగా కనుపించుతే దాని గోడలు, నమూనా యావత్తూ బొమ్మలు వ్రాసియివ్వటం మంచిది. సెట్టు తయారుచేసేటప్పుడు స్టూడియోలో అదివరకేవున్న ఫ్లాటు (Flats) లనుకూడా ఉపయోగించేలా చూస్తే చాలా దుబారా తగ్గుతుంది. సెట్టు తయారుచేసేటప్పుడు గోడలుగానూ పైటాపు వగైరాగాను ఉపయోగించే ఒక్కొక్క భాగాన్ని 'ఫ్లాట్' అంటారు. సెట్టుకొలతలు తీసుకునేటప్పుడు కెమెరా ఎక్కడనుంచి ఎంతవరకూ షూటు చేయగలుగుతుందో, ఆసీనులలో ఏ యేరకపు షాటులు తీస్తారో చూసి ఆకొలతలు ఏర్పాటు చేసుకోవాలి.

ఇలాతయారైన సెట్టుకు రంగులు వేయటంలోవుంది ఆర్టుడైరెక్టరు తెలివితేటలు. నాటకరంగంమీద తెరలూవగైరా వ్రాయాలంటే అతడు అన్నిరంగులూ ఉపయోగించి ద్యోతమానంగా తయారుచేయగలడు. ఇక్కడఅలాకాదు. రెండే రంగులు ఇతనికిచ్చేవి— నలుపూ, తెలుపూ— వీటి రెంటి సహాయంతో సర్వకళలను ఆ సెట్టుకు ఇతడు తేగలిగివుండాలి.

రంగుదుస్తులు :

ఆర్టుడైరెక్టరు దుస్తులను తయారుచేయటానికి నమూనాలు వ్రాసేటప్పుడు చాలావిషయాలు మనసులో పెట్టుకోవాలి. కేవలం తను బొమ్మను చక్కగా వేశానుగదా

అనుకుంటే చాలదు. యేరంగు యేవిధంగా ఫొటోలో పడుతుందో బాగా తెలుసుకొని వుండాలి. కొమ్ములుతిరిగిన వాళ్ళని మనం అనుకుంటున్న మన ఆర్టిస్టులు కొంతమంది ఈవిషయాన్ని యేమీ అజలో వుంచుకోలేదనిపించుతుంది, మన ఫిలిములలో కొన్నిటిలో చూస్తే.

ఫొటోలో ఒకరంగు ఒకవిధంగానూ మరోరంగు దానికంటే చాలా వ్యత్యాసంగానూ పడతాయి. రంగులను గ్రహించటంలో మానవనేత్రం గ్రహించటానికీన్నీ ఫిలిం నెగెటివు గ్రహించటానికిన్నీ చాలా వ్యత్యాసం వుంది. ఒక్కొక్కరంగు మనకంటితో చూస్తే దట్టంగావుండిఫొటోలో చాలా తేలికగాపడుతుంది. మరొకటి తేలికగా వున్నట్లు మనకుకనుపించి బొమ్మలో చాలా దట్టంగాపడుతుంది. ఉదహారణగా నీలవర్ణం తీసుకోండి. మనకు కనుపించేటంత దట్టంగా ఫొటోలోపడదు. ఆకువచ్చమట్టుకు యధాప్రకారమైన సాంద్రతనే నిరూపించుతుంది. మళ్ళా పసుపు, నారింజ వర్ణం, ఎరుపూ ఇవిమట్టుకు కనుపించేకంటే ఫొటోలో చాలా దట్టంగా తయారవుతాయి.

ఫొటోలో ఈరంగుల సాంద్రత ఒక రంగులమీదనే కాకుండా అక్కడ ఉపయోగించే కాంతిమీదకూడా, ఆధారపడివుంటుంది. సూర్యకిరణ ప్రసారాన్నే ఉపయోగించితే రంగుల సాంద్రతను యధావిధంగా దింపుతుంది. పాదరసపు

రసము, ఆర్కులాంపు వగైరా ఉపయోగించితే అవి ఒక విశిష్టమైన వైలెటుకిరణాన్ని ప్రసరించుతాయి. గనుక చాలా మార్పువస్తుంది. ఈవైలెటుకాంతులు ఫోటోను చాలా అందంగా వుండేట్టుగాచేస్తాయి.

కనుక ఏరంగునైనా దట్టంగా ఉపయోగించటంమాని వేయాలసిందే. కంటికి ఒకేసాంద్రతలో కనుపించే ఎరుపూ, నీలవర్ణమూ కవళికలు ఫోటోలో మొదటిది దట్టంగానూ రెండవది తేలికగానూ పడతాయనికూడా జ్ఞాపకం వుంచుకోవాలి.

నల్లకాటుకనలుపుగాని, సున్నపుతెలుపుగాని ఉపయోగించ కూడదు, అసలు. తెల్లగావున్న దుస్తులను ఏదైనాఒక సున్నితమైన తేలికరంగులో ముంచటం మంచిది.

పాత్రధారణ :

కాంతిప్రసరణం శాస్త్రీగాయిస్తాముగనుకనూ, ఫిలిములో ప్రతిఫోటోలోవలె రీటుచ్చింగు (Re-touching) వగైరా ఏమీవుండవు గనుకనూ, నటకుల ముఖములూ వగైరా హెచ్చుతగ్గులు లేకుండా సరిసమానంగా 'కేకు' వేసుకోవాలి. నెం. 5 క్రీము పెయింటు ఉపయోగించవచ్చు. వేసెలైటును బట్టి కొంచెం తేలిక సాంద్రతలో పడే నెం. 2½ వగైరా కేకు

లనుకూడా ఉపయోగించటంకద్దు. జాగ్రత్తగా సాడలు లేకుండా పోయేటందుకుగాను కేశు పైనపౌడరు వెయ్యాలి.

ఒకొక్కొక్క స్టూడియోవారు వారికివున్న లైటింగు ఏర్పాట్ల ప్రకారం ఒకొక్కరకం పెయింటును, రంగులనూ ఉపయోగించుతున్నారు.

ఈగ్రీసు పెయింటుమీద షేడింగుకు కొందరు గోధుమ వర్ణాన్ని ఉపయోగించుతారు. మరికొందరు పాతపద్ధతిని ఎరుపునే ఉపయోగించుతారు. దేన్ని ఉపయోగించినా ఎక్కువగా వాటిని పులుముకోకూడదు. ఎందుచేతనంటే చూడటానికి అవి మొదట అందంగా అగుపించినా ఫిలిములో చాలా అసహ్యంగా తయారవుతాయి. నైలెటురంగు పీవంవేసి తీసినప్పుడు ఆయెరుపు నల్లటి సుద్దగాపడుతుంది. మాంకేంకి పిల్లికళ్ళులా నీలవర్ణంగా వుండే కళ్లు ఫిలింలో తెలతెలా పోతాయి. ఇంకా ఆకళ్ళమీదకు ఎక్కువగా కాంతిప్రసరించితే అసలాఫోటోలో కనుపాపలే కనుపించకుండాపోతాయి. కనుబొమ్మలనూ, గడ్డనూ కొంచెం నలుపుచేస్తే ఈబాధ కొంచెము నివారణ అవుతుంది. పిల్లికళ్ళకంటే నల్లకనుపాపలున్న కన్నులే బాగాపడతాయి ఫోటోలో. ఇందులో తెల్లవాళ్లకంటే నల్లవాళ్ళకు కొంచెం సదుపాయం వున్నదన్నమాట.

ఇక్కడ ముఖ్యంగా జ్ఞాపకం పెట్టుకోవలసినముక్క ఒక్కటివుంది. సాధారణమైన ఛాయాగ్రహణంలోవలె ఇక్కడ రిటచ్చింగ్ వుండదుగనుక సర్వమూ ముందుగానే జాగ్రత్తపడాలి.

లైటింగు :

లైటింగు వ్యవహారమంతా ఫ్లోర్ డైరెక్టరు ఛాయాగ్రాహకునిమీదనే వుంచటం మంచిది. కాని దానివల్ల వచ్చే కీర్తి అపకీర్తి తాను బాధ్యుడై వుంటాడుగనుక తానుకూడా ఏర్పాట్లన్నీ సరిగావున్నాయాలేవా అన్నవిషయం అజమాయిషీ చూసుకుంటూనే వుండాలి.

స్టూడియో లైటింగు అంతా 3- వైరుపద్ధతిని చేయటం మంచిది. అంటే పాజెటీవు, నెగెటీవు శక్తులు రెండూ రెండు తీగలగుండా రెండువైపులా చెరొకటి పరుగెత్తుతూ వుంటాయి. మధ్యగా ఒకతీగ నిర్జీవి (Neutral) తీగ అమర్చివుంటుంది.



ఈ మధ్యతీగకున్నూ, బయటవుండే ఒకొక్క తీగ కున్నూ (పాజెటీవుగాని, నెగెటీవుగానీ) మధ్యవుండేశక్తి అసలు పాజిటీవు, నెగెటీవులమధ్య వుండేశక్తిలో సగంవుంటుందన్నమాట.

ఇప్పుడు అనేకరకాల లైటులు వాడుకలోవున్నాయి. అందులోకొన్ని వైలెటురంగుగా వుంటుతాయి. మరికొన్ని సూర్యరశ్మిలాంటి తెల్లనికాంతులను ప్రసరించుతాయి. ఉత్తమమైనప్రసారాన్ని ఇచ్చేరెండుదీపికలు బాగా ప్రచారంలో వున్నాయి. అందొకటి ఆర్కులాంపు. రెండవది పాదరసపు దీపిక. ఆర్కులాంపులో రెండు కార్బనుముక్కలను ఒకదాని కొనదగ్గరగా రెండవదాని కొననుచేరుస్తారు. అప్పుడు వీటిరెంటికీ మధ్య బాగాద్యోతమానంగావుండే లైటుపడుతుంది. రెండవది పాదరసపుదికదా! దానిలో పాదరసం ఆవిరిగా ఒక గాజుగొట్టంలో సంచరించుతూ వుంటుంది. దాంట్లోనుంచి వైలెటువర్ణంతో చక్కనికాంతి బయలుదేరుతుంది. ఈ కాంతిఫొటోలో చాలా బాగా పడుతుంది.

ఇదిగాక సెర్చిలైటుల లాంటివి చాలా తేజోవంతమైన కొత్తరకపు దీపికలను చాలా వాటిని నేడు వాడుతున్నారు. ఇవి బాగానే పనిచేస్తున్నాయి. కాని వీటిని పాదరసపు

దీపికల సంయోగంలో వాడితే బాగావుంటుంది, కేవలం వీటినే ఉపయోగించే కంటేను.

ఇల్లాంటి ద్యోతమానమైన దీపికలనుంచి కాంతిని రంగంపైనుంచీ, ముందునుంచీ, పక్కలనుంచీ రంగంమీదికి ప్రసరించుతారు. వీటికితోడు రిఫ్లెక్టర్లు (Reflectors) ఉపయోగించుతారు. ఈ రిఫ్లెక్టర్లను మంచి [illegible]తారు. ఇవి తేజాన్నంతనూ పట్టి రంగంమీదనే [illegible] మీదకి కేంద్రీకరించుతాయి.

లైట్లులేకుండా రంగాన్ని సూర్యరశ్మి సహాయంతో [illegible] తీస్తుంటే ఈ రిఫ్లెక్టర్లు సూర్యరశ్మిని ఆకర్షించి రంగం[illegible] కేంద్రీకరించుతాయి.

కొంతమంది మహాత్ములు లైటింగుపద్ధతి [illegible]కుల ఛాయలుకూడా ఫిలిములో పడతాయి. లేదా [illegible] ఎక్కువైపోయి రంగమంతా సున్నంపూసినట్లుగా [illegible] రాతుంది ఫిలిం. ఫిలిం సౌందర్యం ఫోటోగ్రఫీమీద ఆధారం పడివుంది. ఫోటోగ్రఫీ లైటింగుమీద ఆధారపడివుంది. కనుక లైటింగు విషయంలో తగినజాగ్రత్త తీసుకోవాలి.

ఫిలిం తమాషాలు

(ట్రిక్కు-సీనులు)

ఫిలిం నిర్మాణం అంతటిలోనూ ట్రిక్కు ఫొటోగ్రఫీ చాలా అందమైనభాగం. నాటకరంగంమీద ప్రదర్శించటానికి కూడా వీల్లేని మహా విపరీతాలను దీంట్లో సృష్టించి ప్రేక్షకులను అద్భుతరసనిమగ్నులనుగా చేయటానికి వీలవుతుంది. ఏ విపరీతాన్ని బడితే దాన్ని సృష్టించటానికి కెమేరాకు చేతనౌతుంది. అందుచేతనే ఫిలింకళ నాటకరంగాన్ని అంత అల్పకాలంలో తుడిచివేయటానికికూడా సమర్థమైనదనటంలో అతిశయోక్తి లేదు.

ఈతమాషాలు ఒకరకంగాదు. [illegible] శక్తినిబట్టి అనేకరకాలుగా తయారుపెట్టుకోవచ్చు. కెమేరా గుణసంపదను యావత్తూ అర్థంచేసుకుంటే ఎవరికివారు వచ్చినట్టు వాడు కొత్తక్రొత్త తమాషాలు చేయటానికి నేర్చుకోవచ్చు. అందుచేత వీటిని ఇదమిత్థం అని నిర్ణయించేటందుకు వీల్లేదు.

ట్రిక్కు సీనులు షూటింగు చేసేటప్పుడు కెమేరాను పవర్ ఉపయోగించి నడపకుండా వీలైనంతవరకు చేత్తో తిప్పటమే మంచిది. సాధారణంగా చేతితో షూటు చేయాలంటే కెమేరాపిడిని పట్టుకుని సెకండుకు రెండుచుట్లు తిప్పుతూవుండాలి. అంటే రెండుచుట్లుతిప్పితే 16 బొమ్మలు ఫిలిములో పడతాయన్నమాట. ఇది సాధారణమైన కెమేరాస్పీడ్ (Speed).

సాధారణంగా ట్రిక్కుఫోటోగ్రఫీనంతా ఈక్రింది శీర్షికలక్రింద విభజింపవచ్చును.

1. త్వరితగమనం.
2. మందగమనం.
3. గమననిరోధం.
4. డబుల్ఎక్స్పోజరు.
5. ఫిలిం ఎదురునడక.
6. సూపర్ఇంపోజు.
7. టెలిఫోటో.
8. నిర్మితములు.
9. కార్టూనులు.
10. మాస్కులు.
11. ఛాయామాత్రములు.
12. లేబరేటరీట్రిక్కులు.

1. త్వ రి త గ మ నం [Fast speed] :

కెమేరాలో చాలాతొందరగా నడపటానికి సాధనాలుంటాయి. ఒక్కొక్క కెమేరాలో 1 సెకండుకు 224 బొమ్మలు పడేటట్లు చెయ్యటానికికూడా సాధనాలుం

టాయి. అలా ఎంత నెమ్మదిగా నడపాలనుకున్నా అంత నెమ్మదిగా నడపటానికికూడా వీలుంటుంది.

కెమెరాను ఎక్కువ స్పీడుఉపయోగించి తీసిన ఫిలింను ప్రొజక్టరుమీంద వేసిచూస్తే తెరమీద నటన చాలా నెమ్మదిగా జరుగుతుంది. ఈసాధనంవల్ల చాలా వీళ్ళున్నాయి. కరుణరసాన్ని స్థాయీభావంలో నిలుపుచేయటానికి ఇది చాలా ఉపకరిస్తుంది.

2. మంద గమనం (Slow speed) :

కెమెరాను తక్కువస్పీడులో నడపటానికికూడా సాధనాలుంటాయని వ్రాశాము. దీనివల్ల చాలా ఉపయోగాలు వున్నాయి. దీనిఉపయోగం ఇంతింతనటానికి వీల్లేదు. దీనిని విరివిగా ఉపయోగించుతారు. మరీస్టంటు పిక్చర్లలో దీన్ని ఆధారంగా తీసికొని డైరెక్టర్లు మనకు అనేక అద్భుతాలను చూపించుతూవుంటారు.

సినేరియోలో రెండుపాత్రలు కొట్టుకుంటున్నట్లుగా తయారుచేయాలని వ్రాసి వున్నదనుకోండి. అప్పుడు ఇలా సెకండుకు ఒకబొమ్మ పడేటట్లు కెమెరాను నడిపితే ఏమవుతుంది? ఇక ఆదెబ్బలాట విపరీతంగా కనుపించుతుంది. ఊరికే గుద్దులవర్షం కురిసినట్టుగానే తయారవుతుంది. మరి పదిమంది అటూ పదిమంది ఇటూ నిల్చుని యుద్ధం చేసే

టప్పుడుగనుక ఈ సాధనాన్ని ఉపయోగించితే చాలా అద్భుతంగావుంటుంది.

ఒక రైలుగాని మోటారుకారుగాని పరుగెత్తటాన్ని షూటింగు చేస్తున్నామనుకోండి. అప్పుడు ఈసాధనాన్ని ఉపయోగించు తేసరి — అద్భుతంగా వుంటుంది. అసలు షూటింగు చేసేటప్పుడు నెమ్మదిగా వెడుతున్నా చాలు. ఇందులో పెద్ద 100 మైళ్ళస్పీడులో పరుగెత్తుతున్నట్టుగా తయారుచేయవచ్చు.

3. గమన నిరోధం (Stop-motion) :

ఒక తమాషాలుచేసే మంత్రిగాణ్ణి ఫిలింలో షూటు చేస్తూవుంటాము. అతడు వట్టిచేతిని గాలిలోచూపించి చూడండీ ఏమీలేదంటాడు తరువాత చూస్తూ చూస్తూవుండగానే అతనిచేతిలో ఒక కుందేలుపిల్లవుంటుంది. ఇది ఎలా తయారుచేస్తారు ? మొదట వట్టిచేతులతో వున్నప్పుడు అతణ్ణి ఫిలింలో షూటుచేస్తారు. అప్పుడు కెమేరాను ఆపివేసి, అతనిచేతిలో ఒక కుందేలుపిల్లనుపెట్టి మళ్ళా షూటుచేస్తారు. ఇలాగా అనేక తమాషాలు చేయవచ్చును. మంత్రిగాడు చేతిల్లో ఒక రేగిపండు పెట్టుకుంటాడు. చూస్తుండగానే, అది ఒక పెద్ద పంపరపనసకాయిగా మారిపోతుంది. ఇది ఇలాగే రేగిపండుతో మొదట షూటింగుచేసేది. ఆపి

మళ్లా పంపరపనసకాయ అతనిచేతిలోబెట్టి మళ్ళా షూటింగు చేసేది.

బల్లమీంద ఒక చిన్నజపానుబొమ్మను పెట్టి దాన్ని ఫిలింలో షూటుచెయ్యి. అక్కడ ఆపి, ఆబొమ్మను తీసివేసి దానిస్థానే ఒకపిల్లను కూర్చోబెట్టి మళ్ళా ఫిలిం షూటు చెయ్యి. ఆ బొమ్మ ఇట్టేసజీవమైన పిల్లగా మారిపోయి నట్టుగా కనుపించుతుంది. ఇలాఎన్నైనా చేయవచ్చు. కుండలుపరుగెత్తటం వగైరా ఇలానే తీస్తారు (శ్రీ. వా. కృష్ణలీలఫిలింలో)

4. డబుల్ ఎక్స్పోజరు (Double exposure] :

దీంతో చాలా తమాషాలుచేయవచ్చు. ఒకే మనిషి రెండురూపాలుధరించి తనతో తనే కరపీడనం చేసుకుంటున్నట్లుగా తయారుపెట్టవచ్చు. ఎలా ? కెమెరాలోవున్న ఫిలిం ముందు ఒకమాస్కును నిర్మాణంచెయ్యాలి. ఆ మాస్కు ఫిలిమును నిలువుగా సగంవరకే ఎక్స్పోజు అయేటట్లు చేస్తుంది. తక్కిన సగభాగం మాస్కువెనుకవుండి ఎక్స్పోజు కాకుండా యధాప్రకారంగా వుంటుంది. అంటేరంగంలో సగంమటుకే ఫిలింలోపడుతుంది. అప్పుడురంగంమధ్యగా ఫిలింలో ఎక్కడికి దాకాపడుతుందో అక్కడ గుర్తుగా ఒకచిన్నది నల్లటి దారం వేళ్లాడ గట్టాలి. ముందునటుకున్న రంగంపైనా

కుడివైపున నుంచో బెట్టి ఆవల్లసిల్కుదారాన్ని దాటకుండా నటించమనాలి. అలానటించేటప్పుడు అతణ్ణి షూటింగు చెయ్యాలి. అది పూర్తికావటంతోటే షూటింగు ఆపివేసి ఫిలిమును మళ్లావెనక్కు చుట్టివెయ్యాలి. తరువాత నటుణ్ణి రం... ను రెండోవైపుకుమార్చి ఇందాక ఎక్స్‌పోజు కాకుండావున్న భాగాన్ని మళ్లాఎక్స్‌పోజుచెయ్యాలి. అప్పుడు నటుణ్ణి రం గంమీద ఎడంవైపుకుమార్చి నటించమని మళ్లాషూటు చెయ్యాలి. అప్పుడు ఒకేనటుడు రెండురూపాలుధరించి ఒకేరంగంమీద నటించటాన్ని చూపించవచ్చు.

5. ఎదురు నడక (Reversal) :

ఈ సాధనంతో అనేకరకాలతమాషాలు చేయవచ్చు. ఇది చాలా తేలికగాకూడా చేయవచ్చు. ఏమీలేదు, రివ ర్సల్ బటన్ అని ఒకటి వుంటుంది కెమెరాకు. దీన్ని నొక్కి, కెమెరానునడిపితే పైనుంచికిందికి నడవవలసిన నెగటీవు కిం దినుంచి పైకిపోవటానికి ప్రారంభించుతుంది. దీంతో, చిత్ర విచిత్రాలు సృష్టించవచ్చు.

ఒక జలపాతం వుంటుంది. అంటే ఒక కొండమీద నుంచి ఒక ప్రవాహం దబ దబా కిందికి ప్రవహించుతూ వుంటుంది. దాన్ని షూటింగుచేస్తాం ఫిలింలో, ఇలా నెగి టీవును కెమెరాలో ఎదురునడక నడిపించుతూ, అలాతయా

రుచేసినభాగం ప్రొజెక్టరుమీద వేసిచూస్తే నీరు నేలమీద నుంచి కొండమీదికి ఎగబ్రాకుతున్నట్లుగా కనుపించుతుంది.

ఒక కుర్రవాణ్ణి బల్లమీద కూర్చోపెట్టండి. అతని ముందు ఒక సీమరేగిపండు వుంచండి. దాన్ని అతనిచేత ఒక చిన్న బాకుతో ముక్కలుముక్కలుగా కోయించండి. తరువాత ఈముక్కలను ఒకదానితరువాత ఒకటిగా నోట్లో పెట్టుకుని తినివేయమనండి. ఇదంతా నెగెటీవును ఎదురు నడక నడిపించుతూ ఫిలింలో షూటుచేయండి. ఈ తయారైన ఫిలిమును తెరమీద చూస్తే బలేవిచిత్రంగావుంటుంది. కుర్రవాడు బల్లమీద కూర్చుని వట్టిచేతిని నోట్లో పెట్టుకొని సీమరేగిపండు ముక్కల్ని ఒకటొకటే బయటికి (నోట్లోనుంచి) తీసి బల్లమీద పెట్టినట్టూ, తరువాత కత్తి సహాయంతో ముక్కలనన్నిటినీ కలిపి ఒక పండుగా తయారుచేసినట్టూ, మనకు కనుపించుతుంది. మనమిదిచూసి ఏదో మంత్రశక్తి అని ఆశ్చర్యపడవలసిందే, అంత విపరీతంగా వుంటుంది.

పిల్లలు ఆడుకునే గాలితిత్తిని ఒకదాన్ని తీసుకోండి. దాన్నిండా గాలి వూది బల్లమీద వుంచండి. దాన్ని షూటింగుచెయ్యండి, నెగెటీవును ఎదురునడక నడిపించుతూ. తెరమీదచూస్తే ఎలావుంటుందో తెలుసునా గాలితిత్తి మనిషిసహాయములేకుండా దానంతటదే గాలి లోపలికి పీల్చుకొని లావవుతున్నట్టుగా కన్పించుతుంది.

గుర్రం పరుగెత్తుతున్నట్టుగా రివర్సల్‌లో షూటింగ్ చేస్తే— తెరమీద గుర్రం పృష్ఠభాగంవైపు పరుగెత్తు తున్నట్టు కన్పించుతుంది.

6. సూపర్ ఇంపోజు (Super - impose) :

అంటే ఒక దృశ్యం షూటింగుచేసి, దానిమీదనే రెండవదృశ్యాన్ని షూటింగుచేయటం అన్నమాట. మొదట షట్టరును సగంవరకూ తెరవాలి. కెమెరాపిడిని పట్టుకొని ఎన్నిచుట్లు తిప్పుతున్నామో లెక్కబెట్టుకుంటూ ప్రథమదృశ్యాన్ని షూటింగుచేయాలి. తరువాత షట్టరును సంపూర్ణంగా మూసివేసి, కెమెరాపిడిని పట్టుకొని ప్రథమదృశ్యాన్ని షూటింగు చేసేటందుకు ఎన్నిచుట్లుముందుకు తిప్పామో అన్నిచుట్లు మళ్ళావెనుకకు తిప్పివేయాలి. మళ్ళాషట్టరును సగంవరకు తెరచి మళ్ళాఆఫిలింమీదనే రెండవదృశ్యాన్ని షూటింగుచేయాలి. దీన్నే సూపర్ ఇంపోజు అంటారు.

ఇల్లాషూటింగులో గాకపోయినా ఈ సూపరింపోజును ప్రింటింగులో తయారుపెట్టుకోవచ్చు. రెండురంగాలనూ వేరు వేరు ఫిలిములమీద షూటింగుచేసి రెంటినీ ఒకదాని మీద మరొకదానిని ప్రింటింగుచేస్తే ఈ సూపర్ ఇంపోజు ఏర్పడుతుంది.

ఈ సూపర్ ఇంపోజు సాధనంతో అనేక రకాల విచిత్ర ఛాయాగ్రహాన్ని తయారు పెట్టటం మనం దినదినం చూస్తూ వస్తున్నాం. కలలు కంటున్నట్లు చూపించేటప్పుడు, దేవుడు ప్రత్యక్షమవుతున్నప్పుడూ, దయ్యాములు కనుపించేటప్పుడు [illegible] ఈ సాధనాన్ని ఉపయోగించుతారు. ఈ సాధనముయొక్క సాధక బాధకాల్ని బాగా అవగతం చేసుకుని మనుష్యులు చాలా రకాల విచిత్రప్రతిమలను సృష్టించుకోవచ్చు.

ఈ సూపర్ ఇంపోజులో మాస్కును ఉపయోగించి మనకెన్నో తమాషాలు చేయవచ్చు. రెండు తలల మనిషిని ఎన్నో తలకాయలున్న మనిషినీ, తలలేకుండా రెండూ తోకలున్న కుక్కను, తలలు రెండువుండి తోకలేని కుక్కను, ఎవరి తలకాయ వారు నరుక్కుని బల్లమీద పెట్టటాన్ని ([illegible] ఫిలిం), గాజుసీసాల్లో మనుష్యుడు మనిషి నుంచునిస్తుంటే మొండెం స్థిరంగా వుండగానే తలమటుకు గిర గిరా తిరగటాన్ని (కృష్ణలీల ఫిలిం), ఇల్లాంటివి రకరాకాలు చిత్రవిచిత్రాలు తీయవచ్చు.

రెండు తలల కుక్కను షూటింగు చేస్తున్నామనుకోండి. కుక్కను కెమేరాముందు నిల్చోబెట్టి దాని తోకకూ కెమేరాకు మధ్య (కుక్కతోక ఫిలింలో పడకుండా) ఒక నల్లగుడ్డ కట్టాలి. కెమేరా పిడిని పట్టుకుని ఎన్నిచుట్లు తిప్పుతా

న్నామా "లెక్కపెట్టకుండా" అనేక్క ను ఎక్స్పోజ్ చేసి, ప్రయత్నంను ముగించి వేయాలి. మళ్ళా కెమేరాలోని ఫిల్ము ను ఇందాక ఎన్ని చుట్లు తిప్పామో అన్ని చుట్లు ఫిలిమును మళ్ళా వెనక్కు తిప్పివేయాలి. ఒక్క తల తీసిన్న స్థానానికి తిప్పాలి. దానిముందున్న నల్లగుడ్డను తీసి వేయాలి. ఇంకొక పెద్ద నల్లగుడ్డను తీసుకొని తక్కిన వెనక్క నంతా కప్పివేయాలి. ఇప్పుడు మళ్ళా కెమేరాలోని ఫిల్ము ను ఎన్ని చుట్లు ఇందాక వెనక్కు తిప్పామో అన్ని చుట్లు ముందుకు తిప్పి తలను ఎక్స్పోజు చెయ్యాలి. ఇప్పుడు మనకు రెండుతలలకు ఏర్పడుతుంది. దీన్ని ఉదాహరణగా ఇచ్చాను. ఇలాంటివి అనేకం మీరు చేసి చూడవచ్చు.

7. టెలిఫోటోగ్రఫి:

కెమేరా మూతికి టెలిస్కోపును తగిల్చి ఎక్స్పోజు చేస్తారు. దీనివల్ల రెండు ఉపయోగాలు.

i. దూరంగావున్న వస్తువులను దగ్గరకు తెచ్చి పెద్ద విగా ఫోటోలో కాన్పించునట్లు చేయుట.

ii. మిక్కిలి గమనవేగంగల వస్తువులను ఫోటోతే యటానికి.

విమానాలు, గుర్రములు, కార్లు, వగైరా పరుగెత్తు తుంటేనూ, దగ్గరకు వెళ్ళి ఫోటో తీసుకోటానికి వీలుపడని

వస్తువులను షూటింగు చేయటానికి (పెద్దవులు ...) దాన్ని ఉపయోగించుతారు.

8. నిర్మాణములు:—

కెమెరాశక్తులను వినియోగించియేకాక మనం కొన్ని ట్రిక్కులను నిర్మాణంచేస్తాం. అనగా ట్రిక్కును మనం ముందుగా నిర్మాణంచేస్తే దానిని యధాతథంగా కెమెరా రికార్డు చేస్తుంది.

వర్షభ్రాంతిని కల్గించటంయెట్లా? ఒక పెట్టె ... మనంషూటింగుచేసే రంగమునకు పైభాగాన అమర్చుతాం. దాని వెంట తీవ్రంగానీరుకారేటట్లు చేస్తాం. ఆపదేశ్ధారమ ... ఏదైనా బల్లచక్కవంటి దాన్నిపెట్టి అరికడతాం. ఆ ... చింది క్రిందపడుతూవుంటుంది. అధారలు ఫిలింలో ... చేస్తే వర్షభ్రాంతిని కలిగిస్తాయి.

మోడల్సు తయారుచేసి అనేకపంతలు ... ఏవైనా పెద్ద పెద్దమేడలుకాలి నాశనమవుతున్నట్లు ... లంటే ఎంజేయాలి? మేడలుకట్టి తగలబెట్టుకుంటామా? ... పిల్లలుఆడుకునే బొమ్మలులాంటివి చిన్న చిన్న మేడలు ... రుచేస్తాం. వాటినితగలబెట్టి ఫొటోతీస్తాం.

ముఖ్యసూత్రాన్నిమీకు అందజేశాం ... అనేకట్రిక్కులను మీరుఊహించండి!

9. కార్టూనులు:

“సితి-చంద్రిక” సంతా కార్టూను చిత్రాలుగా [illegible] షూటుచేస్తే ఎంతో బాగావుంటుందని, [illegible] పత్రికలో వ్రాశాను. కార్టూనుచిత్రాలు తయారుచే యటం ఎలా ? ముందు ఒక కాగితంముక్క తీసుకోవాలి. దానిమీద వరుసగా బొమ్మల్ని వేయాలి. [illegible] లో ఒక కోతి కొబ్బరి చెట్టు మొదట్లో [illegible] కొండి. తరువాత కాలు కొంచం ఎత్తినట్టు, తరువాత ఇంకా కొంచెం ఎత్తినట్టు, చెట్టు [illegible] — [illegible] పైకి పాకుతున్నట్టు బొమ్మలు వ్రాయాలి. తరువాత బొమ్మలను ఒకదానితరువాత ఒకటి [illegible] చూడాం. ఆఫిలిమును ప్రొజెక్టరుమీద [illegible] కోతి కొబ్బరిచెట్టు పాకటం చూపించగలుగుతాము.

కార్టూనులు తయారుచేయటానికి [illegible] మంచిడ్రాయింగువేసే ఆర్టిస్టు. [illegible].

10. మాస్కులు (Masks) :

వివిధరకాల మాస్కులనుగురించి [illegible] గురించి, ఇప్పటికి చాలాతమాషాలు [illegible]. మాస్కులు అనేక రకరకాలుగా [illegible]

పెట్టుకోవచ్చు. తాళంచెవికన్నంలోనుంచి రంగం చూపించటం మొదలైన తమాషాలన్నీ ఈ మాస్కులతోనే చేస్తారు.

ఛాయామాత్రములు (Silhouettes):—

దీంట్లో ప్రతిమ నల్లటిచాయగామటుకు కనుపిస్తుంది.

ఇవి తీసేది ఎలా ?

(i) స్టూడియోలోపల:— ఒక గదిదరవాజా తెరచి దానికి ఒక తెల్లని గుడ్డతెరను వేలాడతియ్యి. గది లోపలి నుంచి 'ఫ్లడ్ లైటు' ను ఈ తెరమీదకు వెయ్యి. ఈ తెర ముందు షూటుచేయవలసిన వ్యక్తినిగాని పదార్థాన్నిగాని వుంచి షూటింగు చెయ్యి.

(ii) సూర్యునికెదురుగా కెమెరానువుంచు. కెమెరా కంటికన్నా ఎత్తైన ప్రదేశంమీద షూటింగుచేయవలసిన వ్యక్తినిగాని పదార్థాన్నిగాని వుంచి ఫిలింతియ్యాలి. (సూర్యుడు మబ్బులచాటున దాక్కున్నటైములో తీస్తే ఈషాటులు చాలాఅందంగావుంటాయి.

12. లేబరేటరీ ట్రిక్కులు:— లేబరేటరీనిగురించి, దానిలోవుండే యంత్రాలనుగురించి ఈ పుస్తకంలో వ్రాయటానికి ఉద్దేశించక వ్రాయలేదు. అందుచేత ఆయాయంత్రాలతో చేసే ట్రిక్కులనుగురించి చెబితే అర్థం కావుగనుక వదిలేస్తున్నాను.

నటన

[సినిమారంగం — నాటకరంగం.]

ఈ ప్రకరణంలో నాటకరంగంమీద నటించటానికిన్నీ ఫిలిం రంగంమీద నటించటానికిన్నీ ఉన్న వ్యత్యాసాన్ని నిరూపించుతాం. దీన్నుంచి ఫిలిం రంగంమీద నటించటానికి నటకులు సేకరించుకోవలసిన శక్తులను తెలుసుకొని నటకులు జాగ్రతపడవచ్చును. నాటకరంగంమీద బాగా పేరు ప్రఖ్యాతులు గడించుకున్న నటకులు, ఫిలింరంగంమీద ఎందుచేత దెబ్బతింటున్నారో కూడా తెలుసుకోవచ్చును.

నాటకరంగంమీద నటించటానికిన్నీ ఫిలింరంగంమీద నటించటానికిన్నీ ఇంచుమించు యేమీసంబంధంలేదు. దాని కళకు దీనికళకు హస్తిమశకాంతరము.

మననటకులలో, చాలామంది పెద్దవాళ్ళు, ఫిలిములలోకి పోయి దెబ్బతిని వచ్చి, డైరక్టరును తిట్టటానికి, అసలు ఫిలిము నటన ఒక కళ కానేకాదనటానికి ఉపక్రమించుతున్నారు. ఇది చాలా అన్యాయం. ఫిలిం నటన తమకు అనుభవంలేని ఒక నూతన కళగా తెలుసుకొని దానిని నూతనంగా అభ్యసించి బయటికి రావటానికి ప్రయత్నించాలి. లేకపోతే

హానిజోలికిరాకుండా వదలి బాల్యంనుంచి కృషిజేసి పేరు ప్రఖ్యాతులు గడించుకున్న నాటకరంగానికే వన్నెతెస్తూ కులాసాగావుంటే బాగావుంటుంది. దానివలన రెండు లాభాలు. 1. నాటకీర్తిని పాడుచేసుకోని వారవుతారు. 2. ఉత్సాహపూరితులైన యువకులకు ఫిలింరంగంలోకి జొర బానికి అవకాశాన్ని కలుగజేసినవారవుతారు.

కొన్ని యిబ్బందులు :

1. ప్రేక్షకులు లేకపోవటం:— ఫిలిం రంగంమీద నటించే టప్పుడు మనముందు ప్రేక్షకులు వుండరు. నాటకరంగం మీద నటించేటప్పుడు మనముందు ప్రేక్షకులువుంటారు. వారిమనస్సులను చలింపజేసేటందుకు మనశక్తులు వాటంతటవి కవి జృంభించుతూవుంటాయి. వారుమన నటననుచూచి,ఆనం దించటంమీదా, అసహ్యాపడటం మీద కూడా మన నటనో త్సాహం తగ్గటం పెరగటం జరుగుతూ వుంటుంది. ప్రేక్ష కులు సంతోషించుతున్నారని తెలుసుకున్న కొద్దీనటకుడు తన నటనాకౌశలాన్ని దానిపరమావధికి లాగటానికి యత్నించు తాడు. అలాంటిఅవకాశం ఫిలిం రంగంమీద యేమీవుం డదు. ఉత్సాహాన్నిచ్చే ప్రేక్షకహృదయాలు మనముందు వుండవ్.

2. క్షణికమగు రసనిమగ్నత:— ఒక నటకుడు తనునటించే రసంలో ఒక్క ఉదుటున నిమగ్నుడు కావటంకష్టం. అతని మనస్సు ఆ రసంలో లీనంకావటానికి కొంతఅవకాశం కావాలి. ఒకసారి ఆ రసంలో నిమగ్నుడైన తరువాత ఆ రసం అతణ్ణి ఒకప్రవాహానముంచి ముందుకు ఈడ్చుకుని పోతూవుంటుంది, తుదిదాకా. ఏనాడుఆరసంలో నిమగ్నుడు కాలేకపోతాడో అనాడునటకుడు తన నటనను పాడుచేసుకుంటాడు. ఇది నాటకరంగంమీద జరిగేపరిస్థితి.

దీన్నిబట్టిచూస్తే ఫిలిం రంగంమీదనటించి విజయం పొందటం దుర్ఘటంగా తోస్తుంది. పాటు పాటుకూ ఈ రసైక్యతను తెంపివేసుకుంటూవుండాలి. అనుక్షణం ఆరసప్రవాహంలో దిగుతూవుండాలి, మళ్ళాబయటకెక్కుతూవుండాలి. అలానిమగ్నుడు కావలసినప్పుడల్లా ఎంతశక్తికావాలో ముందేచెప్పాం. పాటు 1కి షుమారు 40 సెకండ్లనుకోండి. నలభై సెకండ్లకొకసారి నటనను ఆపుతూ, మళ్ళా ఎత్తుకుంటూ వుండాలంటే చాలాకష్టం. అసలురసస్థితిని ఎరిగి నటించేనటకుడేవుంటే ఆబాధవాడికి బాగా తెలుస్తుంది.

3. ఆజ్ఞాపాలన:— ఫిలిం భూమిమీద నటించటానికి నిల్చున్నదిమొదలు మళ్ళాదిగేవరకూ. నటకుడు ఎంతమంది ఆజ్ఞలనో పాలించుతూవుండాలి. ఒకవైపున ఛాయాగ్రాహకుడు, మరొకవైపున శబ్దగ్రాహకుడు, ఇంకొకవైపు దర్శకుడు,

అసిస్టెంట్లు— అటునుంచి మ్యూజిక్ డైరెక్టరు, ఇక వీళ్ళుగాక అధికారవర్గంలో ఉన్నాంగదా అనే [illegible] ఇంకా ఇతరులు—వీళ్ళంతా తలోక మూలనుంచీ తలోక [illegible] సనాన్ని చేసి నటకుడిమీద పారవేస్తూవుంటారు. నటకుడు ఇవన్నీ భరించలేక మతి చెరుచుకుంటూ వుంటాడు. తన వ్యక్తిత్వాన్ని బొత్తుగా నశింపజేసుకుని నిర్జీవప్రతిమలా నటిం చుతాడు. డైరెక్టరు, సినేరియో వ్రాయసకాడు [illegible] సరిగా అర్థంచేసుకుని ఆభావాన్ని తన వ్యక్తిత్వంద్వారా ప్రకటించగా నటించటానికి చాలాతక్కువ అవకాశాలుంటున్నాయి. తలో కమూలనుంచీ తలోకకేక వెయ్యటంతోటే [illegible] చేత ఈ బాధవచ్చిందని నటకుడు నిరుత్సాహంతో [illegible] ఎలాగో ఒకలా వాళ్ళయిష్టంవచ్చినట్లు నటించి చక్కాపోవ టానికి చూస్తాడు. ఆ బాధలోనుంచి బైటపడితే చాలను కుంటాడు.

4. లైటింగ్:— మిరుమిట్లుగొలిపే ఆ కాంతులమధ్య నిల్చుని నటించటం ఒకటి చాలాకష్టం.

5. నటనాప్రాధాన్యత:—మన నాటకరంగంమీద సంగీతానికి ఎక్కువ ప్రాధాన్యంవుంది. అందుచేత నటనా కౌశలం అంతగా లేకపోయినా ఏదో ఒకటి రెండు పద్యాలు గంభీరంగాపాడి, నటనతో కాకుండా, సంగీతంతో మెప్పిస్తే

లను, ఇంచుమించు, మోసంచేసి తప్పుకుపోవటానికి అవకాశంవుంది.

ఫిలిం రంగంమీద అల్లాకాకుండా నటనకే ఎక్కువ ప్రాధాన్యతవుంది. సంగీతంపాడి తప్పుకుపోయేటందుకు అంతగా అవకాశం వుండదు.

6. సంపూర్ణ ప్రదర్శనం:— నాటకరంగంమీద నటించేటప్పుడు ముఖకవళికలు అవీ ప్రేక్షకులు గమనించటానికి వీలుండదు. అందుచేత చేతులూ, కాళ్ళూ, తలా, ఎక్కువగా తిప్పి ఎల్లాగో ఒకలాగు ఆ భావాన్ని ప్రకాశనం చేసుకు చక్కాపోతాడు నటకుడు.

కాని ఫిలిం రంగంమీద అలాకాదు, క్లోజప్పులు వగైరా తీస్తాంగనుక. ఏ అణుమాత్రం ప్రకాశనశక్తి లోపించినా కెమేరా ఇట్టే దానిబింబాన్ని లాక్కుని ప్రేక్షకులకు మన తెలివితక్కువను ప్రదర్శించటానికి సిద్ధంగా వుంటుంది. మన ముఖంలోవున్న అందవికారాల్ని యథావత్తూ ప్రతిమలు తీసి అక్కడ వుంచుతుంది.

7. సంపూర్ణ స్వాభావికనటన—ఉచ్చారణ:— నాటకరంగం మీద నటించేటప్పుడు స్వాభావికోచ్చారణ వుండదు. ప్రేక్షకులకు వినుపించేలాగు, ఆరసం ద్యోతమానం అయ్యేలాగు మాటల్ని ఉచ్చరించటమే అక్కడ నటకునికున్న బాధ్యత.

ఇక్కడ అలాకాదు. ఆయామానవుల స్వాభావికోచ్ఛా రణముయొక్క విజ్ఞానం నటునికి అవసరం. నటనకూడా అంతే.
8. దర్శకుని అభిప్రాయం:— తనవ్యక్తిత్వానికి ప్రాధాన్యం లేకుండా దర్శకుని అభిప్రాయాన్ని సంపూర్ణంగా అర్థంచేసుకుని నటించవలసి రావటం ఒక పెద్దబాధ.
9. సంపూర్ణ గాథావిజ్ఞానం వుండకపోవటం:— దర్శకులు సినేరియోసంతా నటకులకు సంపూర్ణంగా విశదంచెయ్యరు. ఎవరు నటించవలసిన ముక్కను వాళ్ళకుఇస్తారు. దీంతో అయోమయం. ఆముక్కయేమిటో ఏరసంలో ఎలాదాన్ని నటించితే కథాఘటనలో సరిపోతుందో తెలుసుకోలేని దుస్థితి లోవుంటాడు, నటకుడు.

అందుకనే హాలీవుడ్ వగైరాచోట్ల సినేరియోకాపీలు సంపూర్ణంగా టైపుచేసి నటకులందరకు తలొకటీ యిస్తు న్నారు. మనవాళ్ళు అలాచెయ్యరు.

కొన్ని పీఠ్ళు :

1. నాటకరంగంమీద ఎక్కిందిమొదలు అంత్యమయ్యే వరకూ ఏదోప్రవాహానబడి కొట్టుకుపోయినట్టు గాకుండా, ఫిలిం రంగంమీద ఎక్కువఆలోచన చేసుకోటానికి విమర్శ చేసుకోటానికి, తిరిగిదిద్దుకోటానికి, అవకాశంవుంది.
2. నాటకరంగంమీదవలె భావప్రకటనయందు అస్వాభావిక

మైన అదనపు నటనకు, అస్వాభావికోచ్చారణకూ అవసరం వుండదు.

3. ఎక్కువకాలం అలసటగా గంటల తరబడి రంగంమీద ఏకబిగువున పనిచేయవలసిన అవసరం వుండదు. కాటి సీనుకు తెరయెత్తితే హరిశ్చంద్ర భూమికధరించిన అవ్యక్తి గుండెలు గరిసెలుపడేటట్లు ఇక తెల్లవారిదాకా రంగం మీద యాతనపడుతూ వుండవలసిందేకదూ! అలాంటి బాధ వుండదు.

4. మంచి జీవరేఖలున్న ముఖవర్చస్సున్నవారు, వారిని ప్రదర్శించుకోటానికి మంచి అవకాశంవుంది.

5. ప్రేక్షకులను చూచిరంగంమీద కంగారుపడి మాటలు తను త్రొక్కుకోవలసిన అవసరం వుండదు- అంటే "స్టేజ్ ఫియర్" కు తావులేదు.

6. మానస్వభావాన్ని, భావప్రకటననూ, కంఠోచ్చారణాన్ని చక్కగా అనుభవంచేసుకుని నటించాలనుకునే ఉత్సాహవంతుడెవడేనావుంటే విజయాన్ని పొందటానికి మంచి అవకాశాలున్నాయి. నాటకరంగమీదవలె గణంపూనిన వాడిలాగ ఒళ్లుతెలియని శివంతో చిందులువేయవలసిన అవసరంలేదు.

అనుబంధము

(నమూనా సినేరియో)

[అసలు వేనరాజు అను నాటకమునుండి ఒక చిన్న ఘట్టం]

పాత్రలు:— వేనరాజు, కళ్యాణి, దాసీజనం.

అంకం 1 :] [సీన్ : [illegible]

[illegible] :

1. లా. షా:— ఉద్యానవనమధ్యమున లతాలంకృతమగు మండ[illegible]
పము, అందు వేనరాజు, కళ్యాణి, మధ్య పచ్చీసుపట్టా— కళ్యాణి చే[illegible]
[illegible]గవ్వలు— మంటపం మెట్లమీద నాలుకవైపునా వింజామరలతో దా[illegible].

కళ్యాణిపందెంవేస్తూ వుంటుంది— వేనరాజు ఆమె[illegible]
చూస్తూ వుంటాడు.

సహాయధ్వని:— వీణమీద హంసధ్వనిరాగం.

2. క్లో. మీ. షా. కళ్యాణిగచ్చుతూ వుంటుంది, వేనరాజు [illegible]
[illegible] చూస్తూ చేతులో గవ్వలునేముతూ వుంటాడు.

సహాయధ్వని:— 1 వ పాటుకువరసే

షరా:— ఇక్కడ ఫిలిం దగాచేయవలసి వస్తుంది— [illegible]
[illegible]ంచెం దగ్గరగా జరిగించాలి

3. క్లోజప్:— పచ్చీసుపట్టా – కళ్యాణి

" ఒకటి, రెండు, మూడు, నాలుగు, ఐదు, ఆరు, ఏడు, ఎనిమిది పచ్చీసు – ఇదిగో నాలుగు'' అంటూ కళ్యాణి కుడిచేతిలో వున్న పావులేసి, గవ్వ లెక్కపెడుతూ, అక్కడినుంచి పచ్చీసు నాలుగు ఎక్కడికో అక్కడ పెడుతుంది.

సహాయధ్వని:— 1, 2, పాటులలోనవనే.

షరా:— ఈపాటు తెరమీదాను క్రిందిదిక్కున ఎక్కువచేసి తీయాలి పావులు నలుపూ, తెలుపూ వుండాలి.

4. వెనుకకు ట్రాకింగుచేసి– మి. షా. వద్ద నిలుపుచేయాలి. వేనరాజు, కళ్యాణి, పచ్చీసుపట్టా– వేనరాజు గవ్వలు కళ్యాణి చేతిలోపోస్తూ,

' అబ్బా! యావద్భారతాన్నీ జయించటంమీకు నాకిది దుర్గం టంకాలేదు, ' అంటాడు. కళ్యాణి గవ్వలుపట్టి పేముతూ నొంగప పందెం వెయ్యటానికి ప్రయత్నం చేస్తూవుంటుంది. వేనరాజు మాటల్లో పెట్టి టోపీవేయాలని...

" ప్రభూ! ఈ పందెంతో ఇకనేను పందెపోతాను– నీటుని ఇక మీకే అంటుంది.'' వేనరాజు పసిబట్టినట్టు కనుదెప్పు మాటలేకుండా ఆమెచేయివంక చూస్తూవుంటాడు.

సహాయధ్వని:— పై మూడుపాటులవలెనే.

5. స్ప్లిట్ ఐరిస్:— కళ్యాణిచెయ్యి, చేతిలోగవ్వలు- కళ్యాణి అర చేతిలో వెల్లకిలవున్న ఒకగవ్వను కొంటనవ్రేలితో బోర్లిస్తుంది- చేతిలోనే-

సహాయధ్వని:— పై పాటులవలెనే వీణ– ఇదిగాక గవ్వను గవ్వ తగిలినశబ్దంకూడా.

6. మి. షా:— కళ్యాణి, వేనరాజు, పచ్చీసుపట్టా వగైరా– కళ్యాణి పందెం వెయ్యబోతూ వేనరాజువంక చూసి "ఈ పందెంతో మీకు పుట్టు చింత'' అంటుంది. ఈలోగా లోపలినుంచి కోపెల రుంపుసొంపు వినిపిస్తుంది.

హాయస్వని:— వీణమీద కళ్యాణిరాగంలో, ఆటతాళంలో-
ాలంలో, తానవర్ణం వాయించాలి-
నరాజు:— కళ్యాణిచేయిపట్టుకొని పందెం వేయకుండా ఆపి
ెమ్మదిగాతీసుకుంటూ "కళ్యాణీ! కోవెల అలా కేకలువేస్తోందేం?
ఘలేదా? " అంటాడు-

వెనుకకు ట్రాకింగుచేసి మీ. లా షా. లో ఆపాలి.

ళ్యాణిరంగానికి వెనుకవైపున వున్న మెట్లమీదినుంచి క్రిందికి
ిది. 'ఏదీ' అంటూ

హాయధ్వని:—తానం రెండవకాలంలో-మూర్ఛనస్థానం వచ్చి
సారంగికూడా ఆస్థానాన్ని పలుకుతూ వుంటుంది.

చి. క్లో:— వేనరాజు పచ్చేసుపట్టా—
కళ్యాణి వెళ్ళినమార్గన్నే పదే పదేచూచి, గబగబా ఆపట్టా
పావుల నన్నింటినీ చిందర వందరగా కలిపివేస్తాడు.

హాయధ్వని:— వీణ ఆతానాన్ని మూడవకాలంలో—'సనిద,
ని, సనిదప, మగరిస' అంటుంది- సారంగి, జలతరంగిణీకూడా
మేళవించుతాయి— కిలార్ సెట్ చివర 'సనిదప మగరిస' అని
అనుకరించుతుంది-

లా. షా:— ఆ మంటపంముందువున్న పాలరాతిరోడ్డు- ఇరు
వక్కాగా కత్తిరించివున్న పొదకట్లు— వేనరాజు వెనక్కి వెన
సుకుంటూ చరచరా కెమేరా వైపుకు నడక — మంటపం
న్న దాసీలు ఒకరిముఖం ఒకరుచూచుకుంటూ చిరునవ్వు నవ్వుకుం
ఆ చిరునవ్వు కాన్పించకుండా వింజామరలను ముఖాలకు అడ్డు
ారు.

హాయధ్వని:— వీణమీద మాండ్ రాగం వాయించాలి-సారంగి
ధ్యమ స్థాయినిమాత్రం అందుకునిదీర్ఘంగా ఉంటూవుండాలి.

10. పానింగు:— వేనరాజు రోడ్డుదిగి పక్క పొదల్లోకి తప్పుకొని వెనక్కి వెనక్కి చూచుకుంటూ ఆపొద చాటునుంచి, ఆ పొద చాటునుంచి చరచరా వెళ్ళిపోతూ వుంటాడు— అతనురామనుకుంటూ [illegible] కదులుతాయి.

సహాయధ్వని:— పలాయనాన్ని సూచించే ట్యూన్ [illegible] హార్మోనియం, సారంగి, క్లారినెట్టు జలతరంగిణి.

స్వీప్—

11. మి. లా. షా:— కళ్యాణిమంటపంపూదికి "పద్మా!" అంటూ తొందర, తొందరగా ఎక్కుతుంది, వెనుకనుంచి— "ఏమే!" అనుకుంటుంది— చేతిలో కోపెలకూడా వుండాలి

సహాయధ్వని:— నిశ్శబ్దం

12. క్లోజప్:— మంటపసంభం ప్రక్కనుంచి, కళ్యాణి [illegible] కళ్యాణి దాసితో "చతురికా! పద్మ ఏది?" అంటుంది— దాసి "ఇటువెళ్లేరు కాదమ్మా యిప్పుడు" అని అంటుండగా [illegible] కళ్యాణి ఆశ్చర్యపడుతూ వుంటుంది.

ఫేడ్ ఔట్